بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

**సీరతున్నబీ సల్లం సంచిక**


సంపుటి
**6**
సంచిక
**39-40**
వార్షిక చందా
575/- రూ॥


వార పత్రిక

# బదర్

**ఖాదియాన్**

Weekly
**BADAR** Qadian
TELUGU


**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్


POSTAL REG NO GDP-38/2020-2022    30 సెప్టెంబర్-07 అక్టోబర్ 2021 క్రీ,శ.    30 తబూక్- 07 ఇఖా 1400 హి,శ.    22-29 సఫర్ 1443 హి,ఖ.





మస్జిద్ నబ్వీ (స) యొక్క అతి సుందరమైన దృశ్య మాలిక.






**ఈ కాలపు ఇమాం సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు:**

" మనం సమదృష్టితో చూసినచో ప్రవక్తల పరంపరలో అత్యుత్తమ స్థాయికి చెందిన ప్రభావశీలుర ప్రవక్త (స), సజీవ ప్రవక్త (స) మరియు దేవుని అత్యంత ప్రియమైన ప్రవక్త (స)గా కేవలం ఒకే ఒక పురుషుడిని గుర్తిస్తాము. అనగా ప్రవక్తల నాయకుడు, సందేశహరుల గౌరవనీయుడు, అవతారులందరికి తలమానికంగా నిలిచిన మహోన్నతుడు. వారి పేరు ముహమ్మద్ ముస్తఫా మరియు అహ్మద్ ముజ్‌తబా సల్లల్లాహు అలైహి వసల్లం. వారి చాయలో 10 రోజులు నడిచిన కూడ వేలాది సంవత్సరాలుగా లభించని తేజస్సు లభిస్తుంది."

(సిరాజే మునీర్, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 82)



**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు ఇలా తెల్పినారు:**

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ స్థాయికి చెందిన మహనీయుడో (తెలుసా)?. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని తెలుసుకోదలచినచో ఈ క్రింది సూక్తులను దృష్టి యందుంచుకోవాలి. 1. **ఇన్నక ల అలా ఖులుఖిన్ అజీమ్** (అల్ ఖలమ్: 5) మరియు 2వ సూక్తిలో **వ కాన ఫజ్‌లుల్లాహి అలైక అజీమా** (అన్నిసా:114) అని పేర్కొన్నాడు. అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలను వైభవ మైనవిగా పేర్కొన్నాడు. వారిపై కురిసిన అనుగ్రహాలను కూడ వైభవ మైనవిగానే పేర్కొన్నాడు. కావున అల్లాహ్ తాలా ఎవరినైతే వైభవోపేతుడని పేర్కొన్నాడో వారు నిజానికి ఎంత గొప్ప వైభవోపేతుడో ఇప్పుడు ఆలోచించి చూడండి. ఇంత గొప్ప స్థాయిని కల్గియున్న సందేశహరుడిని కాదని మనం మరొకరిని మార్గదర్శకుడిగా ఎంచుకోవడంలో ఏమైన అర్థమున్నదా?. "



**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు ఇలా తెల్పినారు:**

" ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమానాలు నాలో ఏ విధముగా కలగలసి పోయాయో వారికి ఏమి తెలుసు?. వారే నా ప్రాణం. వారే నా మనస్సు, వారే నా లక్ష్యం. వారే నా ఆకాంక్ష. వారి శిష్యరికం నా గౌరవ ప్రదానం. వారి పాద రక్షణలే నాకు రాజ సింహాసనం. వారి ఇంట్లో ఊడ్చడం, తూడ్చడం వంటి పనులు నాకు రాజరికం కంటే చాల గొప్పవి. వారు దేవుని ప్రియులు. మరి నేను ఎందుకు వారిని ప్రేమించకూడదు?. వారు దేవుని అభిమానుడు. మరి నేను ఎందుకు వారి అభిమానిని కాకూడదు?. వారు దేవుని సన్నిహితుడు. మరి నేను ఎందుకు వారి సాన్నిహిత్యంను పొందుటకు ప్రయత్నించకూడదు?."

(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 2, పుట 503)

**పవిత్ర ఖుర్ఆన్ క్రైస్తవ ధర్మము యొక్క అసత్యపు పునాధులను కూకటి వ్రేళ్ళతో సహా పెకిలించింది.ఒక మానవున్ని దేవుడిగా భావించడం భావ్యం కాదని తేల్చిచెప్పింది. సిలువ చుట్టూ అల్లిన సిద్ధాంతాలను అసత్యాలుగా నిరూపించింది.**

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరోక గొప్ప బహుమాన చాలెంజ్‌ను వారి రచనలో భాగమైన నూరుల్ ఖుర్ఆన్ భాగం 2, రుహాని ఖజాయిన్ సంపుటి 9 నుండి సేకరించి మీ ముందు ప్రవేశపెట్టుచున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్ఆన్ అద్భుతాలను తెలియజేయడం కోసం నూరుల్ ఖుర్ఆన్ పేరుతో ఒక సంచికను కొనసాగించారు. కాని హుజూర్ (అ)కు సమయం లభించనందున కేవలం రెండు భాగాలనే ప్రచురించారు. ఆ రెండవ భాగంలో అనగా నూరుల్ ఖుర్ఆన్ 2 భాగంలో హుజూర్ అ ఫాద్రి ఫతహ్ మసీహ్, గ్రామము ఫతహ్ ఘడ్, జిల్లా గుర్దాస్‌పూర్ చేసిన ఆరోపణలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సృష్టికి మూలకారకులు, సకల ప్రాణుల గర్వకారకులు, ప్రవక్తల నాయకుడు, పవిత్రుల మార్గదర్శకులు, ఏ పాపం తెలియని మహోన్నతులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) పవిత్ర సతీమణులపై ఆ ఫాద్రి ఆరోపణలు చేశాడు. కావున ముందుగా ఇక్కడ ఫాద్రి ఫతహ్ మసీహ్ చేసిన ఆరోపణలను మరియు సమాధానాలను పేర్కొంటాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఫతహ్ మసీహ్‌కు అట్టి ఆరోపణలకు ఆధారాలు చూపినచో 1000 రూపాయలను బహుమానంగా చెల్లిస్తానని ప్రకటించారు. ఫాద్రి ఫతహ్ మసీహ్ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజిను వివాహం చేసుకోవడంపై ఆరోపణ చేశాడు. ఆ ఆరోపణ ఏమిటనగా. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 9 సంవత్సరాల వయస్సు ఉన్న హజ్రత్ ఆయిషా రజితో నిఖా (కేవలం వివాహం మాత్రమే) చేసుకున్నారు. కావున ఇది ధర్మశాస్త్రమునకు విరుద్ధమైన చర్య. కావున ఇది వివాహం అనబడదు. వ్యభిచారం అనబడుతుంది. (నవూజు బిల్లాహ్). ఈ ఆరోపణకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పందిస్తూ "హుజూర్ (స) చేసుకున్న ఈ వివాహం ధర్మశాస్త్ర ప్రకారముగా న్యాయబద్ధము కాదని ఒకవేళ ఫాద్రి ఫతహ్ మసీహ్ భావించినచో అందుకు తగిన ఆధారమును పవిత్ర ఖుర్ఆన్ నుండి గాని లేనిచో వారి తౌరాత్ మరియు ఇంజీల్ గ్రంథాల నుండి గాని 9 సంవత్సరాల వయస్సులో వివాహం చేసుకోవడం ధర్మబద్ధము కాదనే స్పష్టమైన ఆదేశాన్ని చూపించాలని కోరినారు. కాని ఫాద్రి ఫతహ్ మసీహ్ దైవ గ్రంథాల నుండి గాకుండా ఆంగ్లేయ ప్రభుత్వం జారిచేసిన ఆదేశాన్ని అనగా వివాహ వయస్సు 18 సంవత్సరాలు తెలియజేయు పత్రాన్ని ఆధారముగా చూపించాడు. పైగా ఆ ఆధారాన్ని చూపించి ఫాద్రి ఫతహ్ మసీహ్ ఒకవేళ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆంగ్లేయ ప్రభుత్వంలో ఉన్నచో ఈ ప్రభుత్వం వారితో ఎలా వ్యవహరించేది? అని మూర్ఖత్వపు ప్రశ్నను సంధించాడు.

ఫాద్రి ఫతహ్ మసీహ్ దుష్టలక్షణమును చూడండి. ఒక పనిని ధర్మశాస్త్ర విరుద్ధమని ప్రకటిస్తూ, అందుకు సరైన ఆధారమును దైవ గ్రంథాల నుండి చూపించకుండా ఆంగ్లేయ ప్రభుత్వ చట్టాన్ని చూపిస్తున్నాడు. ఈ ఫాద్రీలు పవిత్రులకే పవిత్రులైన, కోట్లది ప్రజానికానికి మార్గదర్శకులు, నాయకులైన మహోన్నతుల పట్ల ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు వీరి మనస్సులలో ఎందుకు భయం కల్గదు?. ఇంత నిస్సిగ్గుగా, నిర్లజ్జతతో ఎందుకు జీవిస్తారో?. ఇంత దుష్టత్వంగా ఎందుకు ఉంటారో?. మొత్తానికి ఈ అంశంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ఉపదేశాలను మీముందు ప్రవేశపెట్టుచున్నాము.

వారు (అ) ఇలా తెల్పుచున్నారు: "గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా, ఫాద్రీలు ఇతరులను కించపర్చడం, అవమానించడం, దూషించడంలో ముందుంటారు. మా వద్ద అలాంటి ఫాద్రీలు వ్రాసిన పుస్తకాలు బస్తాలకు బస్తాలు ఉన్నాయి. వారు ఆయా పుటలలో వందలాది దూషణలతో కూడిన వ్రాతలు వ్రాసారు." (నూరుల్ ఖుర్ఆన్, భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 375)

# విషయ సూచిక


| | |
|---|---|
| విషయ సూచిక | 1 |
| సంపాదకీయం | 1 |
| పవిత్ర ఖుర్ఆన్ | 2 |
| హదీస్ | 3 |
| ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 4 |
| హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ జుమా ప్రసంగం . | 5 |
| ఆణి ముత్యాలు | 10 |
| ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక మనస్తత్వ వేత్త రూపంలో (హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహు అనుహ్ ఎం.ఏ) | 11 |
| దైవ ఏకత్వమును గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు. ( మౌలానా మునీర్ అహ్మద్ ఖాదిమ్, నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ జునూబీ హింద్) | 13 |
| ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమితమైన క్షమాగుణం (మన్సూర్ అహ్మద్ మస్రూర్) | 16 |


ఫాద్రీలు ప్రత్యేకించి పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర, పావనమైన వ్యక్తిత్వంపై ఎందుకు ఇంత నీచమైన దాడులు చేస్తారనే విషయాన్ని తెల్పుచూ సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

" వాస్తవమేమనగా, క్రైస్తవులు పవిత్ర ఖుర్ఆన్ పట్ల చాలా కోపంగా ఉన్నారు. అందుకు గల కారణమేమనగా పవిత్ర ఖుర్ఆన్ క్రైస్తవ ధర్మము యొక్క అసత్యపు పునాధులను కూకటి వ్రేళ్ళతో సహా పెకిలించింది.ఒక మానవున్ని దేవుడిగా భావించడం భావ్యం కాదని తేల్చిచెప్పింది. సిలువ చుట్టూ అల్లిన సిద్ధాంతాలను అసత్యాలుగా నిరూపించింది. క్రైస్తవులు గర్వించే ఇంజీల్ బోధనలు ఎంతో అధమ స్థాయి బోధనలని, నిరాధారమైన, నిరుపయోగమైన బోధనలని ఆధారాలతో చూపింది. కావున క్రైస్తవులు మానసికముగా క్రుంగి పోయారు. అందుకే ఇలాంటి అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. "

(చష్మయే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 343).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు:

"ఫాద్రిల......... గుండెలలో ఇస్లాం ధర్మము ఒక బండరాయిగా దిగబడింది. ఇతర ధర్మములన్నియు వారి దృష్టిలో పసలేని ధర్మాలే. హిందువులు కూడ క్రైస్తవులుగా మారి ఇస్లాంకు వ్యతిరేకముగా పుస్తకాలను వ్రాస్తున్నారు. రాంచందర్ మరియు ఠాకూర్ ధాస్‌లు ఇస్లాంకు విరుద్ధముగా తమ శక్తినంతయు కూడగట్టుకొని అనేక పుస్తకాలను వ్రాసారు. వాస్తవమేమనగా ఇస్లాం వలనే వారికి ఓటమి లభిస్తుందనే విషయాన్ని వారి బుద్ధి గమనించింది. ఎవరి వలననైతే ఓటమి చేకూరుతుందో వారిని చూసి భయపడడం ఒక స్వాభావిక చర్య. ఒక కోడి పిల్ల పిల్లిని చూడగానే భయంతో అరుస్తుంది. ఆ విధముగానే అనేక మతాలకు చెందిన మతాధిపతులు మరియు ప్రత్యేకించి క్రైస్తవులు భయం వలన ఇస్లాంకు విరుద్ధముగా బలప్రయోగాన్ని చేపట్టుచున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారనగా, ఇస్లాం ధర్మము ఒక్కటే అన్ని రకాల అసత్యాలను, కట్టుకథలను ఏరి పారవేస్తుందనే నమ్మకం వారికి గలదు. పైగా వారి మనస్సులు కూడ ఈ విషయాన్నే వారికి గుర్తుచేస్తున్నాయి. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 110, ప్రచురణ ఖాదియాన్ 2003)

(తదుపరి సంచికలో చదువుము).

**అల్లాహ్ అతని దేవదూతలు నిశ్చయముగా సందేశహరునిపై దయానుగ్రహములు పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరు కూడ అతనిపై దరూద్ తరుచుగా శాంతిని పంపుడు.**

# పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కీర్తి, ప్రతిష్టలు

وَمَنْ يُّطِعِ اللهَ وَالرَّسُوْلَ فَاُولٰٓئِكَ مَعَ الَّذِيْنَ اَنْعَمَ اللهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ
وَالصِّدِّيْقِيْنَ وَالشُّهَدَآءِ وَالصّٰلِحِيْنَ ۚ وَحَسُنَ اُولٰٓئِكَ رَفِيْقًا ○

**అనువాదం:** అల్లాహ్‌కు, ఈ ప్రవక్తకు ఎవరు విధేయుల వుతారో వారు అల్లాహ్ వరమును పొందిన వారితో నుందురు. (అనగా) ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసుకొన్నవారు, ధర్మమూర్తులు. వీరు పరమ స్నేహితులు. (అన్నిసా :70).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు: ఈ సూక్తిలో శ్రద్ధ వహించు ఆంశములు అనేకములుగా ఉన్నాయి. మొదటిది: అర్రసూల్ అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం. అనగా వీరు ప్రత్యేక ప్రవక్త. రెండవది: మీరు ఈ ప్రవక్తకు విధేయులైనచో ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసుకున్నవారు, ధర్మమూర్తులతో నుందురు. తాత్పర్యమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలన ప్రవక్తలు కూడ అవతరించవచ్చును. అనగా ఈ ప్రవక్తకు విధేయుడై వుండవలెను.

ఇక్కడ మఅ అనే పదానికి అనేక మంది పండితులు ఎంతో మొహ మాటముగా అనువాదం చేస్తుంటారు. అనగా వారు వీరి వెంటవుందురు. వారిలో వారిలో నుండరు. దీనిని బలపర్చుటకు వారిట్లందురు" హసునా ఉలయికా రఫీఖా" అనగా వారు ఉత్తమ సహచరులుగా నుందురు. అనగా వారు ప్రవక్తలతో ఉంటారు కాని ప్రవక్తలు కాలేరు. ఈ అనువాదం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా అవమానించును. ఎందుకనగా ఈ సూక్తి అనువాదం ఇలా ఉంటుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించే వారు ప్రవక్తలతో కలసి మెలసి ఉంటారు గాని స్వయముగా ప్రవక్తలు కాలేరు. అలాగే సత్యవంతులతో ఉంటారు కాని స్వయముగా సత్యమూర్తులు కాలేరు. వారు ఆత్మార్పణం చేసుకొన్న వారితో ఉంటారు కాని స్వయముగా ఆత్మార్పణం చేసుకోరు, ధర్మమూర్తులతో ఉంటారు గాని స్వయముగా ధర్మమూర్తులు కాలేరు. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఎన్నో సూక్తులలో మఅ అనే పదం మిన్ అనే అర్థానిగా అనువాదించబడింది. ఉదా॥నకు చూడండి. ఆలే ఇమ్రాన్ :194, నిసా 147, అల్ హుజూర్ 32.

ఇదియే గాకుండా ఇక్కడ మఅ ల్లజీన అన్అ మల్లాహు అలైహిం తరువాత మినన్నబియ్యీన్ అని ఉచ్చరించడం జరిగింది. ఈ మిన్ అనే పదం బయానియా అనబడుతుంది. అనగా వారి వెంట, వారిలోనుండి అని అర్థము.

قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ اللهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ؕ
وَاللهُ غَفُوْرٌ رَّحِيْمٌ ○ (ال عمران:32)

**అనువాదం:** "మీకు అల్లాహ్ పట్ల ప్రేమ ఉన్నచో నన్ను అనుసరింపుడు. అప్పుడు అల్లాహ్ మిమ్మలను ప్రేమించును. మీరు చేసిన దోషములను క్షమించును. అల్లాహ్ క్షమాగుణా ప్రపూర్ణుడు. పరమ కారుణ్య మూర్తి. " అని వారికి తెల్పుము. (ఆలే ఇమ్రాన్ : 32)

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللهَ وَابْتَغُوْۤا اِلَيْهِ الْوَسِيْلَةَ وَجَاهِدُوْا فِيْ سَبِيْلِهٖ
لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ○ (المائدہ:36)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ధర్మమును ఆశ్రయింపుడు. అతనిని చేరు మార్గమును అన్వేషించుడు. మీరు జయము నొందుటకు అతని ఆశయము కొరకు యుద్ధం చేయుము. (మా యిదాహ్: 36)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు.

అల్లాహ్ వైపు నుండి మధ్యవర్తిగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించబడ్డారు. కావున ఇకపై ఎవరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండా స్వయముగా అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పచ్చుకోలేరు. అజాన్ తరువాత పఠించునట్టి దుఆ కూడ ఈ విషయమును తెల్పుచున్నది. ఈ విషయాన్నే బలపర్చుతుంది.

وَمَا كَانَ اللهُ لِيُعَذِّبَهُمْ وَاَنْتَ فِيْهِمْ ؕ وَمَا كَانَ اللهُ مُعَذِّبَهُمْ وَهُمْ
يَسْتَغْفِرُوْنَ ○ (انفال:34)

అనువాదం: నీవు వారిలో ఉన్నప్పుడు అల్లాహ్ వారిని శిక్షించువాడు కాడు. వారు పశ్చత్తప్తులై క్షమాపణ కోరినప్పుడు అల్లాహ్ వారిని శిక్షించువాడు కాడు. (ఆన్‌ఫాల్ :34)

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اسْتَجِيْبُوْا لِلّٰهِ وَلِلرَّسُوْلِ اِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيْكُمْ ۚ
وَاعْلَمُوْۤا اَنَّ اللهَ يَحُوْلُ بَيْنَ الْمَرْءِ وَقَلْبِهٖ وَاَنَّهٗۤ اِلَيْهِ تُحْشَرُوْنَ ○ (انفال:25)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్, ప్రవక్త మిమ్మలను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు. మానవునికి అతని హృదయమునకు మధ్యలో అల్లాహ్ నుండునని, మీరు అతని వద్దకే ఏకము చేసి పంపబడుదురని (ఎరుగుడు). (ఆన్‌ఫాల్ :25)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు.

ఈ సూక్తిలో శవాలు బ్రతుకు విషయ విశ్లేషణ స్పష్టముగా ఉన్నది. అహ్‌యా మౌతాతో హజ్రత్ ఏసు నిజముగా మృతులను బ్రతికించినారని క్రైస్తవులు తప్పుగా భావించారు. ఆధ్యాత్మిక మృతులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన వైపు "రమ్ము మిమ్మలను నేను బ్రతికించునని" పిలిచినప్పుడు సమాధులలో పడియున్న శవాలు గాకా అరబ్‌లలో ఆధ్యాత్మికముగా ఉన్న శవాలని స్పష్టమైనది.

اِنَّ اللهَ وَمَلٰٓئِكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ ؕ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ
وَسَلِّمُوْا تَسْلِيْمًا (احزاب:57)

అనువాదం: అల్లాహ్ అతని దేవదూతలు నిశ్చయముగా సందేశహరునిపై దయానుగ్రహములు పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరు కూడ అతనిపై దరూద్ తరుచుగా శాంతిని పంపుడు. (అహ్‌జాబ్: 57)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సూక్తిని గూర్చి ఈ విధముగా తెలిపారు: రసూలే అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం కర్మలు ఎంత గొప్పగా ఉన్నాయనగా, వాటిని ప్రశంసించడం కోసం మరియు గుణములను కీర్తించడం కోసం అల్లాహ్ తాలా ఎలాంటి పరిమితులను నిర్ణయించునట్టి ప్రత్యేక పదాలను పలుకలేదు. అనగా వారి కర్మలు అంత గొప్పవి. పదాలు లేక కాదు. కావాలనే వాడలేదు. అనగా వారి (స) సత్కర్మలు ప్రశంసల హద్దులను దాటినవి. ఈ విధమైన సూక్తి మరే ప్రవక్త కోసం వాడలేదు. వారి ఆత్మలో సత్యము, నమ్మకముండెను. అందులకే వారి కర్మలు అల్లాహ్ దృష్టిలో ఇంతగా ఇష్టమైనందులకే అల్లాహ్ ఎల్లప్పటికి ఇట్లు ఆదేశించెను. ఇక ముందు కృతజ్ఞత తెలుపుటకు మానవులు దురూద్ పంపవలెను.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 32, ప్రచురణ ఖాదియాన్ 2018)

# దురూద్ షరీఫ్ యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యత.

**అల్లాహ్ సహాయ సహకారములు లేకుండా చెడుల నుండి కాపాడబడు శక్తి గాని, అతని అనుగ్రహం లేకుండా సత్కార్యములు ఆచరించు భాగ్యముగాని నాకు లేదు.**

۞ سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: اَفْضَلُ الذِّكْرِ: لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَاَفْضَلُ الدُّعَاءِ: اَلْحَمْدُ لِلّٰهِ۔ (ترمذی، کتاب الدعوات، باب دعوۃ المسلم مستجابۃ)

హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు: ఉత్తమ ప్రవచనం ఏకేశ్వర వాక్యం. అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యదైవం లేదు అని మనస్ఫూర్తిగా అంగీకరించుట మరియు ఉత్తమమైన దుఆ అల్ హందులిల్లాహ్ అని స్మరించడం అని ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను.

۞ قَالَ لِيْ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: اَلَا اَدُلُّكَ عَلٰى كَنْزٍ مِنْ كُنُوْزِ الْجَنَّةِ؟ فَقُلْتُ بَلٰى يَا رَسُوْلَ اللّٰهِ! قَالَ: لَا حَوْلَ وَلَا قُوَّةَ اِلَّا بِاللّٰهِ۔

హజ్రత్ అబూ మూసా అష్రీ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనాతో ఒకసారి "నేను నీకు స్వర్గపు ఖజానాలలో నుండి ఒక ఖజానాను గూర్చి చెప్పవలెనా?" అని అడుగగా, ఓ రసూలుల్లాహ్ ! మీరు నాకు తప్పకుండా చెప్పండి అని నేను విన్నవించుకున్నాను. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు. లా హౌల్ ను పఠించుము. అనగా అల్లాహ్ సహాయ సహకారములు లేకుండా చెడుల నుండి కాపాడబడు శక్తి గాని, అతని అనుగ్రహం లేకుండా సత్కార్యములు ఆచరించు భాగ్యముగాని నాకు లేదు.

۞ عَنْ سَلْمَانَ الْفَارِسِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: اِنَّ اللّٰهَ حَيِيٌّ كَرِيْمٌ يَسْتَحْيِيْ اِذَا رَفَعَ الرَّجُلُ اِلَيْهِ يَدَيْهِ اَنْ يَّرُدَّهُمَا صِفْرًا خَائِبَتَيْنِ۔ (ترمذی، کتاب الدعوات)

హజ్రత్ సల్మాను ఫార్సి రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా చాలా ఖిడియస్తుడు. చాలా కరుణించువాడు, చాలా అనుగ్రహించు వాడు. దాసుడు తన రెండు చేతులను అతని సన్నిధిలో పైకి ఎత్తి యాచించినచో అతడు వాటిని ఖాళిగా లేదా అనుగ్రహించకుండా తిరిగి పంపడానికి అతడు సిగ్గుపడుతాడు. అనగా స్వచ్ఛమైన మనస్సుతో చేసిన దుఆను అతడు స్వీకరిస్తాడు గాని, తిరస్కరించడు.

۞ عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: مَنْ سَرَّهُ اَنْ يَسْتَجِيْبَ اللّٰهُ لَهُ عِنْدَ الشَّدَائِدِ وَالْكُرَبِ فَلْيُكْثِرِ الدُّعَاءَ فِي الرَّخَاءِ۔ (ترمذی، ابواب الدعوات، باب دعوۃ المسلم مستجابۃ)

హజ్రత్ అబూహురైర రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంల ఇలా తెలిపారు. కష్టాల సమయంలో కూడ అల్లాహ్ తాలా అతని దుఆలను వినాలని ఎవరైతే కోరుకుంటారో వారు సు:ఖ సంతోషాలతో ఉన్నప్పుడు కూడ అధికముగా దుఆలు చేయాలి.

۞ عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ اَنَّ رَسُوْلَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ مَا مِنْ اَحَدٍ يُسَلِّمُ عَلَيَّ اِلَّا رَدَّ اللّٰهُ عَلَيَّ رُوْحِيْ اَرُدُّ عَلَيْهِ السَّلَامَ۔

హజ్రత్ అబూహురైర (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి: మీలో ఏ వ్యక్తి అయినా నాపై సలాంను పంపినచో దానికి బదులిచ్చుటకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపించును. ఫలితముగా నేను సలాంకు సమాధానం ఇచ్చెదను. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాంను పంపినచో ఆ సలాంకు ప్రతిఫలం ఏమి లభించుననగా హుజూర్ (స) స్వయముగా సలాంకు సమాధానం ఇచ్చుటకు వచ్చినంత ప్రతిఫలం లభించును).

۞ عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ اِنَّمَا يُبْعَثُ النَّاسُ عَلٰى نِيَّاتِهِمْ۔ (ابن ماجہ، ابواب الزھد باب النیۃ)

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ప్రజలు వారి వారి సంకల్పాల దృష్ట్యా ప్రతి ఫలములను పొందుతారు.

۞ عَنْ جَرِيْرِ بْنِ عَبْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنَّا جُلُوْسًا عِنْدَ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ اِذَا نَظَرَ اِلَى الْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ فَقَالَ اِنَّكُمْ سَتَرَوْنَ رَبَّكُمْ كَمَا تَرَوْنَ هٰذَا الْقَمَرَ لَا تُضَامُّوْنَ فِيْ رُؤْيَتِهِ فَاِنِ اسْتَطَعْتُمْ اَلَّا تُغْلَبُوْا عَلٰى صَلٰوةٍ قَبْلَ طُلُوْعِ الشَّمْسِ وَصَلٰوةٍ قَبْلَ غُرُوْبِ الشَّمْسِ فَافْعَلُوْا۔

హజ్రత్ జరీర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. మేము ఒక రాత్రి వేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాము. హుజూర్ (స) నిండు చంద్రుడిని చూస్తూ ఇలా అన్నారు. ఏ విధముగానైతే మీరు ఈ నిండు చంద్రుడిని చూస్తున్నారో అదే విధముగా మీరు మీ ఆరాధ్యదైవాన్ని కూడ ఎలంటి ఆటంకాలు, అవరోదాలు లేకుండా చూస్తారు. ఒకవేళ మీరు ఈ భాగ్యమును పొందాలనుకున్నచో ఫజర్ మరియు అసర్ నమాజ్‌లను వదలకుండా సమయానుకూలముగా చదవగలరు.

۞ عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ لَا يَشْكُرِ النَّاسَ لَا يَشْكُرِ اللّٰهَ۔

హజ్రత్ అబూహురైర్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరైతే ప్రజలతో కృతజ్ఞత భావంతో వ్యవహరించరో వారు అల్లాహ్‌కు కూడ కృతజ్ఞతలు తెలుపని వారగుదురు.

అనగా ఒక వ్యక్తి మనకు సహాయం గాని, ఉపకారం గాని చేసినప్పుడు మనం అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పడంతో పాటు అట్టి సహాయం చేసిన వ్యక్తికి లేదా ఉపకారం చేసిన వ్యక్తికి కూడ కృతజ్ఞతలు తెల్పుచూ, కృతజ్ఞతతో ఉండాలి.

۞ عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ كُلُّ اَمْرٍ ذِيْ بَالٍ لَا يُبْدَاُ فِيْهِ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ فَهُوَ اَقْطَعُ

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం అని పఠించకుండా ప్రారంభించు ఏ పని అయినా అసంతృప్తిగా, అశు భమైనదిగా ఉంటుంది.

۞ عَنْ اَبِيْ مُوْسَى الْاَشْعَرِيِّ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَثَلُ الَّذِيْ يَذْكُرُ رَبَّهُ وَالَّذِيْ لَا يَذْكُرُهُ مَثَلُ الْحَيِّ وَالْمَيِّتِ۔ وَرَوَاهُ مُسْلِمٌ فَقَالَ مَثَلُ الْبَيْتِ الَّذِيْ يُذْكَرُ اللّٰهُ فِيْهِ وَالْبَيْتِ الَّذِيْ لَا يُذْكَرُ اللّٰهُ فِيْهِ مَثَلُ الْحَيِّ وَالْمَيِّتِ۔ (بخاری، کتاب الدعوات، باب فضل ذکر اللہ تعالیٰ)

హజ్రత్ అబూ మూసా అష్రీ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: దైవ స్మరణ చేయువారి మరియు దైవ స్మరణ చేయని వారి ఉదాహరణ సజీవులు మరియు మృతులను పోలినట్లు ఉండును. అనగా ఎవరైతే దేవున్ని స్మరించుకుంటారో వారు సజీవులని, స్మరించుకోని వారు మృతులని అర్థం.

ముస్లింకు చెందిన మరొక కథనములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: దేవున్ని కొలువని గృహం, దేవున్ని కొలుచునట్టి గృహం సజీవ వ్యక్త మరియు మృతున్ని పోలినట్లు ఉండును.

(బుఖారి, కితాబుద్దావత్, బాబ్ ఫజల్ జికురులాల్లహ్ తాలా).

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఔనత్యము, వైభవమును గూర్చి సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రవచనములు.

## శాశ్వత ఆధ్యాత్మిక జీవనం గల ప్రవక్త, వైభవోపేతమైన, పవిత్రమైన సింహాసనంపై అధిష్టించే ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే.

భూమండలంపై జీవించు ఓ ప్రజలారా! తూర్పు మరియు పశ్చిమ దేశాలలో నివసించున్న ప్రాణులరా! పూర్తి శక్తి సామర్థ్యలతో నేను మిమ్ములను ఇటువైపు ఆహ్వానించుతున్నాను. నేడు భూమండలంపై స్వచ్ఛమైన ధర్మము కేవలం ఇస్లాం ఒక్కటే. మరియు శక్తివంతుడైనా దేవుడు కూడ కేవలం ఖుర్ఆన్ తెల్పిన వాడే. శాశ్వత ఆధ్యాత్మిక జీవనం గల ప్రవక్త, వైభవోపేతమైన, పవిత్రమైన సింహాసనంపై అధిష్టించే ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. వారి ఆధ్యాత్మిక జీవితమునకు, వారి పావనమైన ప్రతాపంనకు మనకు లభించిన ఆధారమేమనగా, వారి అనుసరించడం వలన, వారిని అభిమానించడం వలన, మనము దైవదూతలు మరియు దేవుని సంభాషణలతో కూడిన దైవ చిహ్నాముల బహుమానంను పొందగల్గుచున్నాము.

( తర్యాకు ఖులూబ్, రూహాని ఖజాయిన్ 15, పుట 141)

## స్వచ్ఛమైన, పరిపూర్ణమైన ఆరాధన మనకు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే లభించును.

నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బి ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను. అనుగ్రహాములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి ఘనతను స్వీకరించకుండానే ఏవరైన ఏదైన ఘనతను గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అన్ని రకాల ఘనతలు వారికి మాత్రమే ప్రత్యేకించబడినాయి. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి నుండి ఆ సంపధను పొందనివారు సదా దురదృష్ఠవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే మనము స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ అంగీకరించనిచో మనము ఆ అదృష్ఠమును తిరస్కరించినవారము అగుదుము. అంతర్యామి అయిన పరమాత్ముని ఆనవాళ్ళను కూడ మనము ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే తెలుసుకొంటిమి. మరియు దేవుని సంభాషణలను, సత్యస్వప్నాలను వేటిద్వార మనకు అతని రూపం కనిపించునో వాటిని కూడ మనము ఈ పూజ్యునీయులైన ప్రవక్త ద్వారనే పొందినాము. ఆ విశిష్ఠమార్గదర్శకుడి వెలుగులు సూర్యకిరణాల వలే మనపై విరజిమ్మును. ఆ వెలుగులకు భిన్నముగా నిలిచి ఉన్నంత వరకు మనము కూడ ప్రకాశించగలము.

(హఖీ ఖతుల్ వహి, రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 118)

## ముహమ్మద్ సల్లంపై అవతరించిన శాసనము శాశ్వతమైనది

"అల్లాహ్ ఆజ్ఞలు, వివేకములు రెండు రకాలలో గలవు. కొన్ని శాశ్వతమైనవి, అవి సదా వుండును. కొన్ని సాధారణ, కొంత కాలము వరకు అవతరించును. వాస్తవానికి వీటిలో కొంత స్థిరత్వ స్వభావము వుండును. కనుక అవి అవతరించవలసిన అవసరముండును. ఉదాహరణకు ప్రయాణములో ప్రార్ధన. ఉపవాసము గురించి ఆదేశములు. స్త్రీ బయటికి వెళ్ళినప్పుడు ముసుగు ధరించి వెళ్ళును. కాని ఇంట్లో ముసుగు ధరించి తిరగవలసిన అవసరముండదు. ఇదే విధముగా బైబిల్ పాత, క్రొత్త నిబంధన ఆదేశములు పరిమిత కాలమునకు, ఆ కాలపు అవసరాలకు చెందినవి. ఆంహజ్రత్ సల్లం పరిచయం చేసిన గ్రంథము శాశ్వత, సదా కాలమునకు చెందిన శాసనము. అందుకే ఇందులో ప్రస్తావించబడిన విషయములు సంపూర్ణ, పరిపూర్ణమైనవి. పవిత్ర ఖుర్ఆన్ శాశ్వత చట్టము. శాశ్వతమైన సదా చట్టములు కానందున పవిత్ర ఖుర్ఆన్ రాకున్నను బైబిల్ పాత, క్రొత్త నిబంధన రద్దు చేయబడేవి." (అల్ హాకమ్ 30 ఏప్రిల్ 1903)

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించినచో మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును.

అల్లాహ్ తాలా ఎవరినైన ప్రేమించ దలుచుకున్నచో అందుకు ఆ వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించాలని ఒక నిబంధనను ఏర్పాటు చేశాడు. కావున నా అనుభవం తెల్పునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిష్కల్మశమైన హృదయంతో అనుసరించుతూ, వారిని అభిమానించినచో ఫలితముగా అట్టి మానవుడు దేవుని ప్రీతిపాత్రులకు అర్హుడగును. అంతేగాకా వారి హృదయాలలో దైవభక్తిని తానే స్వయముగా పుట్టించును. అప్పుడు ఆ వ్యక్తి కోరికలన్నింటి వదులుకోని దేవుని సన్నిధిలో మోకరిల్లును. ఈ విధముగా అతని ప్రేమ, ఆభిమానాలు కేవలం దేవునికే పరిమితమవుతాయి. అప్పుడు దేవుని ప్రీతి కిరణం అతని హృదయంపై పడుతుంది. ఆ కిరణం ప్రేమాభిమానాలకు కావలసిన పూర్తి స్థాయి శక్తి, సామార్థ్యలతో తన వైపు ఆకర్శించుకొంటుంది. అప్పుడు అతడు తన మనోవాంచలపై ఆధిక్యమును సాధించును. అతని సహాయ, సహకారముల కోసం అల్లాహ్ తాలా అన్ని కోణాల నుండి దైవ మహాత్యములను చిహ్నాలుగా బహిర్గతమొనర్చును.

(హఖీ ఖతుల్ వహి, పుట 66)

## ఈ గౌరవ ప్రధమైన ప్రవక్త సదా సజీవముగా ఉండును.

ఈ ప్రపంచములో మానవ జాతికి మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. ఆదమ్ సంతానమంతటికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరే ప్రవక్త, ఏ సిఫారిస్సు చేయువాడు లేడు. కావున నీవు ఆ గౌరవ నీయుడైన, ప్రఖ్యాతిగాంచిన ప్రవక్తతో స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను కల్గి యుండుము. అతనిపై మరేవరికి ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశముపై మోక్షపరుడిగా వ్రాయబడుదువు. మోక్షమనునది మరణించిన తరువాత లభించునది కాదని గుర్తుంచుకొనుము. స్వచ్ఛమైన మోక్షం ఈ ప్రపంచములోనే తన వెలుగును ప్రదర్శించును. మోక్షపరుడు ఎవరు?. దేవుడు ఉన్నాడని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని మరియు మానవుల మధ్య మధ్యవర్తి, సిఫారిస్సు చేయువాడని, అంతేగాకా ఆకాశం క్రింద వారికి సమానులైన మరే ప్రవక్త లేడని, పవిత్ర ఖుర్ఆన్‌కు ప్రతీకగా నిలుచు మరే గ్రంథము ఈ నేలపై లేదని విశ్వసించువాడు. ఎవరిని కూడ శాశ్వతముగా అల్లాహ్ తాల సజీవముగా ఉండాలని కోరుకోలేదు. కాని ఈ గౌరవ ప్రధమైన ప్రవక్తను శాశ్వతముగా సజీవముగా ఉంచాలని కోరుకున్నాడు.

( కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13-14)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత ఆదర్శమును గూర్చి హజ్రత్ ఆయిషా (ర) తెలిపిన పదాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవి. " **కాన ఖుల్‌ఖుహు అల్ ఖుర్‌ఆన్"**

**ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు వ యఘ్‌ఫిరులకుం జునూబకుం, వల్లహు ఘఫూరుర్ రహీం.** అనగా నీవిట్లనుము: మీకు అల్లాహ్ పట్ల ప్రేమ యున్నచో నన్ను అనుచరించుము. ఫలితముగా మీ తప్పులను అతడు క్షమించును. అల్లాహ్ నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్య మూర్తి.

"కనుమరుగైనా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును మరల స్థాపించుటకు పవిత్ర ఖుర్‌ఆన్ సత్యములను ప్రపంచానికి తెలుపుటకు నేను పంపబడ్డాను. ఈ కార్యములన్ని కొనసాగుచున్నాయి. కాని కనులు మూతలు పడ్డవారు మాత్రం వీటిని చూడలేరు."

నిజమైన దైవజ్ఞానంను, దివ్య తేజస్సును అల్లాహ్ తాలా నుండి పొందాలనుకున్న , అల్లాహ్ తాలా ప్రియనేస్తంగా మారాలనుకున్నా అందుకు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ తప్పనిసరి. పాపముల నుండి మోక్షం పొందడం కోసం కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తప్పకుండా అనుసరించవలెను.

"నేను నా విశిష్టతతో కాకుండా కేవలం దేవుని అనుగ్రహంతోనే నా కన్న ముందు సందేశహరులు, ప్రవక్తలు, దైవ ప్రియులకు ప్రసాదించబడిన వరములలో సంపూర్ణ భాగము పొందినాను. నా యజమాని, నాయకుడు, ప్రవక్తలకే గర్వ కారణము. సర్వోత్తమ వ్యక్తి, మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడవనిచో నాకు ఈ వరము లభించుట అసాధ్యము. నేను పొందినదంతయు వారి అనుసరణ ఫలితమే. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను అనుసరించనిదే ఏ మానవుడు దేవుని వరకు చేరుకోలేడు. సంపూర్ణ జ్ఞానము పొందలేడని నేను సత్యమైన, సంపూర్ణ అవగాహనతో తెలుసుకున్నాను.

మానవుడు స్వచ్ఛమైన మనస్సుతో దేవున్ని ప్రేమించినప్పుడు, ప్రాపంచికతపై అతనికే ప్రాధాన్యతను ఇచ్చినప్పుడు అన్యారాధుల గౌరవమర్యాధలు, అతని మనస్సులో నుండి చెరిపివేయ బడినప్పుడు, అలాంటి వారందరిని చచ్చిపోయిన కీటకాలుగా భావించి నప్పుడు అతని అట్టి హృదయస్థితిని గమనించిన దేవుడు ఒక ప్రజ్వలతేజస్సుతో అతనిపై బహిర్గతమగును.

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20 అక్టోబర్ 2017 తేదీన తాహిర్ హాల్, బైతుల్ ఫుతూహ్ లండన్‌లో జల్సా సాలానా ఖాదియాన్ ముగింపు సమావేశము నుద్దేశించిన చేసిన ప్రసంగం

తషహుద్, తవూజ్, సూరహ్ ఫాతియా పఠనాంతరం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా ప్రసంగించారు:

నేడు మనము చూసినచో అన్నిటి కంటే ఎక్కువ అశాంతి, హింస ముస్లిం దేశాలలోనే, ముసల్మానుల వర్గాలలోనే మనకు కనిపిస్తుంది. ఒకరు మరొకరి తలలను నరుక్కొవడంలోనే లీనమైపోయారు. లా ఇలాహ్ ఇల్లల్లాహ్ పఠించువారే లా ఇలాహ్ ఇల్లలాహ్ పఠించు మరొకరి రక్తంను చిందిస్తున్నారు. వారి హక్కులను హరించి వేస్తున్నారు. ఏదో ఒక విధముగా ఇతరులకు నష్టమును కల్గించుటకు ప్రయత్నిస్తున్నారు. వీరు ఆచరిస్తున్నది పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలకు అనుగుణముగానే ఉన్నదా?. వీరు ఆచరిస్తున్నది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శనమునేనా?. అన్ని చోట్ల ప్రాపంచిక ప్రయోజనాలే ఆధిక్యతను చాటుతుండడాన్ని చూస్తున్నాము. ఒకవేళ ధర్మము పేరును ప్రస్తావించిన కూడ దానిని కూడ వారు తమ రాజకీయ ప్రస్తావనంను మెరుగు పరుచుకోవాలనే ఉద్దేశంతోనే లేదా తమ ప్రభుత్వాలను కాపాడుకోవడానికి లేదా తమ పార్టీని ప్రభుత్వంలోకి తీసుక రావడం కోసం ప్రస్తావిస్తున్నారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత ఆదర్శమును గూర్చి హజ్రత్ ఆయిషా (ర) తెలిపిన పదాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవి. " కాన ఖుల్‌ఖుహు అల్ ఖుర్‌ఆన్" (మస్నద్ ఇమాం అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 8, పుట 305, హదీస్ 25816, ముసన్నిద్ ఆయిషా రజి ప్రచురణ ఆలముల్ కుతుబుల్ ఇల్మియత్ బె హ్రూత్ 1998). అనగా వారి జీవితమును, వారి దైనందిన కార్యక్రమాలను గూర్చి తెలుసు కోదలచినచో పవిత్ర ఖుర్‌ఆన్ పఠించుము. అందులో అందుకు తగిన వివరములు గలవు. ఈ ఆదర్శములను వారు కేవలం తమ అనుచరులు ఆచరించుటకు మాత్రమే నెలకొల్పినారు, అంతేగాని కేవలం నినాదాలు చేయడం కోసం కాదు. కేవలం లా ఇలాహ్ ఇల్లల్లాహ్ అని ఉచ్చరించడం వలనే నాతో మీకు స్వచ్ఛమైన అనుబంధము ఏర్పడదు. ఒకవేళ మీరు నా అభిమానమును కోరుకున్నచో మీరు నా ప్రియ దాసున్ని అనుచరించుము అని అల్లాహ్ తాలా కూడ ఈ విషయమునే తెలిపెను. అతని ఆదర్శమును అనుచరించనప్పుడే మీరు నా ప్రీతికి పాత్రులగుదురు. అప్పుడే మీకు అల్లాహ్ తాలా యొక్క ఆ సామిప్యపు స్థాయి మీకు దక్కుతుంది. అలా కానిచో మీరు కేవలం నినాదాలకే పరిమితమైపోతారు. అల్లాహ్ తాలా ఈ విషయాన్ని ఈ విధముగా తెలిపెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు వ యఘ్‌ఫిరులకుం జునూబకుం, వల్లహు ఘఫూరుర్ రహీం.** (ఆలే ఇమ్రాన్ : 32).అనగా నీవిట్లనుము: మీకు అల్లాహ్ పట్ల ప్రేమ యున్నచో నన్ను అనుచరించుము. ఫలితముగా మీ తప్పులను అతడు క్షమించును. అల్లాహ్ నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్య మూర్తి.

అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారి పరిస్థితి నేటి ముస్లింల వలె ఉండునా?. సాధారణ ముస్లిం ప్రజానికం ఉలమాలను అల్లాహ్ సామిప్యం గలవారిగా భావిస్తుంటారు. అతనికి అనుగ్రహ ప్రీతులని భావిస్తుంటారు. కాని నేడు ప్రపంచములో వారే అలజడులను, అల్లకల్లోల పరిస్థితులను నెలకొల్పుటకు కారకులగుచున్నారు. నేడు పాకిస్తాన్‌కు చెందిన పత్రికల వారు, విశ్లేషకులు ఈ విషయాన్ని ప్రచురిస్తునే ఉన్నారు. మీడియా ప్రసారాల లో కూడ నేటి ముస్లిం సమాజపు దీన స్థితికి కారకులు ఉలమాలే అని చర్చిండం జరుగుతుంది. కావున నేటి ఉలమాల పరిస్థితియే పవిత్ర ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌ల వాస్తమును బోధించుటకు ఒక వ్యక్తి కావాలని ఆశిస్తున్నది. కావున అల్లాహ్ తాలా తన వాగ్ధానము ప్రకారం అతనిని అవతరింపజేసెను. కాని ఉలమాలు స్వయముగా వారి బోధనలను వినుటకు సిద్ధముగా లేకపోవడమే గాకా సామాన్య ప్రజానికాన్ని కూడ వినకుండా చేస్తున్నారు. అంతేగాకా అల్లాహ్ తాలా వైపు నుండి వచ్చిన వారిని తిరస్కరిస్తూ వారిపై అవిశ్వాస తీర్మాణాలు చేస్తూ, ప్రపంచములో అశాంతి, అభద్రత భావపు ఒక ఆందోళన కర వాతవరణమును వారు సృష్టించారు.

అంతేగాకా ఆ అవతారుడు నవూజ్ బిల్లాహ్ కేవలం ప్రాపంచిక ప్రయోజనాలను పొందుటకు ఒక సమాజంను నిర్మించుకొనెను అని ప్రతి రోజు వారిపై ఆరోపణలు చేయడం జరుగుతుంది.

ఏది ఏమైనప్పటికి వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అభిమానుడనే విషయము మనందరికి తెలుసు. కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన ధర్మ శాస్త్రమును సంపూర్ణ స్థాయిలో ప్రచారం చేయుటకై వారిని అల్లాహ్ తాలా అవతరింపజేశాడు. పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విజ్ఞానం, భావాలు మొ॥ నవి అన్ని మనకు వారి ద్వారనే బోధించబడ్డాయి. అన్ని సందర్భాలలో వారు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల ద్వారనే మనకు మార్గదర్శనం చేశారు. ఆ క్రమంలోనే వారు

ఈ సూక్తిని అనగా **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** వివిధ సందర్భాలలో, వివిధ రకాలుగా విశ్లేషించి మనకు తెల్పినారు. ఈ విశ్లేషణలే మనలను అల్లాహ్ తాలా సామిప్యంనకు చేర్చి, అతని ప్రియమైన దాసులుగా మార్చి , అన్ని రకాల అలజడుల నుండి దూరముండునట్లు చేయును. ఇవి గాకుండా ముసల్మానులు తమ జీవితంను చక్కదిద్దుకోవడం కోసం, వారు నివసిస్తున్న దేశాలలో శాంతిని స్థిరపర్చుతూ, ఇస్లాం వైభవమును, ఘనతను ప్రపంచానికి చాటి చెప్పుటకు మరో మార్గము లేదు. హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛతతో అనుసరించినప్పుడే సత్ఫలితములు చేకూరును. అలా కానిచో "లా ఇలాహ్ ఇల్లల్లాహ్" అనే నినాదం మరియు "ముహమ్మద్ రసూలుల్లాహ్" అనే నినాదము రెండు నిష్ప్రయోజాలే అవుతాయి.

నేనిప్పుడు ఈ సూక్తి విశ్లేషణ గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పలు పంక్తులు ప్రవేశ పెట్టుచున్నాను:

ఒకచోట వారిట్లనారు: "ప్రాపంచిక వ్యామోహమే ముసల్మానులలో వర్గపోరుకు దారి తీసింది. ఎందుకనగా ఒకవేళ వారు అల్లాహ్ తాలా ప్రీతికే ప్రాధన్యతనిచ్చినచో, ఫలాన వర్గపు నియమ నిబంధనలు స్పష్టముగా ఉన్నవి అని దానిని స్వీకరించి ఆచరించేవారని ఎంతో సులువుగా అర్థమవుతుంది. కాని నేడు ప్రాపంచిక ప్రేమ వలన దుష్టత్వము ఏర్పడుచున్నందున ఇటు వంటి వారిని ముస్లిములని ఎట్లందురు. వారి నడవడిక ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం నడవడికకు అనుకూలముగా లేదు. అల్లాహ్ తాలా ఇట్లు అనెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా మీరు అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నచో నన్ను అనుసరించుము. అల్లాహ్ తాలా మిమ్ములను మిత్రులుగా చేసుకొనును." మరల వారిట్లు తెల్పుచున్నారు. "కానిప్పుడు అల్లాహ్ తాలా ప్రేమకు బదులు, రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ బదులు ప్రాపంచిక వ్యామోహానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. దీనినే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణా అందురా?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచమును అనుసరించేవారా?. నవూజ్ బిల్లాహ్ వారు వడ్డి తీసుకునే వారా?. లేదా వారు దైవాదేశములు మరియు విధి విధానాల పట్ల నిర్లక్ష్యము వహించేవారా? మఅజల్లాహ్ వారిలో దాంబికముండేదా?, చెడును విని సమ్మతించేవారా?. ప్రపంచమునకు ధర్మమముపై ప్రాదాన్యత ఇచ్చేవారా?. కొంచమైన ఆలోచించి చూడండి. అనుసరణ అనగా కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును ఆచరించుట.అప్పుడు అల్లాహ్ తాలా ఏ విధముగా కరుణించునో చూడగలరు." (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 348-349, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్).

కాని సాధారణముగా నేడు ముసల్మానుల వాస్తవిక స్థితికి భిన్నముగా అల్లాహ్ తాలా స్పందన ఉన్నది. కావున ఇది ముసల్మానుల చెడుకాలమని దేవుని స్పందన కూడ సాక్ష్యమిస్తుంది. ముస్లిం దేశాలు పరస్పరం యుద్ధాలు చేసుకుంటున్నాయి. ఒక ముస్లిం దేశం మరొక ముస్లిం దేశంతో యుద్ధము చేయుటకు ముస్లిమేతర దేశాల వద్దకు వెళ్ళి సహాయమును అడుగుచున్నాయి.

కొన్ని రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు ఇరాన్ దేశంపై మరల కొన్ని అంక్షలు విధిస్తున్నట్లు ప్రకటన చేశాడు. ఇందుకోసం ఒక కార్యచరణను రూపొందిస్తున్నారు. ఈ అంక్షలకు విరుద్ధముగా యూరప్ దేశాలన్ని, ఐక్యరాజ్య సమితి, ఇతర దేశాలు నిలబడుతున్నాయి. ఇక్కడి ఇంగ్లాండ్ దేశంలో ఒక ఆంగ్ల దిన పత్రిక వ్యాస కర్త ఈ విధముగా వ్రాసెను. అమెరికా అధ్యక్షుడు విధిస్తున్న ఈ అంక్షలకు ప్రపంచ దేశాలన్ని విరుద్ధముగా ఉన్నది. కాని కేవలం మూడు దేశాలు మాత్రం అందుకు అనుకూలముగా ఉన్నవి. అమెరికా చాలా భాగా పని చేస్తుందని పొగుడ్తున్నాయి. ఒకటి అమెరికా దేశం, రెండవది ఇజ్రాయిల్, మూడవది సౌది అరేబియా. ఇప్పుడు సౌది అరబ్ ముసల్మానులకు వ్యతిరేకముగా ఒక ముస్లిమేతర దేశానికి యుద్ధం చేయుటకు అనుమతినిస్తుంది. అంతేగాకుండా ఆ దేశానికి సహకరిస్తుంది. ఇది నేటి ముస్లింల పరిస్థితి. వారి ఈ స్థితిని చూచియే వీరి హృదయాలు పగిలిపోయాయి అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేర్కొన్నారు. ఇలాంటి వారు అల్లాహ్ తాలా అనుగ్రహమును ఏ విధముగా పొందగలరు.

నిజమైన పుణ్యఫలమును మానవుడు ఏ విధముగా పొందగలడు?, దైవానుగ్రహమును మానవుడు ఏ విధముగా సాధించగలడు?. అల్లాహ్ తాలా అనుగ్రహాలను మానవుడు ఏ విధముగా పొందగలడు?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అనుగ్రహములను ఏ విధముగా పొందారు? అనే విషయాలను గూర్చి వారు (అ) తెల్పినారు. కాని ముస్లిం మాత్రం నవూజ్ బిల్లాహ్ వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను మర్పులు చేసేవారని, వారు ఇస్లాం బోధనలను మార్చుతున్నారని వారి (అ)పై ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలన్నింటికి సమాధానమును ఇస్తూ ఒకచోట వారు (అ) ఈ విధముగా తెల్పినారు:

"నేను నిజమే చెప్పుచున్నాను (నా అనుభవముతో చెప్పుచున్నాను) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లం అనుసరణలో లీనము కానంత వరకు ఏ వ్యక్తి కూడ నిజమైన పుణ్యకార్యమును ఆచరించు భాగ్యమును గాని, అల్లాహ్ తాలా ప్రీతిని గాని పొందలేడు. అదే విధముగా అత్యున్నత స్థాయి ఆత్మ పరిశుద్ధత కల్గియున్న వారికి లభించునట్టి బహుమతులు, శుభములు, జ్ఞానములు, సత్య స్వప్నముల నుండి, (పవిత్రతకు కూడ ఒక అత్యుత్తమ స్థానం ఉంటుంది. ఆ స్థాయికి మానవుడు చేరుకున్నప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహాలు, శుభములు లభిస్తాయి. దైవ స్వప్నాలు కనిపిస్తుంటాయి. అల్లాహ్ తాలాతో సంభాషణల పర్వం కొనసాగుతుంది) "మరియు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరణలలో లీనము కానంత వరకు ఏ వ్యక్తి కూడ ఎలాంటి ప్రయోజనములను పొందలేడు. ఇందుకు నిదర్శనము దేవుని పవిత్ర గ్రంథమైన ఖుర్‌ఆన్ నుండియే మనకు లభించును. అనగా **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అల్లాహ్ తాలా యొక్క ఈ వాగ్దానానికి ఆచరణ మరియు సజీవ నిదర్శనమునకు సాక్ష్యము కూడ" వారు (అ) తెల్పుచున్నారు "నేనే."" (మల్ఫూజాత్ సంపుటి : 1, పుట 204, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్). నేటి కాలంలో అల్లాహ్ తాలా నాతో సంభాషిస్తున్నాడు. ఎందుకనగా నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో లీనమైపోయాను. వారిని అనుసరించాను. అందుకే అల్లాహ్‌తాలా అభిమానంగా వ్యవహరి స్తున్నాడు.

కాని వారి(అ) ని ఆరోపించువారి ఆరోపణలు ఏమనగా వారు (అ) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానమును దిగజార్చినారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం నాకు లభించినటు వంటి ఈ అరుదైన గౌరవం, స్థాయి కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం, వారి ప్రేమలో లీనమవడం వలనే లభించాయని తెల్పుచున్నారు.ఎవరిపైనైతే ప్రపంచము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానమును దిగజార్చుచున్నారని ఆరోపణలు చేయుచున్నారో వారు వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన అభిమానులు. వారి స్వచ్ఛమైన అనుచరులు. అల్లాహ్ తాలా కూడ తన ప్రియమైన దాసున్ని ప్రేమించి, అనుచరించినందునే వీరిని తన అభిమానిగా మార్చుకున్నాడు.

ఈ సంపూర్ణ అనుచరణ వలన అల్లాహ్ తాలా వారికి అప్పగించిన కార్యము గురించి వారు ఇలా తెలిపారు: "కనుమరుగైనా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును మరల స్థాపించుటకు పవిత్ర ఖుర్‌ఆన్ సత్యములను ప్రపంచానికి తెలుపుటకు నేను పంపబడ్డాను. ఈ కార్యములన్ని కొనసాగుచున్నాయి. కాని కనులు మూతలు పడ్డవారు మాత్రం వీటిని చూడలేరు. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 14, ఎడిషన్ 1985, లండన్)

మరొక చోట ఈ సూక్తిని వివరిస్తూ వారు (అ) ఇలా తెలిపారు:

"వారితో ఇట్లనుము: ఒకవేళ మీరు అల్లాహ్ ప్రీతిని పొందదలచినచో, మీ పాపములు క్షమించబడాలని చూసుకున్నచో అందుకు ఒకటే మార్గము గలదు. అది కేవలం నన్ను అనుసరించడం." (పైన పేర్కొనబడిన సూక్తి యొక్కఅర్థం ఇది) మరల వారు ఇలా తెల్పుచున్నారు: నా అనుసరణ మిమ్ములను దైవాను గ్రహముల నుండి నిరాశ చెందనివ్వదు అని తెల్పడంలో గల ఆంతర్యమేమిటి?. పాపములను క్షమింపజేయును. అంతేగాకా అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లు చేయును. " (ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినచో పాపములు క్షమించబడుతాయి, అంతేగాకా దేవుని ప్రియదాసులు కావచ్చును) మరల వారు ఇలా తెల్పుచున్నారు: కాని మేము అల్లాహ్ తాలా ప్రీతిని అశిస్తూన్నామని మీరు చేయు వాగ్ధానాలు మీరు నన్ను అనుసరించినప్పుడే నిజమనబడుతాయి. " (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడంతో ). మరల వారు ఇలా తెలిపారు: "ఈ సూక్తి ద్వారా తెలియజేయు వాస్తవమేమనగా, మానవుడు స్వయముగా ఏర్పాటు చేసుకున్న ఆరాధనల విధానాలతో, జప తపాలతో దేవుని ప్రీతి అర్హతను పొందలేడు. ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం అభిమానంలో లీనము కానంత వరకు అల్లాహ్ తాలా అనుగ్రహములు, శుభములు ఎవరిపై అవతరించవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమైనవారికే, వారిని అనుసరించే వారికే, అందుకై అన్ని రకాల మరణాలను స్వీకరించుటకు సిద్ధముగా ఉన్న వారికే అన్యారాధనల నుండి మోక్షమును చేకూర్చునట్టి అల్లాహ్ తాలా అనుగ్రహములు, ప్రేమాను రాగాలు అందించబడుతాయి. విశ్వాసపు తేజస్సులు అనుగ్రహించబడుతాయి. అవి

అన్యారాధనల నుండి పాపముల నుండి మానవునికి ముక్తి ప్రసాధిస్తాయి. ఈ ప్రపంచములోనే ఒక పవిత్ర జీవితంను ప్రసాధిస్తుంటాయి. మానవ ప్రేరేపిత కోరికలు, ఉద్రేకాలు, హృదయ అంధాకార సమాధుల నుండి దూరం చేయును. ఈ విషయం వైపే ఈ క్రింది హదీస్ సూచిస్తున్నది. " ( ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు) " అనల్ హాషిరు, అల్లజి యూహ్షరున్నాసు అలా ఖదిమి. అనగా నేను ఆ మృతులను లేవనెత్తే వాడిని, ఎవరి పాదాల నుండి ప్రజలు లేవనెత్తబడుదురో. " (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 183, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్). ఆధ్యాత్మిక మృతులను సజీవులను చేయుదును. వారి (స)ని అనుసరించే వారు అల్లాహ్ తాలా ప్రీతి పాత్రులకు అర్హులగుదురు.

మరొక చోట వారు ఈ విషయమును వివరిస్తూ ఇలా తెలిపారు:

అత్యంత వైభవోపేతమైన అనుగ్రహములను పొందడం కోసం అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుము అనే ఒకే మార్గమును తెరిచాడు. ఆ విషయాన్ని అల్లాహ్ తాలా ఈ సూక్తిలో ఎంతో స్పష్టముగా తెలిపాడు: **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా రండి, నన్ను అనుసరించండి, ఫలితముగా అల్లాహ్ మిమ్ములను మిత్రులుగా చేసుకొనును. అనగా నామ మాత్రముగా ఆరాధనలు చేయండని ఈ సూక్తి భావము ఏ మాత్రం కాదు. ఒకవేళ నామ మాత్రపు ఆరాధనలనే ధార్మిక ప్రార్ధనలుగా భావించినచో మరి నమాజ్‌ను ఏ మంటారు?. ఉపవాసమును ఏమంటారు?. స్వయముగా తామే ఒక విషయమును వీడి మరొక విషయమును పాటించి నట్లగును." ( నామ మాత్రముగా నమాజ్‌లు సల్పకుండా వాటి హక్కులను చెల్లిస్తూ నమాజ్‌లు సల్పుము. వాటిని సమయాను కూలముగా సల్పవలెను. అల్లాహ్ తాలా ఆస్థానంలో నిలిచినట్లుగా నమాజ్‌లు సల్పుము. అలా కానిచో ఇవన్నియు నామ మాత్రపు నమాజ్‌లు అనబడును. ) మరల ఇలా తెలిపారు: "ఈ నామ మాత్రపు ఆరాధనలే ఇస్లాం కాదు. మేక వలె తల వంచుకొని నడవడంనే ఇస్లాం అందురు. రసూలుల్లాహ్ సల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా నా జీవితము, నా మరణము, నా నమజ్‌లు, నా త్యాగాలన్ని అల్లాహ్ కొరకే, అందరి కంటే ముందు నేను నా తలను వంచుతున్నాను అనే భావన రావాలి." (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 186, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కనుక నిజమైన అనుచరులు తమ ప్రార్ధనల ప్రామాణికమును కూడ పెంచుకుంటారు. కనుక మనలో ప్రతి ఒక్కరు ఈ కోణములో కూడ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. లేనిచో అనుసరణ అను ప్రకటణ నిరాధార మైపోవును.

మరల ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ఆరాధనలను గూర్చి తెల్పుచు మరల వారు ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా ఈ విధముగా ఆదేశించాడు. " నీవు వారితో ఇట్లనుము. ఒకవేళ మీరు అల్లాహ్ ప్రేమను పొందగోరినచో నన్ను అనుసరింపుము. ఫలితముగా అల్లాహ్ తాలా మిమ్ములను తన మిత్రులనుగా చేసుకొనును. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించడం వలన దేవుని ప్రీతిని పొందిన వారగుదురు. దీని ద్వారా తెలియునదేమనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే అనుసరణకు యోగ్యులు. " (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 115, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్) అనగా వారు (అ) ఈ విషయముతో ఈ వాస్తవాన్ని ఈ విధముగా తెలియజేశారు. వారు (స) ఒక్కరే అనుసరణకు యోగ్యులని సాక్ష్యమిచ్చారు. వారు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలియజేయడం జరిగింది. ఆ స్థానమునకు కేవలం వారు తప్ప మరెవ్వరు కూడ చేరుకోలేరు. అందుకోసమే ఆరాధనల విషయంలో కూడ అల్లాహ్ తాలా వారినే ఆదర్శముగా నిలిపినాడు. వారి (స) ఇతర సులక్షణాలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పినారు.

" మానవుడు ఎప్పటి వరకైతే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లక్షణాలను, ఆచరణ విధానాలను, తమ మార్గదర్శకంగా, తమకు ఆదర్శప్రాయమైనవిగా భావించనంత వరకు అల్లాహ్ తాలా సంపూర్ణ ప్రేమను పొందలేడు. అందుకే అల్లాహ్ తాలా ఈ విషయమును గూర్చి తెలియజేస్తూ ఇట్లు నుడివెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా దైవ మిత్రునిగా మారుటకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం తప్పని సరి. స్వచ్ఛమైన అనుసరణ వలన అనుసరించు వారిలో హుజూర్ (స) ఉత్తమ సుగుణాలు పుట్టించబడును " (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 87, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

అనగా ఒకటి ప్రార్ధనల రూపంలో గలదు. రెండవది సద్గుణాల రూపంలో గలదు. నిజమైన అనుసరణ అనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించ బడిన సద్గుణాలు అనుసరించువారిలో కల్పించుకోవడం. ఇంతకు ముందే ప్రస్తావించబడింది. హజ్రత్ ఆయిషా రజియల్లాహు అనుహు ఇలా తెలిపారు: **కాన ఖుల్‌ఖు హు ల్ ఖుర్‌ఆన్** అనగా వారి సద్గుణాలను చూడదలచినచో పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుము. అదే అందుకు వివరణ. ఈ కోణంలో కూడ మనము పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించవలసిన అవసరం ఉన్నది. ఇతరులకు చెప్పే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను మనము ఏ మేరకు ఆచరిస్తున్నాము. ఇది కూడ బైఅత్‌లో ఒక భాగమే. మనము సత్యమును ఏ స్థాయి మేరకు పాటిస్తున్నాము?, న్యాయమును ఎంత వరకు మనము అవలంభిస్తున్నాము?. ప్రజల హక్కుల చెల్లింపులో మనమెంత వరకు కృషి చేయుచున్నామని మనము ఆత్మపరిశీలన చేసుకోవలెను.

మరొకచోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపారు:

ప్రతి వ్యక్తి స్వయముగా అల్లాహ్ తాలాను కలిసే స్థోమతను కల్గి ఉండలేడు. ఇందుకు మధ్యస్థం అవసరం. ఆ మధ్యస్థము పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే. కనుక వారిని వీడిన వ్యక్తి ఎన్నడు సఫలీకృతుడు కాలేడు. మానవుడు వాస్తవానికి బానిస. యజమాని ఆదేశించినట్లు చేయడమే బానిస పని. కనుక ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా శుభములను పొందదలచినచో వారికి బానిసలగుము. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఇట్లనెను. **ఖుల్ యా ఇబాదియల్లజిన అన్‌రఫూ అలా అన్‌ఫిసిహిం. (అజ్జుమర్:54)** (అనగా తమ ప్రాణములపై దౌర్జన్యము చేసిన ఓ నా దాసులారా!) మరల ఇలా తెల్పినారు: ఇక్కడ దాసులరా అనగా బానిసలు అని అర్థం కాని ప్రాణులందరు కాదు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులగుటకు వారి (స) పై దురూద్ పంపగలరు. వారి ఏ ఆదేశము పట్ల అవిధేయత వహించకుము. ఆదేశించిన ప్రకారము అన్నింటిని పాటించుము. ఏ విధముగానైతే ఆదేశించబడిందో **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా ఒకవేళ మీరు దేవుని ప్రీతిని పొందగోరినచో మీరు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించుము. రసూలే కరీం నడిచిన మార్గములో తమను తాము అర్పించుకొనుము. అప్పుడే అల్లాహ్ తాలా మిమ్ములను ప్రేమించును. "(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 321-322, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున అత్యంత పాపాత్ముడు కూడ ప్రాయశ్చిత్తం చేసుకున్నచో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినచో, స్వయముగా తనలో మార్పు రావాలని ఆశించినచో అప్పుడే మీరు అల్లాహ్ ప్రీతిని పొందు వారగుదురు.

మరల వారిట్లనిరి: " అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఉన్న ఏకైక మార్గమేమనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం. ప్రజలు వివిధ దురాచారములలో మునిగిపోయారు. ఎవరైన మృతి చెందినచో రక రకాల దురాచారములు పాటిస్తుంటారు. వాస్తవానికి మృతుని కోసం దుఆ చేయవలెను. దురాచారములను పాటించడం వలన ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విభేదించడమే కాకుండా వారిని కించపరచినట్లు అవుతుంది. " క్రొత్త క్రొత్త ఆచారాలను పాటించడం వలన ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను వ్యతిరేకించడమే అనబడతుంది, అంతేగాకా ఒక విధముగా వారిని అవమాన పర్చినట్లు అవుతుంది. కావున నేడు ఎవరైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తున్నారని చట్టాలు తయారు చేశారో వారే ఇలాంటి దురాచారాలకు అలవాటు పడిపోయారు. ఎలా వారు అవమానిస్తున్నారు?. మరల వారు ఇలా తెల్పుచున్నారు: " ఒక విధముగా వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం సరిపోవడం లేదని చెప్పకనే చెబుతున్నారు. ఒకవేళ వారి (స) ఆదర్శం సరిపోయినచో వారు ఇలాంటి దురాచారములను అనుసరించవలసిన అవసరం ఏందుకు వచ్చును?. " (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 440, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున మనపై అవిశ్వాస తీర్మానాలు జారి చేయు వారు ఈ విషయంలో స్వయముగా ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

మరక చోట వారు ఇలా తెలిపారు. " ఒకవేళ అల్లాహ్ తాలా ప్రేమాభిమానాలను కోరుకున్నచో మీరు నన్ను అనుసరించండి. ఈ అనుసరణ

ఫలితముగా అల్లాహ్ తాలా మిమ్ములను ప్రేమించును, అభిమానించును. మీ పాపములను క్షమించును. " మరల వారు ఇలా తెల్పుచున్నారు "ఇప్పుడు ఈ సూక్తి ద్వారా మనకు స్పష్టముగా తెలియునదేమనగా, పరిపూర్ణ స్థాయిలో ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించనంత వరకు అతడు అల్లాహ్ తాలా అనుగ్రహాలను, శుభములను పొందలేడు. అంతేగాకా అతని పాపములను కాల్చిబూడిద చేయునట్టి మరియు అతని మనోవాంచనలను చల్లార్చునట్టి దైవజ్ఞానం, దివ్యతేజస్సు అతనికి అనుగ్రహింపబడును. ఇలాంటి వారే ఉలమాఅ ఉ ఉమ్మతి యొక్క భావములో చేరిపోతారు." (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 96-97, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

ఒకవేళ మనోవాంచనలను చల్లార్చుకోదలచుకున్నచో అందుకోసం తప్పకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పరిపూర్ణ స్థాయిలో అనుసరించవలెను. వారి ఆదర్శ జీవితంను అలవర్చుకోవలెను. నిజమైన దైవజ్ఞానంను, దివ్య తేజస్సును అల్లాహ్ తాలా నుండి పొందాలనుకున్న , అల్లాహ్ తాలా ప్రియనేస్తంగా మారాలనుకున్నా అందుకు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ తప్పనిసరి. పాపముల నుండి మోక్షం పొందడం కోసం కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తప్పకుండా అనుసరించవలెను. ఎవరైతే ఈ సూత్రాలను పాటించెదరో వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా అనగా నా సమాజపు ధార్మిక పండితులు బనీ ఇస్రాయీల ప్రవక్తలతో సమానం అనే స్థాయికి చేరుకుంటారు. (అల్ మౌజూఆతుల్ కుబ్రా రచయిత ముల్లా అలీ ఖారి, పుట 159, హదీస్ 614, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖాన ఆరామ్ భాఘ్ కరాచి).

కాని నేటి ఉలమాలు వారి స్థాయికి చేరుకోలేరు. వీరు ఆ స్థానమును పొందలేరు. ఎందుకనగా వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభించిన అనుగ్రహం పట్ల విశ్వాసాన్ని కల్గిలేరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభించిన అనుగ్రహ పరంపర ద్వారా శుభములు లభిస్తాయని వీరు భావించడమే లేదు.

మరొక చోట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నత స్థాయిని గూర్చి తెల్పుచూ వారు ఇలా తెల్పుచున్నారు:

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఉన్నటు వంటి ఉన్నత స్థానమేమనగా, వారు దేవుని ప్రియులు. కాని అల్లాహ్ తాలా ఇతరులు కూడ ఆ స్థానమును చేరుకోవడానికి ఒక మార్గాన్ని చూపినాడు. ఆ మార్గమేమనగా, ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిఊని యూహ్‌బిబుకుముల్లాహు అనగా నీవు వారికి తెలియజేయుము. ఒకవేళ దేవుని ప్రియులుగా మారదల్చుకున్నచో నన్ను అనుసరించుము. అప్పుడే అల్లాహ్ తాలా మిమ్ములను తన ప్రియనేస్తముగా మార్చుకొనును." (ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అల్లాహ్ తాలా ఈ ప్రకటన చేయించాడు) మరల ఇలా తెలిపారు: " ఇప్పుడు ఆలోచించి చూడండి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణ స్థాయిలో అనుసరించడం దేవుని ప్రియదాసులవుతారు. ఇంతకు మించి మరేమి కావాలి?. "
(మల్ఫూజాత్, సంపుటి 8, పుట 65, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాడ్)

మరొక చోట వారు (అ) ఇట్లనిరి: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకున్నను మోక్షము లభించునని ప్రకటించు వాడు అసత్యుడు. అల్లాహ్ తాలా మనకు బోధించిన దానికి వారు చెప్పునది విరుద్ధముగా ఉన్నది. అల్లాహ్ తాలా ఇట్లనెను. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** ఓ ముహమ్మద్ ( సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రజలకిట్లు తెల్పుము. మీరు అల్లాహ్‌ను ప్రేమిస్తున్నచో నన్ను అనుసరించుము. తద్వారా మీరు అల్లాహ్ ప్రీతి పాత్రులుగా మారగలరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించనిదే ఎవరు మోక్షమును పొందలేరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ద్వేషించువారు ఎవరు క్షేమముగా ఉండలేరు. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 434-435, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఇది మన విశ్వాసం.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి విషయంలో ఒక క్రైస్తవుడితో వారు (అ) వాగ్వివాధము చేయుచుండిరి. ప్రశ్నోత్తరములు జరుగుచుండెను. ఆ క్రైస్తవుడు హజ్రత్ ఈసా అలైహిస్సలాం ప్రజలతో సంబోధించిన ఈ వాక్యమును అనగా " అలసిపోయిన, నీరసించిన మీరు నా వద్దకు రండి, నేను మీకు విశ్రాంతిని కల్గించెదను" చదివి వినిపించెను. మరల ఈ వాక్యమును (కూడ ఈసా అలైహిస్సలాం పలికినారు) అనగా "నేను వెలుగును, నేను మార్గమును, నేను జీవితాన్ని, నేనే మార్గాన్ని " (అనగా నేను వెలుగును, నేనే దారి చూపువాడను. నేనే జీవితాన్ని ప్రసాదించువాడను, మీరు నా వద్దకే రండి వినిపించి ఆ క్రైస్తవుడు ఇలా ప్రశ్నించాడు) ఇస్లాం స్థాపకుడు (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం) "ఇలాంటి వాక్యాలను లేదా వీటిని పోలిన పదాలను తమ వైపు నుండి ఎప్పుడైనా బోధించినారా?" అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా సమాధానం ఇచ్చెను. "పవిత్ర ఖుర్ఆన్‌లో ఎంతో స్పష్టముగా ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపడమైనది అనగా **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిహూని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా వారికిట్లు తెల్పుము. మీరు అల్లాహ్‌ను ప్రేమిస్తున్నచో నన్ను అనుసరించుము. తద్వారా మీరు అల్లాహ్ ప్రీతి పాత్రులుగా మారగలరు. మీ పాపములు క్షమించబడును. " మరల ఇలా తెలిపారు " నన్ను అనుసరించడం వలన దేవుని ప్రేమ మీకు లభించును అనే వాగ్దానము ఈసా అలైహిస్సలాం సంబోధించిన వాక్యానికి ఎన్నో రెట్లు అధికమైనది. ఎందుకనగా మానవుడు దేవుని ప్రీతిని పొందుటకు ఇంతకు మించిన మరో మార్గమే లేదు. " (మసీహ్ కేవలం వెలుగును పొందండి అని అన్నారు. కాని ఇక్కడ అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నాడు. ఎవరైతే నన్ను అనుసరిస్తారో వారు దేవుని ప్రీతికి పాత్రులగుదురు, వారి పాపములు క్షమించబడును అని ప్రకటించుము అని అనుమతినిచ్చాడు) మరల ఇలా తెలిపారు: "ఎవరి మార్గమును అనుసరించడం వలన మానవులు దేవుని ప్రీతికి పాత్రులగుదురో వారి కంటే మరెవ్వరికి తనను తాను తేజస్సునని ప్రకటించుకొనుటకు అర్హుడగును. " (సిరాజోద్దిన్ ఈసాయికే చార్ సవాలోంకే జవాబాత్, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 372).

ఆ కాలంలో ఫాద్రీలు నలువైపుల నుండి క్రైస్తవ ధర్మం ప్రచారం చేయుచున్నారు. భారత దేశంలో కొన్ని లక్షల మంది ముస్లింలు క్రైస్తవులుగా మారినారు. ముసల్మాను ఉలమాలకు, ఇతర ధార్మిక పండితులకు వారి నుండి ఇస్లాంను కాపాడు స్థోమత ఏ మాత్రం లేకుండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, మరియు వారి ఘనతను గూర్చిన విషయంలో ముస్లిమేతరుల ఆరోపణలకు దీటైన సమాధానం ఇచ్చుటకు ఎవరి వద్ద సమాధానాలు లేకుండెను. ఆ కాలంలో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒక్కరే వారితో పోటి పడ్డారు. వారినే అల్లాహ్ తాలా ఇస్లాం వైభవమును, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయిని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింపజేయుటకు అవతరింపజేశాడు. ఇస్లాం పై క్రైస్తవులు చేయుచున్న దాడులను అల్లాహ్ తాలా యొక్క ఈ శూరుడు ఒక్కడే, దైవ అనుగ్రహం పొందిన ఈ దీరుడు ఒక్కడే సాక్షాధారాలతో ఎదుర్కొనట్లు భారత దేశ చరిత్ర కూడ సాక్ష్యమిస్తుంది. వారి దాడులను ఎదుర్కొవడమే గాకుండా వారిని నిస్సహాయులను చేశారు. ఈ విషయాన్ని ఆ కాలపు అనేక మంది ముసల్మానులు కూడ అంగీకరించారు. కొన్ని సంవత్సారల క్రితం మరణించినటు వంటి డాక్టర్ ఇస్రార్ అహ్మద్ కూడ ఈ విషయాన్ని అనగా ఆ కాలంలో వాస్తవానికి ఇస్లాం పై జరుగుచున్న దాడులను కేవలం మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ ఒక్కడే ఎదురించారని అంగీకరించెను. ఇదొక వాస్తవం. ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును, స్థాయిని పెంచిన ఘనత కేవలం వారికి తప్ప మరె ముసల్మానుడికి దక్కలేదు.

మరల ఖుల్ ఇన్ కున్‌తుంతో హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరణమును కూడ ఎంతో చక్కగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిరూపించారు. అరబ్బులు నేటికి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆకాశములో ఉన్నాడని నమ్ముతారు. వారికి చాలా గట్టి నమ్మకం గలదు. ఆ నమ్మకాన్ని రద్దు చేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు.

"నా దృష్టిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించిన వారే విశ్వాసలనబడుతారు. వారే గొప్ప స్థాయికి చేరుకుంటారు. అల్లాహ్‌తాలా స్వయముగా ఇలా తెల్పినాడు. **ఖుల్ ఇన్ కున్‌తుమ్ తుహిబ్బునల్లాహ్ ఫత్తబిఊని యుహ్‌బిబ్ కుముల్లాహు** అనగా మీరు అల్లాహ్ తాలాను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. తద్వారా మీరు అతని ప్రీతికి పాత్రులగుదురు." మరల ఇలా తెలిపారు. " అభిమానింపబడు వ్యక్తి కర్మతో సంబంధమేర్పుడుటను ప్రేమ ఆశించుతుంది. " (ప్రత్యేకమైన అభిమానం, ఒక సత్సంబంధం ఏర్పర్చుకోవాలి) మరల వారు ఇలా తెలిపారు: "మరణించడం కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయం" (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి

చెందారు) " వారు మరణించి చూపించారు. అలాంటప్పుడు మరెవరు మృత్యుంజేయుడిగా ఉండగలరు?, ఎవరు మత్రుంజేయుడిగా ఉండగలరని భావించగలరు?, మరొకరి కొరకు ఎవరు మృత్యుంజేయుడిగా ఉండాలని సిఫార్స్ చేయగలరు?" ఒకవేళ నిజముగా ఎవరైన హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తున్నచో వారు కూడ మృత్యుంజేయుడిగా ఉండలేరు, ఇలాంటి ఆలోచనలు ఆలోచించడు. మరొకరు మృత్యుంజేయుడిగా ఉంటారనే విశ్వాసాన్ని కల్గియుండరు) మరల ఇలా తెలిపారు. " అభిమానం ఏమి కోరుకుంటుందనగా, హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుటలో తమ మానసిక కోరికలను అణిచిపెట్టుకునే అంతగా , మనం వారి సమాజానికి చెందిన వారము అని ఎల్లప్పుడు గుర్తుండిపోయేలా లీనమై పోవాలి. ఇలాంటి అనుసరణ లేని వారు మరియు హ్రజత్ ఈసా అలైహిస్సలాం ఇప్పటి వరకు బ్రతికే ఉన్నారని నమ్మేవారు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తున్నారని, అభిమానిస్తున్నారని ఎలా ప్రకటన చేయగలరు?. ఎందుకనగా ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఏసుకు ప్రాధాన్యతను ఇచ్చిన కూడ అలాంటి వారు మౌనంగానే ఉంటారు, హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతులు అని భావిస్తుంటారు, వాస్తవానికి వారు (స) ఆధ్యాత్మిక పరంగా సజీవులుగా కొనియాడబడుటను అల్లాహ్ ఇష్టపడుచున్నాడు" (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 228–229, ఎడిషన్ 1985, ఇంగ్లాండ్)

ఒకవైపు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమాభిమానాలు ఉన్నట్లుగా మరోవైపు వారిని అనుసరిస్తున్నట్లుగా వాగ్దానాలు చేస్తుంటారు. మరోవైపు ఏసు క్రీస్తు నేటికి సజీవంగానే ఉన్నారని, అందువలన వారు ఇతర ప్రవక్తల కంటే గొప్పవారిని పలుకుతుంటారు. కాని నేడు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మాత్రమే అన్ని విధాలుగా ఇస్లాం మరియు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై చేయబడు ఆరోపణలను ఖండిస్తూ, వారి వైభవాన్ని చాటి చెప్పుతున్నారు. ఇదే వారి అవతరణ ముఖ్యోద్దేశం. ఈ కార్యముపైనే ఉలమాలు ఎల్లప్పుడు ఆరోపణలు చేస్తుంటారు.

ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే సజీవ ప్రవక్తలని తెల్పుచూ వారు అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు.

"ఆలోచించి చూడండి. ఈ ప్రజలు ఖుర్ఆన్ మరియు సున్నత్ బోధనలకు విరుద్ధముగా హ్రజత్ ఏసుక్రీస్తూ ఆకాశంపై సజీవంగా ఉన్నారని మట్లాడుచున్నచో ఫాద్రీలకు అరోపణలు చేయుటకు అవకాశం లభించును. వెంటనే వారు మీ ప్రవక్త మృతి చెందినారు, మాఅజల్లాహ్ భూమిలో సమాధి చేయబడ్డారు" (టీ.వి చానల్స్‌లో ఈ విధముగానే కార్యక్రమాలు ప్రసారం చేస్తుంటారు. వీటి వలన అరబ్ దేశాలలో ఒక కలవర పరిస్థితి నెలకొన్నది. కాని ఎం.టి.ఏ లో ప్రసారం చేయబడే మన అరబి కార్యక్రమం "హివార్" లో మన సమాధానాలు విన్న అరబ్‌లు ప్రేరేపితులై అనేక మంది అరబ్‌లు ఆయా ఆధారాలను సమాధానాలుగా ఇస్తున్నారు. కాని ఉలమాలు మాత్రం వాటిని పట్టించుకోవడం లేదు.) మరల వారు ఇలా తెలిపారు. " హ్రజత్ ఏసుక్రీస్తూ సజీవంగా ఆకాశంలో ఉన్నారని పలుకుచూ మరోవైపు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తూ వారు మృతి చెందారని వాదిస్తుంటారు. " వారు వెనువెంటనే మీ ప్రవక్త మృతి చెంది మాఅజల్లాహ్ సమాధి చేయబడ్డారు అని అంటారు. క్రైస్తవ ఫాద్రీలు హ్రజత్ ఏసుకీస్తూ సజీవంగా ఉన్నారని, ఆకాశంపై ఉన్నారని అంటారు కాని, మన ప్రవక్త విషయానికి వచ్చినచో వారు మాత్రం హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని అవమానిస్తుంటారు. ఇలానే వారు ప్రచారం చేసుకుంటారు. మరల వారు ఇలా తెలిపారు. " ఆలోచించి చెప్పండి, ఒక సందేశహరులు, ప్రవక్తల నాయకులు, ఖాతముల్ అన్బియానుగూర్చి ఇలాంటి నమ్మకాలను కల్గియుండి వీరు హుజూర్ (స) వైభవానికి, గౌరవానికి తూట్లు పొడవడం లేదా?. తప్పకుండా తూట్లు పొడుస్తూన్నారు. పైగా స్వయముగా ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించుటకు కారకులగుచున్నారు. మరల వారు ఇలా తెలిపారు. " ఆ ప్రజలు ఏ స్థాయి మేరకు ఫాద్రీలతో ఇస్లాంను అవమానింప జేస్తున్నారో, (అనగా ముసల్మానులు హ్రజత్ ఏసుక్రీస్తూ సజీవంగా ఉన్నారనే నమ్మకాన్ని కల్గియుండి) మరియు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మృతులుగా పేర్కొనబడునట్లు చేస్తున్నందునకే శిక్షగా ముసల్మానులు ఈ దురదృష్ట స్థితి, హీన పరిస్థితికి కారకులగుచున్నారని నేనే నమ్ముచున్నాను." (నేడు ముసల్మానులలో ఉన్న ఇట్టి విశ్వాసమే వారి ఈ దీన పరిస్థితికి కారణం) మరల వారు ఇలా తెలిపారు. "ఒకవైపు నోటితో వారు ప్రవక్త నాయకులు అని పలుకుతారు." (హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలందరికి నాయకులు) " మరోవైపు వారు 63 సంవత్సరాల వయస్సులోనే మృతి చెందారని, ఏసుక్రీస్తూ మాత్రం నేటికి సజీవంగా ఉన్నారని, వారు మృతి చెందలేదని అని పలుకుతారు. వాస్తవానికి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వకాన ఫజులుల్లాహి అలైక అజీమాన్" అనగా అల్లాహ్ తాలా నీపై చాలా అధికమైన అనుగ్రహాలను కురిపించాడు. " ఏమిటి ఈ దైవవాక్కు సరైనది కాదా?." మరల ఇలా తెలిపారు. " అలా ఎన్నడు కాదు. పై దైవవాక్కు నిజమైనదే, సరి అయినదే. హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతులని పలుకువారు అసత్యులు. ఇంతకు మించిన అవమానకర పదజాలం మరొకటి ఉండదు. వాస్తవమేమనగా, హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఇతర ప్రవక్తలకు లేని ప్రాధాన్యత గలదు. హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లపు జీవనంను గూర్చి మాట్లాడని వ్యక్తి అవిశ్వాసుడని నేను భావిస్తున్నాను." మరల ఇలా తెలిపారు. " ఒక ప్రవక్త సమాజానికి చెందిన వారమని ప్రటిస్తూనే వారిని మఅజల్లాహ్! మృతులని భావించడం, జురిబత్ అలైహిముజిల్లతు వల్ మస్‌కనతు" (అనగా అవమానం, హేళనకు గురికాబడిన సమాజం) "అని పేర్కొనబడిన సమాజపు ప్రవక్త సజీవంగా ఉన్నాడని మాట్లాడడం ఎంతటి విచారకరం. "(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 28–29, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పూర్వము అవతరించిన ఏ ప్రవక్త కూడ మరల ఈ ప్రపంచానికి తిరిగి రాలేడు. కావున ఈసా అలైహిస్సలాం కూడ రాలేడు. వారు మూసా అలైహిస్సలాం సమాజానికి చెందిన ప్రవక్తగా కొనసాగారు. ఆపై మృతి చెందారు. మూసా అలైహిస్సలాం సమాజానికి చెందిన ఏ ప్రవక్త కూడ తిరిగి అవతరించలేరు. మరల వారు ఇలా తెలిపారు: ఈ పరంపర ఇకపై నుండి హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మరియు వారిని అనుసరించడం ద్వారనే కొనసాగుతుంది, నేడు కొనసాగుచున్నది. ఎందుకనగా వారు అనగా హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే సజీవ ప్రవక్తలు.

ఈ క్రమంలోనే నేటి కాలంలో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలనే అల్లాహ్ తాలా వారికి మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అనే బిరుధుతో అవతరింపజేశారు. ఆపై వారికి ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచర ప్రవక్త మరియు ధర్మశాస్త్ర రహిత ప్రవక్త స్థానమును కల్పించడం జరిగింది. ఈ క్రమంలోనే వారు ఇలా తెలిపారు:

"నేను నా విశిష్టతతో కాకుండా కేవలం దేవుని అనుగ్రహంతోనే నా కన్న ముందు సందేశహరులు, ప్రవక్తలు, దైవ ప్రియులకు ప్రసాదించబడిన వరములలో సంపూర్ణ భాగము పొందినాను. నా యజమాని, నాయకుడు, ప్రవక్తలకే గర్వ కారణము. సర్వోత్తమ వ్యక్తి, మహా ప్రవక్త హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలో నడవనిచో నాకు ఈ వరము లభించుట అసాధ్యము. నేను పొందినదంతయు వారి అనుసరణ ఫలితమే. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను అనుసరించనిదే ఏ మానవుడు దేవుని వరకు చేరుకోలేడు. సంపూర్ణ జ్ఞానము పొందలేదని నేను సత్యమైన, సంపూర్ణ అవగాహనతో తెలుసుకున్నాను. ఇక్కడ నేను తెల్పునట్టి మరొక విషయమేమనగా, స్వచ్ఛమైన సంపూర్ణమైన అనుసరణను హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించిన తరువాత అన్నిటి కన్న ముందు

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

**హదీస్ వాక్యములు**

"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"
(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

మనస్సులో జనించు విషయేమనగా, అది కల్మషరహిత హృదయమని తెలుసుకోండి. అనగా మనస్సులో నుండి ప్రాపంచిక ఆలోచనలను కనుమరుగు కావడం, ఆపై మనస్సు ఒక అనంతమైన, శాశ్వతమైన రుగ్మతలను కోరుకుంటుంది. ఆ తరువాత ఒక స్వచ్ఛమైన , పవిత్రమైన దైవాభిమానం మనస్సులో స్థిరపడడం వలన కల్మషరహిత మనస్సు లభించును." (ప్రాపంచిక ప్రేమాభిమానాలు మనస్సులో నుండి దూరమైనచో ఆ చోట దైవాభిమానమే స్థిరపడుతుంది. "ఈ అనుగ్రహాలన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలన వారసత్వంగా లభిస్తుంటాయి. అల్లాహ్ తాలా స్వయముగా తెల్పుచున్నాడు. ఖుల్ ఇన్‌కుతుమ్ తుహిబ్బునల్లాహా ఫత్తబిఊని యుహ్‌బిబ్‌కుముల్లాహ్ అనగా వారితో ఇట్లనుము. ఒకవేళ మీరు దేవుని ప్రేమాభిమానాలను కోరుకున్నచో రండి, నన్ను అనుసరించండి. ఫలితముగా దేవుడు కూడ మిమ్ములను ప్రేమించును. ఒక విధముగా చెప్పాలంటే ఒకవైపు నుండి చూపించే ప్రేమ పూర్తి అసత్యమైనదని, పనికిమాలిన మాటలనబడును. మానవుడు స్వచ్ఛతతో దేవున్ని ప్రేమిస్తున్నప్పుడు దేవుడు కూడ మానవున్ని ప్రేమించును. అప్పుడు అతని కొరకు భూమండలంపై అతనిని స్వీకరించువారు వ్యాపించబడుదురు. అతని పట్ల గల ప్రేమను వేలాది మంది హృదయాలలో కల్పించబడును. ఒక ఆకర్షించు స్వభావము అతనికి అందించబడుతుంది. ఒక తేజస్సు అతనిలో ప్రకాశింపజేయబడును. అది ఎల్లప్పుడు అతనితోనే ఉండును. " (కావున ఈ విధముగా చూసినచో నేడు సుదూర ప్రాంతాలలో ఉన్నటు వంటి ఆఫ్రికన్ దేశాలకు చెందిన వారిలో కూడ ప్రేమను కల్పించడం జరుగుతుంది. ఫలితముగా లక్షల సంఖ్యలో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించుతున్నారు.)

మరల వారు ఇలా తెలిపారు. " మానవుడు స్వచ్ఛమైన మనస్సుతో దేవున్ని ప్రేమించినప్పుడు, ప్రాపంచికతపై అతనికే ప్రాధాన్యతను ఇచ్చినప్పుడు అన్యారాధుల గౌరవమర్యాధలు, అతని మనస్సులో నుండి చెరిపివేయబడినప్పుడు, అలాంటి వారందరిని చచ్చిపోయిన కీటకాలుగా భావించినప్పుడు అతని అట్టి హృదయస్థితిని గమనించిన దేవుడు ఒక ప్రజ్వలతేజస్సుతో అతనిపై బహిర్గతమగును. ఆపై ఒక కాంతివంతమైన అద్దంను సూర్యుడి ముందు పెట్టినచో ఏ విధముగానైతే సూర్యుని ప్రతిభింభము మరల తేజస్సుతో వెదజల్లునట్లుగా జాతీయముగా దానిని కూడ ఆకాశంపై ఉన్న సూర్యుడిగా భావించడం జరుగుతుంది. అదే విధముగా దేవుడు కూడ అతని మనస్సులో బహిర్గతమైనప్పుడు అతని మనస్సును దేవుడు తన సింహాసనంగా మార్చుకొనును. ఈస్థాయి దైవారాధన కొరకు మానవుడు సృష్టించబడ్డాడు. " (హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 64-65)

వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను సంపూర్ణ అభిమానులై, వారిని అనుసరించే వారు. దాని ఫలితముగానే అల్లాహ్ తాలా వారిని ప్రేమించెను. మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్ చాయా ప్రవక్తగా వారిని సత్కరించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్‌ను విశ్వసించిన తరువాత వారిని గౌరవించుటకు అల్లాహ్ మనందరిని అనుగ్రహించు గాకా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణగా అనుసరించే వారిగా మనకు కూడ భాగ్యమును కల్పించు గాకా! తమతమ స్థోమత మేరకు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించు భాగ్యమును, ఆదర్శమును అలవర్చుకొను భాగ్యమును ప్రతి ఒక్కరికి కల్గించు గాకా!,త ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికుడిని గుర్తించు భాగ్యము ముస్లింలందరికి కల్గించు గాకా! (ఆమీన్) సమాప్తం.

ఆ సర్వోన్నతమైన తేజస్సు మానవునికి ఇవ్వబడినది. అనగా పరిపూర్ణ మానవునికి, అది దేవ దూతలలో లేదు, నక్షత్రములలో లేదు, సూర్యునిలో లేదు, చంద్రునిలో లేదు, భూమండలపు నదులలో, సముద్రాలలో లేదు, అది ముత్యాలలో, పగడాలలో, వజ్ర వైడుర్యాలలో, మణి మాణిక్యాలలో, రత్నాలలో కూడ లేదు, ఏమైనను అది భూమ్యకాశపు ఏ వస్తువులలో లేదు, కేవలం మానవునిలోనే గలదు......

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

(20 వ పేజి తరువాత చదువుము) అందుకు అక్రమా ఓ రసూలుల్లాహ్! ఇంతకు మించిన ఆకాంక్ష నాకు మరొకటి ఉంటుందా?. మీకు వ్యతిరేకముగా నేను చేసినటు వంటి దుష్టత్వములు, శత్రుత్వములన్నింటిని క్షమించమని మీరు నా కోసం అల్లాహ్ తాలాతో దుఆ చేయండి అని కోరుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేశారు. ఓ నా ప్రియమైన అల్లాహ్! అక్రమా నా పట్ల చూపించిన శత్రుత్వములన్నింటిని క్షమించుము. అతని నోటి నుండి వెలువడిన దూషణలన్నింటిని మన్నించుము. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడి తమ దుప్పటితో అక్రమా భుజాలపై కప్పుతూ ఇలా అన్నారు: ఎవరైతే అల్లాహ్‌ను విశ్వసిస్తూ మా వద్దకు వస్తారో, వారికి మా ఇళ్ళు వారికి ఇళ్ళుఅవుతుంది, మా ప్రాంతం వారి ప్రాంతము అవుతుంది.

అదే విధముగా హతమార్చబడుటకు ఆదేశాలు జారిచేయబడిన వ్యక్తులలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే హజ్రత్ జైనబ్ రజి మృతి కారకుడైన వ్యక్తికూడ ఉన్నాడు. అతని పేరు హిబార్. అతడు హజ్రత్ జైనబ్ రజి ప్రయాణిస్తున్న ఒంటె తొడలను కోసివేయడం వలన హజ్రత్ జైనబ్ రజి ఒంటెపై నుండి క్రిందపడిపోవడం వలన ముందుగా వారికి గర్భస్రావమైనది. ఆ తరువాత కొన్ని రోజులకు వారు కూడ మృతి చెందారు. ఇలా ఈ నేరంతోపాటు ఇతర కొన్ని నేరాల వలన అతనిని కూడ హతమార్చాలని ఆదేశాలు జారి చేయబడ్డాయి. కాని ఇతడే స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇలా అభ్యర్థించుకున్నాడు. ఓ దైవ ప్రవక్తా! నేను మీకు భయపడి ఈరాన్ వైపు పారిపోయాను. ఆ తరువాత నాకు ఒక ఆలోచన వచ్చింది. అల్లాహ్ తాలా తన ప్రవక ద్వారా మాలో అన్యారాధన ఆలోచనలను అంతమొందించాడు. మమ్ము ఆధ్యాత్మిక వినాశనం నుండి కాపాడినాడు. అలాంటప్పుడు నేను అన్యుల వద్దకు వెళ్ళుటకు బదులుగా ఆ ప్రవక్త సన్నిధికే ఎందుకు వెళ్ళకూడదు?, వారిముందు చేసిన తప్పులను ఒప్పుకొని వారితోనే ఎందుకు క్షమాపణలు అడుగకూడదు?. అందుకు మీ వద్దకు వచ్చాను అని తెలిపాడు . అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: హిబార్! అల్లాహ్ తాలాయే నీ మనస్సులో ఇస్లాం పట్ల ప్రేమను పుట్టించినప్పుడు నేను నీ తప్పులను ఎందుకు క్షమించను?. నేను నిన్ను క్షమించాను. ఇక నిశ్చితముగా వెళ్ళుము. ఇస్లాం కూడ మీ గత పాపములన్నింటిని చెరిపివేసింది.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 221).

నబువ్వత్‌కే తే జిస్ ఖదర్ బి కమాల్
వో సబ్ జమఅ హైс ఆప్ (స) మే లా మహాల్
సిఫాతే జమాల్ అవుర్ సిఫాతే జలాల్
హర్ ఎక్ రంగ్‌మే హై బస్ అదీముల్ మిసాల్
లియా జుల్మ్‌కా అఫూ సే ఇన్‌తిఖామ్
అలైకస్సలాతు అలైకస్సలామ్.

అల్లాహ్ తాలా మనలను మన ప్రియతమ నాయకులు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిజమైన ప్రేమాభిమానాలను పొందు భాగ్యమును కల్పించుగాకా!. అదే విధముగా మన ప్రియతమ నాయకుని బోధనలను మనస్ఫూర్తిగా ఆచరించు భాగ్యమును కల్పించుగాకా!.వారు (స) చూపిన మార్గములను గాకుండా తప్పు దారిలో నడవకుండా చూడుగాకా!. (ఆమీన్).

వ ఆఖిరు దఅవానా అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

....... ఆ తేజస్సు ఆ మహా పురుషుడికే ప్రసాదించబడినది. పిదప క్రమ క్రమముగా వారి లక్షణాలను అలవర్చుకొనిన వారందరికి.... ప్రసాదించబడినది. **(ఆయినాకమాలాతే ఇస్లాం)**

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

# ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్తత్వవేత్త రూపంలో

(హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం. ఏ)

ప్రవక్తల యొక్క ప్రత్యేక గౌరవస్థానం:-

ప్రపంచంలో ఎంతో మంది మనస్తత్వశాస్త్రంలో నైపుణ్యం సాధించిన వారు గతించిపోయారు.నేటి కాలంలో ఈ విద్య చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నది. కాని పరిశీలించి చూసినచో ఈ విద్యలో ఆరితేరిన పండితులమని ప్రకటన చేసుకునేవారందరి మనస్తత్వ శాస్త్రపు పరిభాష వరకే అవగాహన కల్గియున్నదని అర్థం మవుతుంది. ఒక వేళ పరిభాషను మించిన స్థాయి మేరకు విజ్ఞానాన్ని సాధించిన కూడ అది కేవలం నైపుణ్యతకు మాత్రమే పరిమితమై ఉంటుంది. కాని వాస్తవానికి ఆ విజ్ఞానపు అసలైన లక్ష్యము ఆచారణాత్మక రూపంలో చూసినచో అది అనేక మంది ఈ విద్యావేత్తలకు తెలియను కూడ తెలియదు. ఈ పరిస్థితి కేవలం మనస్తత్వ శాస్త్రానిదే కాదు ఇతర అనేక రకాల శాస్త్రలది కూడ ఇదే పరిస్థితి. ప్రజలకు నేర్పించునట్టి మేధావులు ఆయా శాస్త్రాల నిబంధలను దాటి ముందుకు వెళ్ళని పరిస్థితి. ఆయా శాస్త్రాలను ప్రయోగాత్మకముగా పరిశీలించు చూసువారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారు. కాని అదే తర్క శాస్త్రము (లాజిక్)ను చూసినచో వేలాది నుండి లక్షలాది మంది వరకు ఈ శాస్త్రములో అనుభవజ్ఞులు కనబడుతారు. అయినా వారి విజ్ఞానం కూడ ఆ శాస్త్ర నిబంధనల పరిధి దాటి పోదు. వారి జీవితాలు ఆ శాస్త్ర నిబంధనలు బట్టి పట్టడానికే సరిపోతుంటాయి. కాని ఆ శాస్త్ర ముఖ్యోద్దేశమైన నిగూఢతను మరియు సవరణలలో పూర్తి నైపుణ్యాన్ని నేర్చుకునేవారు మాత్రం చాలా తక్కువ మంది ఉంటారు. అనేక సందర్భాలలో ఈ తర్క శాస్త్ర పండితులు పసలేని మరియు అట్టడుగు స్థాయి అంశాలను వాదిస్తుంటారు. అందుకు కారణం నిబంధనలను అర్థం చేసుకోకపోవడం వలన అది వారిని దాని లక్ష్యమును చేరుకోకుండా అడ్డుగా నిలుస్తుంది. కాని సాధారణ ప్రజలకు భిన్నముగా ప్రవక్తలను చూసినచో వారి పదాలు విజ్ఞాన వాస్తవికతను బహిర్గతం చేయునట్టి ఈ ప్రత్యేకత మనకు ఎంతో స్పష్టముగా కనిపిస్తుంది. బాహ్య విద్య తక్కువ ఉండడం వలన ఆయా శాస్త్ర నిబంధనల పట్ల అవగాహన తక్కువ ఉంటుంది. కాని వారి పరిధికి సంబంధించిన ప్రతి విజ్ఞానపు ముఖ్య ఉద్దేశము మరియు లక్ష్యము ప్రతి అక్షరముతో పాటుగా ఇతర విద్యల సారాంశము మరియు గుజ్జు కూడ వారికి సంపూర్ణముగా తెలుస్తుంది. ఈ శాస్త్రాలలో వారిని మించిన విజ్ఞాన వంతులు మరొకరు మనకు ఎక్కడ కనిపించరు.

ప్రవక్తలు మరియు మనస్తత్వ శాస్త్రము:-

మనస్తత్వ శాస్త్రము వాస్తవానికి మానవుని మేథస్సు మరియు మనస్సుకు చెందిన భావాల పరిజ్ఞానం. ప్రవక్తలకు ఈ శాస్త్రములో ప్రత్యేక పరిజ్ఞానంను నేర్పించడం జరుగుతుంది. ఎందుకనగా శిక్షణ మరియు సంస్కరణ కార్యములు ఈ శాస్త్ర పరిజ్ఞానంతోనే ముడిపడి యున్నాయి. వాస్తవాన్ని చూసుకున్నచో ధర్మశాస్త్ర అవగాహన మరియు ఆచరణలు ఈ శాస్త్రమునకు ఆధారముగానే ఉంటుంది. కాని పవిత్ర ఖుర్ఆన్ మనకు తెల్పినట్లుగా, పరిస్థితులను ద్వారా బహిర్గతమవునదేమనగా, ప్రవక్తలు కూడ వివిధ స్థాయిలను కల్గి ఉంటారు. ఏయే పనులను వారికి అప్పగించడం జరుగుతుందో ఆయా పనులకు అనుకూలముగా అల్లాహ్ తాలా నుండి వారికి సహాయ సహకారములు అందించబడుతాయి. వారిపై విజ్ఞాన బంఢాగారములు తెరువబడుతాయి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మనస్తత్వ శాస్త్రము:-

మనప్రియతమ ప్రవక్త ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ కావున, మరియు ఇతర ప్రవక్తలకు భిన్నముగా ప్రపంచ సంస్కరణ కోసం వారు అవతరించబడినప్పటికి, వారి సందేశం ప్రతి నల్లజాతి మరియు ఎరుపు జాతి వారికి వర్తిస్తుంది. వారి (స) ధర్మశాస్త్రము అన్ని జాతులకు, అన్ని కాలముల కొరకు అమలు చేయబడుటకు అవతరింప జేయడం జరిగింది. అందుకే వారిలో స్వాభావికముగానే ఆయా శక్తి సామార్థ్యములను ఉద్భవింపజేయబడ్డాయి. ఇంత గొప్ప బాధ్యతను నెరవేర్చుటకు తప్పకుండా కావలసిన ఆయా పరిజ్ఞానములను వారి (స)కి అనుగ్రహించబడ్డాయి. వారి (స)కు అనుగ్రహించబడిన పరిజ్ఞానంలు మరే ఇతర ప్రవక్తలకు అందుకు సంబంధించిన ఏ పరిజ్ఞానం అందించబడలేదు. అంతమాత్రమున ఇది ఆయా ప్రవక్తల అవమానంగా భావించడం సరికాదు. అదే విధముగా వారు (స) తమ వెంట తెచ్చుకున్న ఏ సామర్థ్యములను కూడ ఇతర ప్రవక్తలు తమ వెంట తెచ్చుకోలేదు. అందుకే వారు (స) ఇలా తెలిపారు. అనా సయ్యదు వలదే ఆదమ వలా ఫఖర నేను ఆదమ్ సంతానానికి అధినాయకుడిని. కాని నేను ఆ పదవి దక్కినందున ఏ విధముగాను గర్వపడడం లేదు. వాస్తవానికి చూసుకున్నచో ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలందరికన్న ఎంతో గొప్పవారు. కావున ఆ ప్రవక్తుత్వ బాధ్యతలను నిర్వర్తించడం కోసం తప్పని సరిగా అవసరమున్నటు వంటి మనస్తత్వ శాస్త్రములో కూడ అందరి కంటే ముందుగా, అందరి కంటే ఎక్కువ పరిజ్ఞానంను కల్గియుండాలి. కావున మనం వారిని పరిశీలించి చూసినచో ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అల్లాహ్ తాలా క్రమశిక్షణ మరియు సంస్కరణపూరిత అత్యంత వైభవోపేతమైన, అసాధారణమైనటు వంటి పనులు తీసుకోవాలనుకున్నాడు. కావున వారు (స) ఆ విజ్ఞానంను ఎంత త్వరగా స్వీకరించారనగా ఒక స్పాంజ్ ముక్కను నీటిలో ముంచి పైకి తీసినప్పుడు అది నీటితో నిండి ఉన్నట్లుగా వారు స్వీకరించారు. అంతేగాకా ఒక ప్రకృతి పరమైన చెలిమ వలే ఆ విజ్ఞానపు శాశ్వత సత్య నిదర్శనాలు వారి (స) నుండి పైకి పెల్లుబీకి ప్రవహించసాగాయి. నేను ఈ చిన్నపాటి వ్యాసంలో ఈ అంశంను గూర్చిన అన్ని విషయాలను ప్రస్తావించడానికి ఇక్కడ సమయం సరిపోదు. చివరికి ఏదేని ఒక అంశంను గూర్చి వివరముగా ప్రస్తావించాలని చూసిన అందుకు కూడ సమయం సరిపోదు. అందుకోసమే ఇక్కడ నేను ఎంతో సంక్షిప్తముగా కొన్ని ఉదాహరణలను వారి (స) వాక్యములలో నుండే మీ ముందు ప్రస్తావించెదను. వాటి ద్వారా మనకు వారు (స) ప్రతి మాటను ఏ విధముగా మనస్తత్వ శాస్త్రపు నిబంధనల అచ్చులో వేసి ఎలా పరీక్షించారో అర్థమవుతుంది. చాలా సంక్షిప్తముగా పేర్కొనాలనే ఉద్దేశంతో నేను కేవలం హుజూర్ (స) దినచర్యలోని కొన్ని అంశాలను అవి కూడ అనుకోకుండా నోటి నుండి వెళ్ళిన మాటలను ఆధారము చేసుకొని ఇక్కడ ప్రస్తావించుతున్నాను.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంభాషణల అద్భుతం:-

నేను తెల్పునదేమనగా సాధారణ భాషలో మనస్తత్వ శాస్త్రమనగా, మానవుని మేథస్సుకు చెందిన విశ్లేషణల మరియు అతడు చేయునట్టి పనితో అనుబంధము పెంచుకున్న జ్ఞానం అని అర్థం. ఈ విజ్ఞానం లో మేథస్సు మరియు మనస్సుకు చెందిన భావాలను గూర్చి చర్చించడం జరుగుతుంది. మానవుడు తన పరిసరాల నుండి ఎలాంటి ప్రభావాలను స్వీకరిస్తున్నాడు , అతని ఆలోచనలు ఏ విధముగా, ఏ పద్ధతి మేరకు కొనసాగుతున్నాయి వంటి విషయాలను తెలియజేయవచ్చును. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంభాషణలలో ఉన్నత మహత్యమేమనగా, ఆ సంభాషణలలో అది ఒక వ్యక్తిని గూర్చి అయినా లేదా సమాజంను గూర్చి అయినా వారి మేథస్సు స్థితిని పూర్తిగా దృష్టియందుంచుకోవడం జరుగుతుంది. ఒక వ్యక్తి లేదా ఒక సమాజపు ఆలోచనల సంస్కరణ కోసం అత్యుత్తమ విధానంను అనుసరించి వారి సంభాషణల పరంపర కొనసాగుతూ ఉండేది. అందుకే కేవలం ఏదేని దైవ నిర్ణయం మేరకు కాకుండా హుజూర్ (స) గారి మిగిలిన ప్రతి వాక్కులు మనస్సులో నాటుకపోయేవి. వారు తమ ఎదుట ఉన్న వ్యక్తి ఆలోచనల పరంపరను తప్పుడు దిశలో వెళ్ళడాన్ని గమణిస్తూ, లేదా తప్పుడు దిశలోకి వెళ్ళు అవకాశం ఉన్నచో వెంటనే వారు ఏ విధముగా సంభాషించేవారనగా, ఒక్కసారిగా ఎదుటి వ్యక్తి ఆలోచనల పరంపర అక్కడే ముగిసి మరోవైపు ఆలోచనల పరంపర కొనసాగుతుండేది. ఇలాంటి ఉదాహరణలు హుజూర్ (స) జీవితంలో వేలాదిగా మనకు కనిపిస్తుంటాయి. కాని నేను ఇక్కడ మాత్రం ఉదాహారణగా కొన్నింటిని మాత్రమే పేర్కొంటున్నాను. "వమా తౌఫిఖీ ఇల్లా బిల్లాహి".

బదర్ యుద్ధంలో సమయ ఉదాహరణ:-

బదర్ యుద్ధ సందర్భములో ముసల్మానులు అవిశ్వాసుల సైన్యాన్ని ఎదురించుటకు ఇంకా ఎదురు పడకున్నను మక్కా నుండి ఒక శక్తివంతమైన

ఆయుధ బలంతో కూడిన సైన్యం బయలు దేరిన విషయం అనేక మంది ముసల్మానులకు తెలియదు. అధికులు కేవలం వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికే వెళ్ళుచున్నాము అని భావించారు. ఆ సమయంలో కొందరు అనుచరులు మక్కాకు చెందిన ఒక అవిశ్వాస సైనికుడిని ఒక చెలిమ వద్ద పట్టుకొని అతనిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రవేశ పెట్టారు. వారు (స) అతనిని అవిశ్వాసుల సైన్యాన్ని గూర్చిన కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఆపై మక్కా నాయకులలో ఎవరెవరు వారికి తోడుగా ఉన్నారు? అని ప్రశ్నించారు. అందుకు అతడు ఉత్బా, షైయిబా, ఉమయ్యా, నజీర్ బిన్ హారిస్, ఉఖ్బా, అబూజహల్, అబుల్ బఖ్తరి, హకీం బిన్ హజమ్ మొ॥ వారు తోడుగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. వీరు ఖురైష్ తెగలోని చాలా ప్రాధాన్యత గలవారు. పైగా ఎంతో వీరులు, యుద్ధవిద్య నేర్చిన అనుభవజ్ఞులు. వీరి పేర్లను వినగానే, వారిని గూర్చి తెలుసుకోగానే మక్కాకు చెందిన ప్రముఖులందరు ఇస్లాంను తుదముట్టించుటకు బయలు దేరారని కొందరు బలహీన అనుచరులు ఆందోళన చెందసాగారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై తమ దృష్టిని మరల్చా ఊహించని విధముగా ఇలా పలికారు. హాజిహి మక్కతు ఖద్ అల్‌ఖత్ ఇలైకుం అఫ్‌లాజ కబదిహా అనగా మక్కా మీ ముందు తన ప్రియమైన కాలేయాలను తీసి పెట్టింది. అనగా మీరు ఎంతటి అదృష్టవంతులు చూడండి! అల్లాహ్ తాలా మీ కొరకు ఇంత పెద్ద మొత్తంలో వేటను సమకూర్చినాడు అని తెలిపారు. అనుచరుల ఆలోచనలు ఒక్కసారిగా మారిపోయాయి. ఇది భయపడవలసిన సమయం కాదు, దేవుడు తన వాగ్దానం మేరకు మక్కా నాయకులను మా చేతుల మీదుగా హతమార్చుటకు ఇక్కడ ఏకం చేశాడు అని ధైర్యాన్ని నింపారు. ఫలితముగా ఏ వార్త కొందరు బలహీన ముసల్మానుల ఆందోళనకు కారణమైనదో అదే వార్త ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోటి నుండి వెలువడిన పదాల వలన వారి ఆనందానికి మరియు పటిష్టతకు కారణంగా నిలిచాయి. నిజానికి చూసుకున్నచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదాలను ఆలోచించి, చింతన చేసి పలుకలేదు. ఒకవైపు వారు (స) మక్కాకు చెందిన సైనికుడి నోటి వెంట వెలువడిన మాటలను విని వెంటనే అనుచరుల ముఖాలను పరిశీలించగా వారిలో ఆందోళన కనిపించడం చూశారు. అటువైపు అనుకోకుండానే హుజూర్ (స) నోటి నుండి ఈ పదాలు జాలువారాయి. ఏ విధముగానైతే ఒక బాణము విల్లు నుండి వేగంగా బయటికి వెళ్ళినట్లుగా హుజూర్ (స) వాక్యముల ప్రభావంతో ముసల్మానుల ఆలోచనల గతియే ఒక్కసారి మారిపోయింది.

మక్కా విజయపు సమయంలో కనబడిన ఉదాహరణ:-

మక్కా విజయ సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు మక్కాకు చెందిన అబూసుఫ్యాన్ మనస్సును సంతృప్తి పర్చడం చాలా ముఖ్యమై ఉండెను. ఈ క్రమంలోనే హుజూర్ (స) వారితో కొన్ని వాగ్దానాలు కూడ చేశారు. ఇస్లామీయ సైన్యం ఎంతో వైభవముగా, తమ పతాకములను ఎగరవేస్తూ మక్కా వైపు ముందుకు సాగినప్పుడు, అబూసుఫ్యాన్ ఒక ఎత్తైన ప్రదేశంలో కూర్చొని ఈ సైన్యపు గంభీరతను, ఉత్తేజంను పరిశీలనగా చూడసాగారు. ఆ సమయంలో వారి ముందు నుండి అన్సార్ లకు చెందిన నాయకులు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ తమ తెగ పతాకమును చేతపట్టుకొని అబూసుఫ్యాన్ వినపడేలా గట్టిగా నేడు మక్కా వారు అవమానించ బడుతారు అని పలికారు. అబూసుఫ్యాన్ మనస్సులో ఈ మాట ముల్లులా గ్రుచ్చుకున్నది. వెంటనే వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సఅద్ ఏమి పలికాడో మీరు విన్నారా?, ఈ రోజు మక్కా వారు అవమానించబడుతారని సఅద్ పలుకుచున్నాడు అని తెల్పినాడు.

హుజూర్ (స) ఇలా తెలిపారు. సఅద్ తప్పు పలికాడు. నేడు మక్కాకు గౌరవం లభించు రోజు. సఅద్ నుండి పతాకమును తీసుకొని అతని కుమారుడికి ఆ పతాకమును అప్పగించారు.

ఇది ఒక నిర్మాణాత్మరహిత వాక్యము. కాని పరిశీలించి చూసినచో ఇందులో మనస్తత్వ శాస్త్రపు ఎన్నో సజీవ సత్యనిదర్శనాలు దాగి ఉన్నాయి. మొదటి విషయమేమనగా, మక్కావారు అవమానించబడడం అనే పదాన్ని చజూూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ప్రవేశించడం వలన మక్కావారు అవమానించబడుతారనే అర్థం వెలువడుతుంది. వాస్తవానికి మక్కావారు జయించబడిన కూడ వారందరు మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము క్రిందికి వస్తున్నందున ఈ చర్య వారి గౌరవానికి సూచనయే అవుతుంది. ఇదియే గాకుండా మక్కా ప్రాంతం ఎంత పవిత్రమైనదనగా దానిని ఎట్టి పరిస్థితులలో కూడ అవమానించబడు వాక్యములతో గుర్తుచేయలేము. మరోవైపు సఅద్ పలికిన పదాల నుండి, ఆ పదాలు పలికిన పద్ధతి వలన ముసల్మానుల మనస్సులో అబూసుఫ్యాన్ గూర్చి చిన్న చూపు కల్గియుండేది. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని మనస్సును సంతోష పెట్టాలని భావించారు కావున, అందుకే హుజూర్ (స) వెంటనే అబూసుఫ్యాన్ యొక్క ఫిర్యాదుపై సఅద్‌ను హెచ్చరించారు. ఆపై ముసల్మానుల ఆలోచనలు తప్పుడు మార్గాల వైపు వెళ్ళకుండా జాగ్రత పడ్డారు. మూడవ విషయమును వారు (స) ఈ విధముగా గుర్తించారు. సఅద్ నోటి నుండి ఆ పదాలు అనుకోకుండా వెలువడ్డాయి. ఉద్దేశపూర్వకముగా వారు ఆ పదాలను పలుకలేదు. ఆపై సఅద్ తమ తెగకు నాయకులు కావున, వారి గౌరవాన్ని కూడ తగ్గించకూడదు అని ఆలోచించి, అతని చేతిలో ఉన్నటువంటి నాయకత్వపు పతాకమును తీసుకొమ్మని ఆదేశించారు. కాని వెంటనే ఆ పతాకమును తీసుకొని అతని కుమారుని చేతికి ఇవ్వమని ఆదేశించారు. తద్వారా సఅద్ మనస్సు కూడ బాధపడకూడదనని ఆలోచించారు. ఇతరులకు కూడ వారిని నిందించు అవకాశంను కల్పించకూడదని భావించారు. కావున ఒక్కసారి ఆలోచించి చూడండి!. నిర్మాణాత్మక రహితముగా హుజూర్ (స) నోటి నుండి వెలువడిన ఈ సంక్షిప్త పదాలు హుజూర్ (స) ఎంత దూరం వరకు ఆలోచించారు అనే విషయాన్ని తెలియజేస్తున్నాయి. ఒకే ఒక సందర్భములో హుజూర్ (స) నుండి వెలువడిని పదాలు నష్టమును కల్గించునట్టి ఎంతో మంది మేథస్సుల గమనాన్నే మార్చివేసి, ఎంతో ప్రయోజనకరమైన ఆలోచనలను కల్గించునట్లుగా మార్గదర్శకం చేశారు.

హునైన్ యుద్ధ సమయంలో కనిపించే ఉదాహరణ:-

హునైన్ యుద్ధం తరువాత యుద్ధ సంపదను పంచిపెట్టు సమయం వచ్చినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చెందిన వారి మనస్సులో ఆనందాన్ని నింపడానికి వారికి ఎక్కువగా కేటాయించారు. ఫలితముగా కొందరు ఉత్సాహవంతులు మరియు తక్కువ అవగాహన కల్గిన అన్సారులకు ఈ విషయమై ఫిర్యాదు కల్గింది. అందుకని వారు రక్తం మా ఖడ్గాల నుండి కారుచున్న బహుమానంను మక్కావారు తీసుకవెళ్ళారు అని అన్నారు. ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా వెంటనే వారు (స) అన్సార్‌లను వేరుగా ఒక చోట సమావేశపరిచారు. ఆపై వారితో నాకు ఈ విషయం తెలిసింది. ప్రజలు మేకలను, గొర్రెలను, ఒంటెలను తీసుకొని వెళ్ళుచుండగా మీరు మాత్రం దేవుని ప్రవక్తను తీసుకొని వెళుటను మీరు ఇష్టపడడం లేదా? అని ప్రశ్నించారు. అన్సార్‌లు ఒక్కసారి అరిచి గగ్గోలు పెట్టారు. ఏడుస్తూ ఏడుస్తూ వారికి ఎక్కిల్లు పట్టాయి. ఆ స్థితిలోనే వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! మాలోని కొందరు మూర్ఖపు నవయువకుల నోటి నుండి ఇలాంటి పదాలు వెలువడి ఉండవచ్చును. మేము దేవుని ప్రవక్తను తోడుగా తీసుకవెళ్ళుచున్నాము. మాకు ఈ ప్రాపంచిక సంపధ పట్ల ఎలాంటి ప్రీతి లేదు. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు: ఓ అన్సార్ వర్గీయులారా! ఇక మీరు నన్ను స్వర్గపు పానియపు తొట్టి వద్దనే కలుసుకోండి.

మనస్తత్వ శాస్త్రము ప్రకారం ఈ ఘటనకు చెందిన మొదటి భాగంను ఇక్కడ వివరముగా తెలుపవలెయును. ఎలాంటి నోట్ వ్రాయవలసిన పని లేదు. కాని వారు (స) పలికిన చివరి పలుకులు కొంత వివరణను కోరుకుంటున్నాయి. ఇది ఒక సాధారణమైన, స్పష్టమైన వాక్యము. కాని మనస్తత్వ శాస్త్ర పట్టికలో సాంచలో నుండి ఎలా బయపడిందో చూడండి. హుజూర్ (స) ఉద్దేశమేమనగా, మీలో కొందరు ప్రాపంచిక సరిసంపదల వైపు మొగ్గుచూపారు. అందుకు ఫలితముగా ఈ ప్రపంచములో మీకు ఈ దేవుని అనుగ్రహం మీ నుండి దూరమవును. ఇది ప్రాపంచిక బహుమానంలో అత్యంత అరుదైన బహుమానం. అనగా అధికారం, సామ్రాజ్యం. కాని మీరు చేసిన త్యాగాలు, మీరు చూపించిన స్వచ్ఛత వృధా అయిపోతుందని భావించకండి. ఇందుకోసం మీరు నన్ను పరలోకంలో స్వర్గపు పానియపు తొట్టి వద్ద కలుసుకోండి. అక్కడ మీరు పరలోక అనుగ్రహాలతో నిండిపోతారు. అల్లాహ్ తాలా మీ కోరికలన్నింటిని పూర్తిచేయును. కాని ఈ ప్రపంచంలో అధికారము, సామ్రాజ్యములతో కూడిన బహుమానంలు ఇక మీకు లభించవు అని తెలిపారు. ఒక విధముగా ఈ చిన్న వాక్యములోనే హుజూర్ (స)

# దైవ ఏకత్వపును గూర్చి హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు.

(మౌలానా మునీర్ అహ్మద్ ఖాదిమ్, నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ జునూబీ హింద్)

దైవ ఏకత్వపు వాస్తవికత, దైవ ఏకత్వపు ఉన్నత స్థాయికి చేరుకొను పరిజ్ఞానం మొట్ట మొదటి సారిగా ఈ ప్రపంచానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తెలిసింది. ప్రపంచం మొదటి సారి ఏకేశ్వరుడి యొక్క "అహద్" (ఒక్కడే) అనే లక్షణంను గూర్చి తెలుసుకున్నది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు తఫ్సీరే సఘీర్‌లో అల్ ఇఖ్లాస్ అధ్యాయమును అనువాదిస్తూ ఈ విధముగా ఒక చిన్న అనుబంధాన్ని వ్రాసారు:

ఖుల్ అనే పదాన్ని చివరి మూడు ఆధ్యాయముల ముందు చేర్చి, దాని ద్వారా మా ఈ సందేశాన్ని ఇతర ప్రజల వరకు కూడ చేరవేయుము అనే సందేశాన్ని సూచన ప్రాయముగా తెలియజేయడమైనది. ఇప్పుడు ఇక వాస్తవిక ధర్మమేమనగా, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని సందేశాన్ని ప్రజల వరకు చేరవేసినప్పుడు ఇతర ప్రజల ఈ ఖుల్ అనే పదాన్ని పఠించినప్పుడు వారు కూడ ఈ సందేశాన్ని ఇతర ప్రజల వరకు చేరవేయడం తప్పనిసరియే అవుతుంది. అందుకే ఖుల్ అనే పదాన్ని ఉచ్చరిస్తూ మీరు మా ఈ బోధనలను కేవలం మీ వరకే పరిమితం చేసుకోకండి, ఇతరుల వరకు కూడ చేరవేయండి. అలా మీ నుండి విన్న వారు కూడ ఇతరుల ముందు ఆయా బోధనలను ప్రస్తవించునట్లు చూడవలెను అనే విషయాన్ని గూర్చి శ్రద్ధ కల్పించడం జరిగింది. అలా ఒకరి నుండి మరొకరికి చేరుతూ ప్రపంచం మొత్తానికి దేవుని సందేశం చేరుతుంది. ఇందుకోసమే మేము దీని అనువాదమును "(మేము అన్ని కాలముల ముసల్మానులను ఆదేశించునదేమనగా) నీవు (ఇతరులకు కూడ) తెలియజేయుము." అని చేశాము.

ఒంటరి వ్యక్తి కొరకు అరబి భాషలో రెండే పదాలు ఉపయోగించ బడుతాయి. అవి వాహిద్ మరియు అహద్ లు. వాహిద్ యొక్క అర్థం ఒకటి. కాని అలా పలుకడం వలన ఇతరుల వైపు కూడ ఆలోచనలు వెళ్ళుతాయి. అనగా పలికేవారు ఈ విధముగా కూడ అర్థం చేసుకోవచ్చును. ఒకటి తరువాత రెండు, రెండు తరువాత మూడు, మూడు తరువాత నాలుగు. మొత్తానికి ఈ పదం ఒకటినే సూచిస్తుంది కాని సంఖ్య పరమైన పరిధిని రద్దు చేయడం లేదు. ఈ పదానికి భిన్నముగా చూసినచో అహద్ యొక్క అర్థమేమనగా, ఒంటరి వాడు. ఒంటరి వాడు తరువాత రొంటరి వాడు అనే అవకాశమే ఉండదు. అందుకే ఈ పదానికి "ఈ ఉనికికి తోడుగా ఇలాంటి ఉనికి గల మరే ఉనికి లేదు అని అర్థం. ఈ ఆధ్యాయములో అల్లాహ్ తాలాను ఒంటరి వాడని పేర్కొనడం జరిగింది. అనగా అతని దైవత్వపు పరిపూర్ణతను గూర్చి తెల్పడం జరిగింది. ఆపై అల్లాహ్ తాలా తన ఉనికి పరంగా ఏకేశ్వరుడని తెల్పడం జరిగింది. ఇలాంటి మరొక ఉనికి ఉన్నాడనే ఆలోచనలు కూడ చేయలేము. అందుకే ఈ ఆధ్యాయములో ఈ పదాన్ని ఉపయోగించి అల్లాహ్ తాలా యొక్క దైవత్వపు పరిపూర్ణతను ప్రకటన పూర్వకముగా బహిర్గతం చేయడమైనది.

అదే విధముగా సమద్ అనే అరబి పదం కూడ ఉచ్చరించబడింది. సమద్ అనగా స్వయంభువు. అనగా ఎవరి సహాయ సహకారముల అవసరం లేనివాడు. అనగా ఎవరి సహాయ సహకారములు లేకుండా కొనసాగుతున్నటు వంటి ఉనికి. కావున ఈ పదం కూడపరిపూర్ణమైన దైవత్వాన్ని బహిర్గతం చేస్తుంది. అంతేగాకుండా ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతీది అతని సహాయ సహకారాలు లేకుండా స్థిరముగా ఉండలేవని కూడ తెల్పడం జరిగింది. కాని అతనికి ప్రపంచ పరికరాల అవశ్యకృతయే లేదు. సమద్ అనే పదానికి ఎల్లప్పుడు స్థిరత్వాన్ని కల్గియుండు ఉనికి అని, అత్యంత ఉన్నత వైభవం గలవాడు అనే అర్థాలు కూడ వచ్చును. ఈ రెండు అర్థాలు కూడ దైవ ఏకత్వపు పరిపూర్ణతకు నిదర్శనాలు. ఉనికిలో ఉన్నవాటిలో ఎల్లప్పుడు ఉండే ఉనికికి ఏదియుకూడ పోటిగా నిలబడలేదు. అత్యున్నత శిఖర స్థాయికి చేరునట్టి ఉనికికి సామానంగా మరేదియును చేరుకోలేదు. కావున అవి కూడ అతడొక్కడే అనే భావానిస్తున్నాయి.

ఈ సూక్తి కూడ సంపూర్ణ దైవ ఏకత్వంనకు నిదర్శనముగా నిలుస్తుంది. ఎందుకనగా ఎవరిని జనించని ఉనికి గొడ్డుబారు ఉనికి అవుతుంది. లేదా ఎలాంటి పరివర్తనం లేని ఒక ప్రత్యేక ఉనికిగా మిగిలి పోతుంది. ఉదా॥ పర్వతాలు, నదులు వంటివి. కాని దేవుని గూర్చి అతడు రఫీఉన్ అని చెప్పుకోవడం జరుగుతుంది. అనగా తన వైభవంలో అందరి కన్న ఉన్నతుడు. కావున పర్వతాలకు, నదులకు అతనితో ఎలాంటి పోలికయే లేదు. అదే విధముగా అతడు ఎవరి ద్వారా జనించబడలేదు అని తెల్పు పదాలు కూడ అతని సంపూర్ణ దైవత్వంనకు నిదర్శనముగా నిలుస్తాయి. ఎందుకనగా ఇతరుల చేత జనించబడని ఉనికి ఒక్క దేవుడి ఉనికి తప్ప మరోక ఉనికి ఈ ప్రపంచంలో మనకు ఎక్కడ కనిపించదు. అది ఆరాధ్యదైవమే అయినను, మరేదైనను.

ముందుగా దైవత్వమును గూర్చి ప్రస్తావించబడింది. ఇప్పుడు దైవత్వపు లక్షణమును గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, లక్షణాలలో పాల్గొనడం అనగా అతని కర్మలను పోలినట్లుగా కర్మలు మానవుడు చేయలేడని భావం కాదు. మానవుడు కూడ బసీర్ మరియు సమీఉ అనబడుతాడు, దేవుడు కూడ బసీర్ మరియు సమీఉ అనబడుతాడు. బాహ్యముగా చూసినచో ఇదొక భాగస్వామ్యంలా మనకు కనిపిస్తుంది. కాని అల్లాహ్ తాలా బసీర్ అయినప్పటికి కన్నులతో చూడడు. అదే విధముగా అల్లాహ్ తాలా సమీఉ అయినప్పటికి చెవులతో వినలేడు. అతడు తన ఉనికి ద్వారా ఎలాంటి అవయవాలు లేకుండానే చూడగలడు, వినగలడు. కావున మానవుడు బసీర్ మరియు సమీఉ అయినప్పటికి దేవుని లక్షణాలలో భాగస్వామి కాలేడు.

ఇవియే గాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు పూర్వం దైవ ఏకత్వం ఒక కాలానికి, ఒక ప్రాంతానికి పరిమితమైపోయింది. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన పవిత్ర దైవవాణిలో అల్లాహ్ తాలాను " రబ్బుల్ ఆలమీన్" అని సంభోదించడమైనది. అనగా సకల లోకాల సంరక్షకుడు అని అర్థం. అందుకనుగునముగా అతని లక్షణాలన్నింటి ప్రతిచాయలకు కాలములు, ప్రాంతముల పరిధుల నుండి స్వతంత్రను కల్పించడం జరిగింది.

దైవ ఏకత్వం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవేశపెట్టిన దైవ ఏకత్వ వైభవము, ఘనతను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఈ విధముగా తెలిపారు.

" గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, స్వచ్ఛమైన దైవ ఏకత్వంను ప్రకటించాలని అల్లాహ్ తాలా మన నుండి ఆశిస్తున్నాడు మరియు దానిని ప్రకటించినచో మనకు మోక్షము ప్రాప్తిస్తుంది. అదేమనగా దేవుడు తన ఉనికిలో అన్ని రకాల భాగస్వామ్యాల నుండి అవి విగ్రహాలే కానివ్వండి, మానవులే కానివ్వండి, సూర్యచంద్రులే కానివ్వండి, లేదా తమ మనస్సే కానివ్వండి, లేదా తమ ఎత్తుగడలు, అతి తెలివి తేటలు కానివ్వండి వాటి అన్నింటి నుండి పరిశుద్ధమైనదని విశ్వసించాలి. అతనికి భిన్నముగా మరెవరిని కూడ సర్వశక్తిమంతుడని, సిరి సంపదలను అనుగ్రహించువాడని విశ్వసించకూడదు. గౌరవాన్ని ఇచ్చేవాడు, అవమానించేవాడు మరొకరని భావించకూడదు. ఇతరులు సహాయ సహకారములు అందిస్తారని ఆలోచించకూడదు. మరొక ముఖ్యవిషయమేమనగా మీ ప్రేమాభిమానాలను కేవలం అతనికే పరిమితం చేయవలెను. తమ ఆరాధనలను అతనికే అంకితం చేయవలెను. తమ నిష్టాపరతలను అతనికే అర్పించవలెను. అతనిపైనే తమ నమ్మకాలను పెంచుకోవాలి. అతనికే భయపడాలి. అదే విధముగా ఈ క్రింది మూడు నిబంధనలను పూర్తి చేయనంత వరకు దైవ ఏకత్వం సంపూర్ణం కాజాలదు. మొదటిది: ఉనికి పరమైన దైవ ఏకత్వం. అనగా అతని ఉనికి ముందు ఇతర అన్ని రకాల ఉనికిలు ప్రాధాన్యతలేనివి, నాశనమైపోవునవి, వాస్తవాన్ని తప్పు ద్రోవ పట్టించునవి అని విశ్వసించవలెను. రెండవది లక్షణాల పరంగా దైవ ఏకత్వం. అనగా సంరక్షణ మరియు ఏకేశ్వరత్వపు లక్షణాలు అల్లాహ్ తాలాకు గాకుండా మరెవరిలో కూడ శాశ్వతముగా ఉండవని, బహిర్గతముగా మనకు కనిపించునట్టి సంరక్షణల రకాలు, అనుగ్రహాల మార్గలు అన్ని అతని హస్తాల ద్వారా కోనసాగింపబడుచున్న వ్యవస్థ అని గట్టి నమ్మకాన్ని కల్గియుండాలి. మూడవది తమ ప్రేమాభిమానలు, సత్యత, స్వచ్ఛతలతో కూడిన దైవ ఏకత్వం: అనగా ప్రేమాభిమానాల వంటి అమితమైన భక్తిభావాలను కేవలం అల్లాహ్ తాలాకు కాకుండా మరెవరికి కూడ పంచకూడదు. మరియు అల్లాహ్‌లోనే లీనమై పోవాలి. " (సిరాజోద్దీన్ ఈసాయికే చార్ సవాలోంకే జవాబ్, రుహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 349).

అదే విధముగా మరల ఇలా తెలిపారు. " ఈ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే మనం నిజమైన దైవ ఏకత్వంను పొందామనే మిషయాన్ని అంగీకరించనిచో దైవానుగ్రహాలను తిరస్కరించిన వారము అనబడుతాము. అదే విధముగా ఈ దైవ ప్రవక్త మరియు వారి దివ్య తేజస్సు ద్వారనే మనకు

సజీవ దైవమును గూర్చిన గుర్తింపులు లభించాయి. అదే విధముగా దేవునితో సంభాషించు, సంబోధించు సువర్ణవకాశాలు మరియు వాటి ద్వార మనం అతని రూపంను దర్శించు భాగ్యము కూడ మనకు ఈ మహోన్నతుడైన దైవ ప్రవక్త ద్వారనే లభించాయి. ఆ ప్రజ్వలమైన మార్గదర్శకుడి కిరణాలు ఎండవలె మనపై పడ్డాయి. వారి ప్రజ్వల కిరణాల ముందు నిలబడి ఉన్నంత వరకే మనం వారి నుండి తేజస్సును పొందగలము." (హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 119).

మరల ఇలా తెలిపారు. "మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యాన్ని అలవర్చుడం కోసం ఒక గొప్ప సంస్కర్తగా నిలిచారు. కనుమరుగైన సత్యాన్ని మరల ప్రపంచములో ప్రతిష్ఠింపజేశారు. ఈ ఘన కార్యనిర్వాహనలో మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సాటిగా మరే ప్రవక్త కూడ నిలవలేరు. ప్రపంచమంతయు అంధాకారంలో ఉండగా వారు అవతరించారు. అలా వారి అవతరణ వలన ఆ అంధాకారమంతయు ప్రకాశవంతమైన వెలుగుగా మారిపోయింది. వారు (స) ఏ జాతిలో అవతరించారో ఆ జాతి వారందరు అన్యారాధనను, అట్టి భావాలన్నింటిని వీడి స్వచ్ఛమైన ఏకేశ్వర ఆరాధనలో లీనం కానంత వరకు ఆ మహనీయ ప్రవక్త మృతి చెందలేదు." (లెక్చర్ సియాల్కొట్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 206).

వాస్తవమేమనగా, ప్రపంచమంతటికి అత్యున్నతమైన బోధనలు నేర్పించినట్టి ప్రవక్తయే ప్రవక్తలందరిలో అత్యంత గొప్ప ప్రవక్త. అనగా ప్రపంచములో ఉన్నటు వంటి అల్లరులు, అలజడులన్నియు ఎవరి హస్తాల ద్వారా సంస్కరించబడ్డాయో, కనుమరగైన, నామరూపాలు లేకుండా పోయినట్టి ఏకేశ్వరత్వమును మరల ఎవరు ఈ భూమండలంపై స్థిరపర్చినారో వారే అత్యంత గొప్ప ప్రవక్త అని అర్థం. " (బరాహీనే అహ్మదియ్య, భాగం 2, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 97, అనుబంధము సంఖ్య 6).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితమంతయు అల్లాహ్ యొక్క ఏకేశ్వరత్వమును మరియు అతని దాసత్వమును స్థిరపర్చుటలోనే గడిచిపోయింది. వారు తమ సృష్టికర్తను ఎంతగా ప్రేమించారనగా, అందుకు ఉదాహరణ ప్రపంచములో మరెక్కడ కనిపించదు. ఈ ప్రేమాభిమానాలకు సాక్ష్యానిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: వవజదక జ్వాల్లాన్ ఫహద (జ్జుహా:8) అనగా అల్లాహ్ తాలా నిన్ను తన ప్రేమలో మునిగి ఉండడాన్ని చూసి, నీకు మార్గదర్శకం చేశాడు. హద్దులు మీరిన దైవారాధనల వలన మరియు దైవాభిమానం వలన వారిపై హిరా అనే గుహలో దైవవాణి అవతరించినది. వారి మొదటి దైవవాణి ద్వారనే ఏకేశ్వరత్వపు ప్రాథమిక సందేశాన్ని ఇవ్వడం జరిగింది. అనగా ఇఖ్రఅ బిస్మి రబ్బికల్లజి ఖలఖ (అలఖ్: 2) అనగా నిన్ను సృష్టించిన సృష్టికర్త పేరుతో చదవడంను ప్రారంభించుము. కావున వారు (స) తమ జీవితమంతయు ఈ సందేశాన్నే చదువుతూ, ఇతరులతో చదివిస్తూ ఉన్నారు. అదే విధముగా అనుక్షణం తమను సృష్టించిన సృష్టికర్తను స్మరించుటలోనే లీనమై ఉండేవారు. చివరికి శత్రువులు కూడ అషిఖ ముహమ్మదన్ రబ్బహు అనగా ముహమ్మద్ తన దేవుని ప్రేమలో లీనమైపోయాడని సాక్ష్యనిచ్చారు. వారు ఎల్లప్పుడు దేవుని ప్రేమను పొందుటకు దుఆలు చేసేవారు. ఈ క్రమంలోనే వారు అధికముగా ఈ దుఆను చేసేవారు. అల్లాహుమ్మ ఇన్ని అస్అలుక హుబ్బక వ హుబ్బ మన్ యుహిబ్బుక వల్ అమల అల్లజి యుబల్లిఘుని హుబ్బక అనగా ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ అభిమానంను యాచిస్తున్నాను. అదే విధముగా నిన్ను అభిమానించేవారి అభిమానాన్ని కూడ యాచిస్తున్నాను. నేను నీ అభిమానంను పొందుటకు ఆచరించవలసిన ఆచరణను కూడ యాచిస్తున్నాను.

ఇస్లామీయ బోధనల మొదటి భాగమే ఏకేశ్వరత్వమును స్థాపించడం. దాని పునాది లా ఇలాహ ఇల్లల్లాహుపైనే ఉన్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఏకేశ్వర వాక్కుపై ఎంతటి ప్రేమాభిమానాలు ఉండేవనగా, ఈ విషయాన్ని వారు ఈ విధముగా తెలిపారు. ఎవరైతే స్వచ్ఛమైన మనస్సుతో ఈ కలిమను చదువుతారో వారి కొరకు అల్లాహ్ సంతోషాన్ని మరియు అతని స్వర్గపు ద్వారములు తెరువబడుటకు ఆ కలిమా దొహద పడుతుంది. అదే విధముగా మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు. అఫ్జలు జ్జికరు లా ఇలాహా ఇల్లల్లాహు అనగా దేవున్ని స్మరించుకొనుటకు ఉత్తమమైన విధానం ఏకేశ్వరత్వపు కలిమాను పటించడం. ఏదేని ఇబ్బంది ఎదురైనప్పుడు వారు గట్టిగా లా ఇలాహ ఇల్లల్లాహుల్ అజీముల్ హలీమ్ అని పఠించేవారు. అనగా అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదు. అతడే వైభవోపేతుడు, అతడే మహోన్నతుడు. ఈ ఏకశ్వరత్వపు కలిమా స్థాపన కొరకు వారు (స) అన్ని రకాల బాధలను, ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆపై ఏకేశ్వరత్వపు కలిమా కొరకు ప్రాణాలు అర్పించుటకు కూడ అనుచరులతో కూడిన ఒక సమాజాన్ని ఏర్పాటు చేశారు. వారు ఆ కలిమా కోసం ఒక పటిష్టమైన పర్వతము వలే ఎదురు నిలిచారు. వారు (స) తమ సమాజానికి " మీరు ఒక రోజులో తక్కువలో తక్కువగా 100 సార్లు ఈ ఏకేశ్వరత్వపు కలిమాను పఠించండి" అని తెలిపారు. ఆ కలిమా పదాలు ఈ విధముగా ఉన్నాయి: లా ఇలాహ ఇల్లల్లాహు వహదహు లా షరీకలహు లహుల్ ముల్కు వలహు ల్ హమ్దు వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్.

ఇస్లామ్ యొక్క ఏకత్వపు నిబంధనల మహా ఆంతర్యమేమనగా, దాని ఫలితముగా ప్రపంచములో ఉన్నటు వంటి మానవులందరు ఒకే దండలో ఒదిగింపబడుతారు. ఆపై పరస్పరం సోదరులుగా మారిపోతుంటారు. అలా ప్రాణులందరు దేవుని దాసులుగా మారి ఐక్యమత్యం, ఏకాభిప్రాయంలో కలిసిపోవడమే గాకుండా అందరి ఉద్దేశము, లక్ష్యము ఒక్కటిగానే మారిపోతుంది. కావున ఈ ఏకేశ్వరత్వపు కలిమా ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఒకే ఒక ప్లాట్ఫారంపై ఏకం చేయవచ్చును. మరోవైపు చూసినచో అనేక మందిని దేవుళుళ్గా కొలిచేవారు ఎన్నడు ఏకం కాలేరు. ఈ కారణం చేతనే ఈ ఏకేశ్వరత్వమును చాటునట్టి కలిమా కోసం దైవ ప్రవక్త (స) మరియు దైవ ప్రవక్త (స) అనుచరులు తమ ప్రాణాలను, ధనమును, సంతానమును, జన్మస్థలాలను వీడడంతోపాటు అనేక రకాల త్యాగాలు చేశారు. తమ కంటే ఎన్నో రెట్లు అధికముగా ఉన్నటు వంటి శత్రువులతో కూడ విరోచితముగా పోరాటం చేశారు. ఆపై వీరమరణంను పొందారు.

దైవ ప్రవక్త ఏకేశ్వరత్వపు కలిమాను ఎంతగా ప్రేమించేవారనగా, ఒకవేళ ఎవరైన ప్రాణ శత్రువు కూడ కలిమాను పఠించినచో అతడిని క్షమించినట్లు ప్రకటన చేసేవారు. ఒకవేళ ఏ అనుచరుడైన కలిమాను పఠించు శత్రువును హతమార్చినచో వారిపట్ల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాలా కోపాన్ని ప్రదర్శించేవారు. ఈ క్రమంలోనే ఒకసారి హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజిను ఒక యుద్ధంలో ఒక శత్రువు కలిమాను పఠించిన కూడ హతమార్చినారు. ఆపై ఆ విషయాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వినిపించారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉసామ బిన్ జైద్పై చాలా కోపాన్ని ప్రదర్శించారు. అందుకు ఉసామా రజి ఓ దైవ ప్రవక్త ! అతడు ఖడ్గమును చూసి మృత్యు భయంతో కలిమాను పఠించాడు అని విన్నవించుకున్నారు. అప్పుడు దైవ ప్రవక్త (స) అతడు నిజముగా ఖడ్గమును చూసి మృత్యు భయంతోనే కలిమాను పఠించాడా? లేదా? అని నీవు అతని హృదయాన్ని చీల్చి చూశావా? అని ప్రశ్నించారు.

ఏకేశ్వరత్వపు కలిమా పట్ల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంతటి పౌరుషం ఉండేదనగా, ఉహద్ యుద్ధ సమయంలో ఒకసారి ముసల్మానులకు తాత్కాలిక ఓటమి లభించినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానులు ఒక పర్వతపు అంచున ఎంతో గోప్యముగా ఎవరికి కనబడకుండా కూర్చున్నారు. ఆ సమయంలో మక్కాకు చెందిన అవిశ్వాసులు తాము ముసల్మానులకు చెందిన పెద్ద పెద్ద నాయకులను హతమార్చినట్లుగా భావించుకున్నారు. ఆ భావనతోనే వారు గట్టిగా మీలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉన్నారా? అని ప్రశ్నించారు. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మౌనంగా ఉండమని అనుచరులకు సూచించారు. ఆ తరువాత అవిశ్వాసులు మరల మీలో అబూబకర్ ఉన్నారా? అని గట్టిగా ప్రశ్నించారు. అప్పుడు కూడ దైవ ప్రవక్త (స) మౌనంగా ఉండమని అనుచరులకు సూచించారు. ఆ తరువాత మరల వారు మీలో ఉమర్ ఉన్నారా?, ఉస్మాన్ ఉన్నారా? అని గట్టిగా ప్రశ్నించారు. అప్పుడు కూడ ముసల్మానులు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మౌనంగానే ఉండిపోయారు. అందుకు అవిశ్వాసులు బహుశా వీరందరు మృతి చెందారని భావించి "ఊలు హుబుల్" అనగా హుబుల్ విగ్రహానికి జై అని గట్టిగా నినాదించారు. అన్యారాధనతో నిండి ఉన్న ఆ నినాదంను వినగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవ ఏకత్వ పౌరుషం ఉవ్వేత్తున ఎగిసి పడింది. ఫలితముగా దైవ ప్రవక్త (స) అట్టి అన్యారాధన నినాదంను ఏ మాత్రం భరించలేదు. అందుకు దైవ ప్రవక్త (స) స్వయముగా ముసల్మానులను మీరు ఎందుకు సమాధానం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అప్పుడు అనుచరులు ఓ దైవ ప్రవక్త! మేము ఏమని సమాధానం ఇవ్వాలి అని విన్నవించుకున్నారు. అందుకు దైవ ప్రవక్త (స)

అల్లాహు అఅలా వ అజల్ అనగా అల్లాహ్ వైభవం గొప్పది, ఉన్నతమైనది అని నినాదించండి అని సమాధానం ఇచ్చారు.

బదర్ యుద్ధ సమయంలో ఒక అన్యారాధుడు ఒకవేళ మీరు నాకు మీకు లభించునట్టి యుద్ధ సంపదలో నుండి నాకు కొంత ధనమును ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నచో నేను మీకు తోడుగా వచ్చి యుద్ధం చేయుదును అని విన్నవించుకున్నాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఇస్లాంను స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నావా? అని ప్రశ్నించారు. అందుకు ఆ అన్యారాధుడు తాను ఇస్లాం స్వీకరించుటకు సిద్ధముగా లేనని సమాధానం ఇచ్చాడు. అందుకు దైవ ప్రవక్త (స) నేను ఏ అన్యారాధుడి సహాయంను తీసుకోను అని సమాధానం ఇచ్చారు.

దైవ ఏకత్వ వైభవమును బహిర్గతం చేయునట్టి మరియు దైవ ఏకత్వపు నినాదంను ఎంతో గొప్పగా నినాదించు దృశ్యాలను మక్కా విజయ సందర్భములో ప్రపంచం వీక్షించినది. ఆ విజయ దరహాసంలో అల్లాహ్ వైభవాన్ని, గొప్పదనాన్ని చాటిచెప్పడం కోసం దైవ ప్రవక్త (స) తమ తలను ఒంటె మెడ వరకు వంచినారు. మరోవైపు దైవ ప్రవక్త (స) జాఅల్ హఖ్ఖు వ జహఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కాన జహూఖా ను నినాదిస్తూ మక్కా నగరంలోకి ప్రవేశించారు.

దైవ ఏకత్వపు ఈ అభిమానంనే దైవ ప్రవక్త (స) తమ అనుచరులలో కూడ పుట్టించారు. ఈ క్రమంలోనే ఖుబా మస్జిద్‌లో ఇమామత్ బాధ్యతలు చేయించునట్టి ఒక అన్సారీ అనుచరుడిని గూర్చి ఈ విధముగా ఒక కథనము గలదు. ఆ అనుచరుడు గట్టిగా చదువించు ప్రతి నమాజ్‌లో ఇఖ్లాస్ అధ్యాయమును అనగా ఖుల్ హువ అల్లాహు అహద్‌ను పఠించేవారు. ఈ విషయాన్ని ఇతర అనుచరులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. అందుకు ఆ అనుచరుడు ఓ దైవ ప్రవక్తా! ఈ అధ్యాయము దైవ ఏకత్వమును చాటిచెప్పుచున్నది. అందుకే నేను ఈ అధ్యాయమును చాలా ఇష్టపడుచున్నాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు దైవ ప్రవక్త (స) ఇలా తెలిపారు. ఈ అధ్యాయము పట్ల నీకు ఉన్నటు వంటి ఈ అభిమానం నీవు స్వర్గంలో ప్రవేశించుటకు దారిగా మారి నీకు సహకరించును.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితమంతయు అల్లాహ్ వైభవమును, ఏకేశ్వరత్వమును గూర్చిన బోధనలు బోధించారు. వారు మృతి చెందు సమయంలో కూడ వారి శుభప్రదమైన నోటి ద్వారా లఅనల్లాహుల్ యహూద వన్నసార త్తఖజూ ఖుబూర అన్బియాఇహిం మస్‌జిదన్ (బుఖారి) అనగా అల్లాహ్ తాలా యూదులను, క్రైస్తవులను శపించుగాకా! వారు తమ ప్రవక్తల సమాధులను మోకరిల్లు స్థావరాలుగా మార్చినారు అని పలికినారు.

ఆపై తమను గూర్చి ఈవిధముగా దుఆ చేశారు.

అల్లాహుమ్మ లా తజ్‌అల్ ఖబ్‌రీ వసనన్ యుఅబదు అనగా ఓ అల్లాహ్ నా సమాధిని విగ్రహారాధన స్థావరముగా మార్చకుము అని దుఆ చేశారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎంతో స్వచ్ఛతతో అనుసరించినందున లభించిన దైవాభిమానంను గూర్చి తెల్పుచూ ఇలా పేర్కొన్నారు.

నా స్వీయ అనుభవమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛమైన మనస్సుతో అనుసరించి, అభిమానించినచో అట్టి మానవున్ని ఆ అనుసరణ, ఆ అభిమానం దేవుని ప్రియ నేస్తంగా మారుస్తుంది. అదే విధముగా అతని మనస్సులో కూడ దైవాభిమానపు ఒక ఉత్సాహంను పుట్టిస్తుంది. అప్పుడు ఆ మానవుడు తన కోరికలన్నింటిని తన మనస్సులో నుండి తొలిగించుకొని దేవుని ఆస్థానంలో మోకరిల్లును. ఆ క్షణం నుండి అతని ఆకాంక్ష, అభిమానం అన్నియు కేవలం దేవునికే అంకితమైపోతాయి. ఆ తరువాత దైవాభిమానపు ఒక ప్రత్యేక తేజస్సు అతనిపై పడుతుంది. అలా అతనికి దైవాకాంక్ష మరియు దైవాభిమానపు శక్తి సామర్థ్యములను పూర్తి స్థాయిలో అందించి అతనిని పటిష్టపర్చి ఆయా భావాలతోనే అతనిని తన వైపు ఆకర్షించుకుంటుంది. అప్పుడు అతడు తన మనోభావాలపై ఆధిక్యతను చాటుకోగలడు. ఆ తరువాత అతనికి సహాయ సహకారములు అందించుటకు అన్ని కోణాల నుండి దేవుడు తన అద్భుతాలను, మహత్యములను సంకేతాల రూపంలో బహిర్గతపర్చును. (హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 67).

దైవ ఏకత్వమును గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు బోధించిన మహాద్భుతమైన బోధనలను మనస్పూర్తిగా ఆచరించు భాగ్యమును అల్లాహ్ తాలా మనందరికి అందించుగాకా!. ఆమీన్.

(12వ పేజి తరువాత)

అన్సార్‌ల మనస్సులో ఒక పాఠాన్ని బోధించారు. అదేమనగా ఒకవేళ సమాజ పరంగా పటిష్టతను కోరుకున్నచో, అభివృద్ధి చెందాలని చూసుకున్నచో మీరు మీ బలహీన మిత్రులను కూడ తమ వెంట జాగ్రత తీసుకొని ముందుకు వెళ్ళండి. లేనిచో ఒకరు చేసిన తప్పుకు మిగిలిన వారందరు బలికావలసి వస్తుందని తెలిపారు. అదే విధముగా ఈ వాక్యములోనే మరొక విషయాన్ని తెలియపరిచారు. అదేమనగా మీరు నా సాన్నిహిత్యంలో ఉంటూనే ప్రాపంచిక అనుగ్రహాలను ఆశించారు. కావున ఇక మీరు ఈ ప్రాపంచిక అనుగ్రహాల నుండి దూరం చేయబడుతారు అని కూడ తెలియపరిచారు. ఆలోచనల ఈ పరంపరతో పాటు వెంటనే ఈ ఆలోచనలు కూడ పరుగెడుతాయి. అవేమనగా, అన్సార్‌ల వర్గం దేవుని అనుగ్రహాల నుండి దూరం చేయబడుతుంది కావున హుజూర్ (స) వెంటనే వారి తప్పిదాన్ని ఈ విధముగా సరిచేశారు. అనగా లేదు లేదు మీరు బాధపడకండి. పరలోకములో దేవుని అనుగ్రహాలకు మీరు అర్హులు అవుతారు అని తెలిపారు. ఎందుకనగా అసలైన జీవితం పరలోకానికి చెందినదే కావున, ఒకవేళ పరలోక అనుగ్రహాలు లభించినచో ఈ ప్రాపంచిక అనుగ్రహాలు కొద్ది మేరకు లభించకున్న బాధ పడవలసిన అవసరం లేదు. హుజూర్ (స) ఈ వాక్యములో తెలియునట్టి మరో ఆసక్తికరమైన విషయమేమనగా, హుజూర్ (స) ఆ సందర్భములో అన్సార్‌లను హెచ్చరిస్తున్నారు. కాని వారు (స) అనుగ్రహాల విషయాన్ని మాత్రం చాలా స్పష్టమైన, వివరణాత్మకమైన పదాలలో తెలియజేశారు. కాని శిక్ష మరియు అనుగ్రహాల నుండి దూరముగా ఉండు విషయమును మాత్రం పదాలలో తెలియపర్చలేదు. మధ్యస్థపదాలను ఉపయోగించారు. అనగా ఇక మీకు ఈ ప్రాపంచిక అధికారము బహుమాన రూపంలో మీకు లభించదు అని తెలియపర్చలేదు. కేవలం మంచిది, ఇక మీరు పరలోకంలో నన్ను కలుసుకోండి అని మాత్రమే తెలిపి మౌనంగా ఉండిపోయారు. ఇది ఒక ఆందోళనకర సందర్భము కావున అందుకే వారు (స) పరలోకములో మీకు దేవుని అనుగ్రహాలు చాలా అధికముగా లభిస్తాయని వివరణాత్మకముగా తెలుపలేదు. కేవలం మీరు నన్ను స్వర్గపు పానియపు తొట్టి వద్ద కలుసుకొమ్మని తెల్పుచూ చాలించారు. అనగా ఆ తొట్టి వద్దకు మీరు రండి. అక్కడ నేను ఉంటాను. మీకు అన్ని రకాల అనుగ్రహాలు, అన్ని రకాల ప్రత్యేకతలు చాలా అధిక స్థాయిలో లభించును. దీనిలోని భావమేమనగా, ప్రపంచములో దూరం చేయబడిన అనుగ్రహాలకు బదులుగా పరలోకంలో మీకు చాలా అధికముగా అనుగ్రహాలు లభించును. ఇవి ఎడారి అరబ్‌దేశానికి చెందిన ఆ నిరక్ష్యరాస్య దైవ ప్రవక్త (స) వాక్యములు. బాహ్యా విజ్ఞాన పరంగా అంతిమ దినము వరకు కూడ అణిముత్యములుగా నిలుచును.

మరొక సందర్భములో ప్రదర్శించిన ఉదాహరణ:-

యజిద్ ఎత్తుగడల వలన ముసల్మానులకు ఒక యుద్ధంలో చాలా ఇబ్బందులు ఎదురైనాయి. అనేక మంది అనుచరులు యుద్ధ మైదానంను వీడి పారిపోయారు. తరువాత ఈ అనుచరులు సిగ్గు వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు రాలేకపోయారు. వారు మస్జిద్‌లో ఒక మూలకు చికటిలో తమ ముఖాన్ని దాచుకుంటూ కూర్చొని ఉండడాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూసి, మీరు ఎవరు ? అని ప్రశ్నించారు. అందుకు వారు సిగ్గుతో ఏమిచేయాలో తోచక చివరికి రోదిస్తూ యా రసూలల్లాహి నహ్‌నూల్ ఫర్రారూన్ అనగా ఓ రసూలుల్లాహ్! మేము పారిపోయిన వారము అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ (స) నిర్మాణాత్మక రహితముగా బల్ అన్‌తుముల్ అక్కారూన్ అనగా కాదు కాదు మీరు పారిపోవు వారు కాదు, మీరు మరల దాఢి చేయుటకు సిద్ధముగా ఉన్నవారు అని ధైర్యాన్నిచ్చారు. అల్లాహ్ అల్లాహ్ ఎంత గొప్ప వైభవం. యుద్ధ మైదానం నుండి పారిపోయిన సైనికులు సిగ్గుతో తల దాచుకున్నారు. ఆపై ఓ రసూలుల్లాహ్! మేము మీకు ఎలా మా ముఖమును చూపగలము, మేము యుద్ధ మైదానంలో పారిపోయి వచ్చాము అని విన్నవించుకుంటారు. కాని హుజూర్ (స) మాత్రం వారు ఆధైర్యపడుచున్నారని గ్రహించి, వెంటనే మీరు పారిపోవు వారు కాదు, మీరు మరల దాఢి చేయుటకు సిద్ధముగా ఉన్న వారు, నాతో కలసి మరల మీరు యుద్ధంలో పాల్గొంటారు అని వెంటనే సమాధానం ఇచ్చి వారిలో మనస్థైర్యాన్ని నింపారు. ఆ ఒక్క వాక్యముతో అధైర్యపడుచున్న సైనికుల మనస్థైర్యాన్ని ఎంత ఉన్నత స్థానానికి చేర్చినారో చూడండి. (మజామీనే బషీర్, పుట 159-165).

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమితమైన క్షమాగుణం.

( మన్సూర్ అహ్మద్ మస్రూర్)

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు:

ఖుజిల్ అఫ్‌వ వఅమూర్ బిల్ మఅరుఫి వ అరిజ్ అనిల్ జాహిలీన్ (ఆరాఫ్:200).

అనువాదం: (ఏ ప్రవక్తా! ఎల్లప్పుడు) క్షమాగుణంతో వ్యవహ రించుము. స్వాభావానికి అనుగుణమైన విషయాలను ఆచరించమని ఆదేశించుము. మూర్ఖుల నుండి దూరముగా ఉండుము.

వైభవోపేతుడైన అల్లాహ్ యొక్క ఈ మరియు ఇలాంటి ఇతర అనేక ఆదేశాలను అనుసరించి మన ప్రియతమ నాయకులు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అసాధారణమైన క్షమా మరియు మన్నింపు గుణాల ఉదాహరణలను నెలకొలిపారు. ప్రవక్త చరిత్రలో కూడ ఇలాంటి ఉదాహరణలను అన్వేషించిన కూడ మనకు ఎక్కడ కనిపించవు. ఇంతటి మహోధ్భుతమైన క్షమా మరియు మన్నింపుల ఉదాహరణలు ఈ విశ్వపు పుటలలో లిఖించబడుతాయాని అదే విధముగా ఒకరు క్షమించు మరియు మన్నింపు విషయంలో ఇంతటి ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఒక సాధారణ మానవుని ఊహకే అందలేదు. చిన్న చిన్న దౌర్జన్యలు చేయు వారిని క్షమించడం కాదు, ఆ మహనీయ ప్రవక్త పేరుగాంచిన హంతకులను, దుష్ట, దుర్మార్గాలలో హద్దులు మీరిన వారిని కూడ క్షమించివేశారు. మన ప్రియతమ నాయకులు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి అసాధారణమైన క్షమా మరియు మన్నింపుల కొన్ని ఘటనలను ఇక్కడ పేర్కొంటున్నాను.

అవిశ్వాసులైన ఖురైష్‌లు మరియు ముసల్మానుల మధ్య జరిగిన ఒక గొప్ప యుద్ధమే బదర్ యుద్ధం. ఈ యుద్ధంలోనే అవిశ్వాసుల పునాధులు కదిలిపోయాయి. అనగా వారి గొప్ప గొప్ప నాయకులు ఈ యుద్ధంలోనే మృతి చెందారు. అంతేగాకా అవిశ్వాసులకు చెందిన 70 మంది ఖైధీలుగా పట్టుబడ్డారు. అట్టి ప్రాణ హంతకులు, రక్త పిపాసులతో కూడ ఆ మహనీయ ప్రవక్త క్షమా మరియు మన్నింపు గుణాలతో వ్యవహరిచిన విధానం ఎతో అమోఘం, అద్భుతం. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహ్ అన్‌హు గారు ఇలా తెల్పినారు.

పట్టుబడిన ఖైదీలలో ఖురైష్‌ల నాయకులలో ఒకరైన సొహైల్ బిన్ అమర్ కూడ ఉన్నాడు. అతడు ఎంతో స్పష్టముగా, అనర్గాళముగా ప్రసంగాలు చేస్తుంటాడు. ప్రత్యేకించి మహనీయ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా ప్రసంగాలు చేసేవాడు. అతడు బదర్ యుద్ధంలో పట్టుబడినప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నారు: ఓ రసూలుల్లాహ్! సొహైల్ బిన్ అమర్ యొక్క ముందు దంతాలను తీసివేయించండి. ఫలితముగా అతడు మీకు వ్యతిరేకముగా దుష్ప్రచారము చేయలేడు. కాని ఆ మహనీయ ప్రవక్త అట్టి సలహా పట్ల చాలా అయిష్టతను చూపుతూ "ఉమర్ నీకు ఏమి తెలుసు?. బహుశా అల్లాహ్ తాలా రాబోవు రోజులలో అందరు ప్రశంసించు స్థానమునకు ఇతడిని చేర్చవచ్చును కదా!" అని నచ్చజెప్పారు. తరువాత కాలంలో అదే జరిగింది. మక్కా విజయం తరువాత సొహైల్ ఇస్లాంను స్వీకరించాడు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో తడబడుచున్న అనేక మంది బలహీన ముసల్మానులను స్థిరపర్చుటకై మనస్సును కదింలిచు విధముగా ప్రసంగాలు చేశారు. ఫలితముగా అనేక మంది బలహీన ముసల్మానులు స్థిరత్వమును పట్టుకున్నారు. ఈ సొహైల్‌ను గూర్చియే ఒక కథనము ఇలా గలదు. హజ్రత్ఉమర్‌రజి ఖిలాఫత్ కాలంలో ఒకసారి వీరు మరియు అబూసుఫ్యాన్ మరియు మక్కా విజయం తరువాత ఇస్లాంను స్వీకరించిన మరికొందరు నాయకులు హజ్రత్ ఉమర్ రజిను కలుసుకోవడానికి వెళ్ళారు. దైవికముగా ఆ సమయంలోనే హజ్రత్ బిలాల్ రజి, హజ్రత్ అమ్మార్ రజి, హజ్రత్ సుహైబ్ రజిలు కూడ హజ్రత్ ఉమర్ రజిను కలవడానికి వచ్చారు. ఈ ముగ్గురు అనుచరులు గతంలో బానిసలుగా, పేదవారిగా జీవనం కొనసాగించిన వారు. కాని ఆరంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించిన ఘనత వీరికి గలదు. హజ్రత్ ఉమర్ రజికు వీరి ఆగమనంను గూర్చి తెలియగానే వారు ముందుగా వీరినే కలవడానికి లోనికి అనుమతినిచ్చారు. అప్పటి వరకు ఏదో ఒక మూలన మూర్ఖత్వపు ఆనవాళ్ళు మిగిలినయున్న అబూసుఫ్యాన్‌కు ఈ దృశ్యాన్ని చూడగానే ఒళ్ళు మండుకొచ్చింది. అందుకని ఈ క్రమంలో వారు " ఈ అవమానమును కూడ చూడవలసి వచ్చింది. మనం ఇక్కడ వేచి ఉన్నాము, కాని ఆ బానిసలకు మాత్రము వెంటనే కలుసుకోవడానికి అనుమతి లభించినది " అని నోరు జారినారు. వెంటనే సొహైల్ అతనికి సమాధానంను ఇస్తూ ఇలా అన్నారు. " ఇది ఎవరి తప్పు?. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మన అందరిని అల్లాహ్ వైపు ఆహ్వానించారు. కాని వారు వెంటనే ఆహ్వానమును స్వీకరించారు. మనం మాత్రమే ఆలస్యము చేశాము. అలాంటప్పుడు వారికి ప్రాధాన్యత ఇవ్వాలా? వద్దా?". (సీరత్ ఖాతమున్న బియ్యీన్ రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహ్ అన్‌హు పుట 369, ప్రచురణ ఖాదియాన్ 2004).

అదే విధముగా ఉమైర్ బిన్ వహబ్. ఇతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు మక్కా నుండి మదీనాకు వచ్చాడు. కాని ఆ మహనీయ ప్రవక్త అతని పట్ల వ్యవహరించిన ఉత్తమ విధానంను మరియు క్షమించిన విషయంను గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజిగారు ఇలా పేర్కొన్నారు.

బదర్ యుద్ధం ముగిసిన కొన్ని రోజుల తరువాత ఖురైష్‌లలో చాలా ప్రభావం ఉన్నటు వంటి ఉమైర్ బిన్ వహబ్ మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్య బిన్ ఖలఫ్‌లు కాబా ప్రాంగణంలో కూర్చొని బదర్ యుద్ధంలో మృతి చెందిన మృతులపట్ల శోకంను వ్యక్తపరుస్తున్నారు. ఒక్కసారిగా సఫ్వాన్ ఉమైర్‌ను ఉద్ధేశిస్తూ " ఇక జీవించాలనే ఆశయే చచ్చిపోయింది" అని అన్నాడు. అందుకు ఉమైర్ అతని కోరికను అరత్రం చేసుకొని " నేను నా ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉన్నాను. కాని పిల్లలు మరియు నేను చేసిన అప్పు నన్ను అడ్డుకుంటుంది. లేనిచో మదీనా చేరుకొని అవకాశం రాగానే వెంటనే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చేవాడిని. పైగా నేను మదీనాకు వెళ్ళడానికి ఒక కారణం కూడ ఉన్నది. అదేమనగా నా కుమారుడు ముసల్మానుల చేతిలో బంధిగా ఉన్నాడు" అని సమాధానం ఇచ్చాడు. అందుకు సఫ్వాన్ " నీ పిల్లలను, నీ అప్పును నేనఖు చూసుకుంటాను. కాని నీవు తప్పకుండా అక్కడి చేరుకొని ముందు ఈ పనిని పూర్తి చేసి రమ్ము" అని సలహా ఇచ్చాడు. మొత్తానికి సంకల్పించుకోవడం జరిగింది. ఆపై సఫ్వాన్ నుండి విడిపోయి ఉమైర్ తన ఇంటికి చేరుకున్నాడు. ఆపై ఒక ఖడ్గాన్ని విషయంలో ముంచి మక్కా నుండి బయలు దేరినాడు. అతడు మదీనాకు చేరుకోగానే అతనిని గమనించిన హజ్రత్ ఉమర్ రజి ఇలాంటి పన్నాగాలలో చాలా అనుభవం కల్గియున్నందున అతని విషయంలో సంకోచించసాగాడు. వెంటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఉమైర్ మదీనాకు వచ్చాడు, కాని అతని వ్యవహారం చూసినచో సదుద్ధేశంతో వచ్చినట్లుగా లేదనిపిస్తుందని విన్నవించుకున్నారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "అతనిని తమ ముందు ప్రవేశపెట్టము" అని ఆదేశించారు. హజ్రత్ ఉమర్ రజి అతనిని తీసుక రావడానికి వెళ్ళాడు. కాని వెళ్ళుతూ వెళ్ళుతూ నేను ఉమైర్‌ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకొని వెళ్ళుచున్నాను. కాని అతని



వ్యవహారం కొంచం అనుమానముగా ఉన్నది, కావున మీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్ట ప్రక్కల కూర్చొని జాగరుకలై ఉండమని కొంత మంది అనుచరులకు చెప్పినారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి ఉమైర్‌ను తీసుకవచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రవేశపెట్టారు. అప్పుడు దైవ ప్రవక్త (స) అతనిని తమ ప్రక్కన కూర్చొబెట్టుకొని " ఉమైర్ ఏ పని మీద వచ్చావు?" అని అడిగారు. అందుకు ఉమైర్ " నా కుమారుడు నీ వద్ద బంధీగా ఉన్నాడు, అతనిని విడిపించుకొనుటకు వచ్చాను" అని సమాధానం ఇచ్చాడు. అందుకు దైవ ప్రవక్త (స) " అలాగైనచో మరి నీ వెంట ఆ ఖడ్గము ఎందుకు తెచ్చుకున్నావు?" అని మరల అడిగారు. అందుకు ఉమైర్ " మీరు ఈ ఖడ్గాన్ని గూరించి ఎందుకు అడుగుచున్నారు?, బదర్ యుద్ధంలో ఈ ఖడ్గాలు ఏమైన పనిచేశాయా?" అని సమాధానం ఇచ్చాడు. అందుకు దైవ ప్రవక్త (స) " అవన్నియు వదిలివేయుము. నీవు ఏ పని మీద వచ్చావో సరిగా చెప్పుము?" అని మరల అడిగారు. అందుకు అతడు " నేను ముందుగానే చెప్పాను కదా. నా కుమారుడిని విడిపించుకొని పోవడానికి వచ్చాను" అని సమధానం ఇచ్చాడు. అందుకు దైవ ప్రవక్త (స) " మంచిది, నీవు సఫ్వాన్‌తో కలిసి కాబా ప్రాగంణములో ఎలాంటి పన్నాగమును రచించనేలేదా?" అడిగారు. అప్పుడు ఉమైర్ కొద్దిసేపు తడబడి పోయాడు. కాని వెంటనే తనను తాను సర్ధిచేసుకొని "లేదు, లేదు నేను ఎలాంటి పన్నాగమును రచించలేదు." అని సమాధానం ఇచ్చాడు. అందుకు దైవ ప్రవక్త (స) "నీవు నన్ను హతమార్చాలని వ్యూహాన్ని రచించుకోలేదా?, కాని గుర్తుంచుకొనుము. అల్లాహ్  నిన్ను నా వరకు చేరనియ్యడు." అని హెచ్చరించారు. అప్పుడు ఉమైర్ తీవ్ర ఆలోచనలో పడిపోయాడు. ఆపై ఇలా అన్నాడు "మీరు (స) నిజమే పలికారు. మేము ఇద్దరం కలిసి మిమ్మలను హతమార్చాలని పన్నాగమును రచించాము. కాని దేవుడు మీ వెంట ఉన్నాడని అర్థమైపోయింది. అతడే మీకు మా పన్నాగములను గూర్చి తెలిపినాడు. వాస్తవానికి నేను సఫ్వాన్ ఇద్దరం కలసి మాట్లాడుకుంటున్న సమయంలో మా చుట్టు ప్రక్కల మూడవ వ్యక్తియే లేడు. బహుశా నేను విశ్వసించడం కోసమే ఈ విధముగా ఒక ఏర్పాటును చేశాడు అని భావిస్తున్నాను. కావున నేను మనస్ఫూర్తిగా మిమ్మలను విశ్వసించుతున్నాను" అని సమాధానం ఇచ్చాడు. ఉమైర్ ఇస్లాంను స్వీకరించినందున దైవ ప్రవక్త (స) చాలా సంతోషించారు. ఆపై అనుచరులతో " ఇకపై ఇతడు మీ సోదరుడు. ఇతనికి ఇస్లాం బోధనలను నేర్పించండి. ఇతని కుమారుడిని కూడ వదిలివేయండి" అని సూచించారు. మొత్తానికి ఉమైర్ బిన్ వహ్హాబ్ ఇస్లాంను స్వీకరించారు. అతి త్వరలోనే వారు విశ్వాసంలో, స్వచ్ఛతలో చాలా ఉన్నతమైన శిఖరానికి చేరుకున్నారు. చివరికి ఆ సత్యనిదర్శనానికి ఎంతగా అభిమానుడు అయ్యాడనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పదే పదే మీరు నాకు మక్కా వెళ్ళుటకు అనుమతిని ఇచ్చినచో నేను అక్కడి ప్రజలకు ఇస్లాం ప్రచారం చేయుదునని విన్నవించుకున్నారు. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మక్కా వెళ్ళుటకు అనుమతినిచ్చారు. ఉమైర్ మక్కాకు చేరుకొని తమ ప్రచారం వలన చాలా మందిని గోప్యముగా ముసల్మానులుగా తీర్చిదిద్ధినారు. సఫ్వాన్ రాత్రింభవళ్ళు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హత్యను గూర్చి సమాచారం వినడం కోసం ఎదురుచూస్తూ ఉండేవాడు. పైగా ఖురైష్‌లతో మీరు త్వరలో ఒక శుభవార్తను వినడానికి సిద్ధముగా ఉండండి అని పదే పదే అనేవాడు. కాని అతడు అక్కడ జరిగిన వృత్తాంతాన్ని తెలుసుకున్న తరువాత చతికిల పడిపోయాడు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 374).

అహ్జాబ్ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం షవ్వాల్ మాసంలో జరిగింది. అవిశ్వాసుల సైన్యం సుమారు 20 వేలకు పైబడి యున్నది. అనగా అరబ్‌కు చెందిన యుద్ధ వీరులందరు కలసి మదీనాపై దాఢి చేయుటకు వచ్చినట్లుగా ఉన్నది. ఇది ఎంతటి భయంకరమైన యుద్ధమనగా, ఈ యుద్ధ తీవ్రతను, తీవ్ర పరిణామాలను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పినది.

ఇజ్ జాఉకుం మ్మిన్ ఫౌఖికుం  వ మిన్ అస్‌ఫల మిన్‌కుం వ ఇజ్ జాఘతిల్ అబ్‌సారు వబలఘతిల్ ఖులూబుల్ హనాజిర వ తజున్నూన బిల్లాహి జ్జునూన హునాలికబ్‌తులియల్ మోమినూన వ జుల్‌జిలూ జిల్‌జాలన్ షదీద (అహ్జాబ్: 11,12)

అనగా వారు మీ వద్దకు మీ పైభాగం నుండి, మీ క్రింది భాగం నుండి వచ్చినప్పుడు కనులు చూచుటను మరిచి స్థంబించి, హృదయములు కంపించుచు పైకెగ బాకినప్పుడు, మీరు అల్లాహ్‌ను  పరిపరి విధాలుగా అనుమానించు చుండిరి. అచట విశ్వాసులు ఆపదలో పడవేయబడిరి. ఠినముగా (పరీక్షించబడి) కదిలించబడిరి.

అంతటి క్లిష్ట పరిస్థితులలో, ఇబ్బంధికర స్థితులలో బనూ ఖురైజా తెగవారు ద్రోహానికి పాల్పడ్డారు. ముసల్మానులతో చేసుకున్న ఒప్పందాన్ని భంగం చేసుకున్నారు. ఆపై అవిశ్వాసులతో కలిసిపోయారు. వారు చేసిన మిత్ర ద్రోహానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోటలను కట్టడి చేశారు. ఫలితముగా బనూ ఖురైజా వారు ఆయుధాలను పడవేసి ఓటమిని అంగీకరించారు. ఒకవేళ వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్మాణమును అంగీకరించుటకు సిద్ధముగా ఉన్నచో తప్పకుండా వారు క్షమించబడేవారు. కాని వారు సఅద్ బిన్ ముఆజ్ తీర్మాణంను అంగీకరించుటకు సుముఖతను చూపారు. అందువలన సఅద్ బిన్ ముఆజ్ తౌరాత్ ధర్మశాస్త్రము ప్రకారం ఆ తెగకు చెందిన యుద్ధ వీరులందరిని హతమార్చబడుదురని తీర్మానం చేశారు. ఆ సమయంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పట్ల చూపించిన క్షమాగుణంను, వారిని మన్నించు విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహు అన్‌హు ఈ విధముగా లిఖించారు.

బనూ ఖురైజాకు జుబైర్ బిన్ బాతియా అనే వ్యక్తి నాయకుడిగా కొనసాగుచున్నాడు. అతడు సాబిత్ బిన్ ఖైస్ అనే ఒక ముసల్మానుడికి పూర్వకాలంలో ఏదో ఉపకారం చేశాడు. కావున అతడిని విడిచి పెట్టాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సాబిత్ విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ (స) చాలా మంచి విషయం. అలాగైనచో అతడిని విడిచి పెట్టెదము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు సాబిత్ జుబైర్ వద్దకు చేరుకొని నా విన్నపం మీద ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ము విడిచి పెట్టుటకు అనుమతినిచ్చారు అనే శుభవార్తను వినిపించారు. అందుకు జుబైర్ నా భార్య పిల్లలు బంధీలుగానే ఉన్నారు. కావున మరణం నుండి తప్పించుకొని నేను ఏమి చేయుసుకుంటాను అని సమాధానం ఇచ్చాడు. అందుకు సాబిత్ మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని "జుబైర్ ఇలా సమాధానం ఇచ్చాడు" అని  అభ్యర్థించగా, అందుకు హుజూర్ (స) " అతని భార్య పిల్లలను కూడ విడిచి పెట్టుము" అని ఆదేశించారు. అందుకు సాబిత్ వెళ్ళి జుబైర్ కు వారి భార్య పిల్లలు కూడ విడిచి పెట్టబడుచున్నారనే శుభవార్తను ఇచ్చారు. అందుకు జుబైర్ " నా సంపద అంతయు ముసల్మానులు ఆధీపర్చుకున్నారు, ఇక నేను, నా భార్య పిల్లలు ఏమి చేసుకోవాలి" అని అడిగాడు. ఈ విషయమై సాబిత్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా, హుజూర్ (స) వారి ధనమును వారికి తిరిగి ఇచ్చివేయాలని ఆదేశించారు. ఇప్పుడు సాబిత్ ఎంతో  సంతోషంతో జుబైర్ వద్దకు చేరుకొని తీసుకో, నీ ధనము కూడ నీకు తిరిగి వచ్చింది అని తెలిపారు. అందుకు జుబైర్ మా నాయకుడు కఅబ్ బిన్ అసద్ మరియు అరబ్ యూదుల నాయకుడైన హయ్యా బిన్ అఖ్తబ్ పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించాడు. బదులుగా సాబిత్ రజి వారు ఎప్పుడో హత్య చేయబడ్డారు అని సమాధానమిచ్చారు. అందుకు జుబైర్ వీరు హత్య చేయబడినచో ఇక నేను ప్రాణాలతో ఉండి ఏమి చేయుదును అని భావించి హత్యచేయబడు చోటుకు వెళ్ళి ఖడ్గం క్రింద తన తలను పెట్టాడు.

అదే విధముగా మరొక యూదుడైన రిఫాఅ కూడ ఒక సున్నిత మనస్థత్వం గల ముస్లిం మహిళను వేడుకొని, బ్రతిమాలుకొని తన కోసం క్షమాభిక్షను కోరమని ప్రాధయేపడ్డాడు. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళ అభ్యర్ధనను ఆలకించి అతనిని కూడ క్షమించి వేశారు.  మొత్తానికి ఆ సమయంలో ఏ వ్యక్తిని గూర్చి ఎవరు క్షమాపణ కోరిన కూడ హుజూర్ (స) వెంటనే వారిని క్షమించేవారు. ఈ క్షమాగుణం ద్వారా తెలియునదేమనగా హుజూర్ (స) హజ్రత్ సఅద్ రజి తీర్మాణంనకు కట్టుబడి ఉన్నారు గాని, నిజానికి చూసినచో హుజూర్ (స) మనస్సులో యూదులను హతమార్చలనే ఆలోచనయే లేకుండెను. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 602).

సమామ బిన్ ఉసాల్‌ను క్షమించు ఘటనను గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజిగారు ఈ విధముగా లిఖించారు.

హిజ్రి 6వ సంవత్సరం అప్పుడే ప్రారంభమైనది. చంద్రమాన మొదటి మాసం అనగా ముహర్రము ఆరంభ తేదిలు కొనసాగుచున్నాయి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నజద్ ప్రాంతీయుల నుండి కీడు సంకేతాలు కనిపించసాగాయి. ఈ కీడు బనూ బకర్‌లో ఒక శాఖ అయినా ఖుర్తా తెగకు సంబంధించిన వారి నుండి తలపించసాగింది. పైగా వీరు నజద్ సమీప ప్రాంతమైన జరియ్యా ఆబాద్‌లో జీవిస్తున్నారు. ఈ ప్రాంతం మదీనా నుండి 7 రోజుల ప్రయాణ దూరంలో ఉన్నది. వారిని గూర్చిన సమాచారం తెలియగానే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 30 మంది గుర్రపు స్వారీ చేయు యుద్ధవీరులతో ఒక చిన్న పాటి సైనిక బృందాన్ని ఏర్పాటు చేసి, ఆ బృందానికి ముహమ్మద్ బిన్ ముసల్మా అన్సారిని నాయకుడిగా నియమిస్తూ వారివైపు పంపించారు. కాని అల్లాహ్ తాలా అవిశ్వాసుల హృదయాలలో భయాన్ని కల్పించడం వలన వారు కొద్దిపాటి యుద్ధం తరువాత యుద్ధ మైదానం నుండి పారిపోయారు. ఆ నాటి యుద్ధ సిద్ధాంతాల మేరకు ముసల్మానులకు శత్రువుల భార్య పిల్లలను ఖైదీలుగా బంధించు అధికారం ఉన్నప్పటికి, శత్రువులు యుద్ధ మైదానంను వీడి పారిపోయి నందున ముహమ్మద్ బిన్ ముసల్మా వారి మహిళలను, పిల్లలను ఖైదీలుగా బంధించలేదు. కేవలం వారి యుద్ధ సంపద అనగా ఒంటెలు, మేకలు ఇతరాత్ర సామాగ్రిని తీసుకొని అక్కడి నుండి మదీనాకు బయలుదేరినారు.

ఈ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలోననే సుమామ బిన్ ఉసాల్‌ను ఖైదీగా బంధించు ఘటన చోటు చేసుకున్నది. ఇతడు యమామకు చెందినవాడు. బనూ హనీఫా తెగకు చెందిన ఒక గొప్ప నాయకుడు. ఇతనికి ఇస్లాం పట్ల ఎంతటి శత్రుత్వం ఏర్పడినదనగా, ఎంతో మంది అమాయక ముసల్మానులను ఎలాంటి కారణాలు లేకుండానే హత్యచేసేవాడు. ఈ క్రమం లోనే ఒకసారి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాయబారి వారి ప్రాంతానికి వెళ్ళారు. అతడు యుద్ధ విధి విధానాలను, సిద్ధాంతాలను ప్రక్కన పెట్టి అతనిని హత్యచేయుటకు ప్రయత్నించాడు. అంతేగాకా ఒకసారి అతడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ హత్య చేయుటకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడు. తిరుగు ప్రయాణంలో ముహమ్మద్ బిన్ ముసల్మా బృంద సభ్యులు సుమామను బంధించి తీసుకవచ్చారు, కాని వారికి ఇతడు ఎవరో, ఎలాంటి వాడో తెలియదు. అతడు అనుమానితుడిగా వ్యవహరించి నందునే అతనిని వారు పట్టుకొని వచ్చారు. పైగా సుమామ కూడ తాను ఎవరో వారికి తెలియకుండా జాగ్రత్త పడ్డాడు. ఎందుకనగా, తాను ఇస్లాంకు వ్యతిరేకముగా ఎంతటి భయంకరమైన పన్నాగాలను రచించాడో అతడికి తెలుసును. ఒకవేళ ఈ ఇస్లామీయ ధార్మిక పౌరుషం గల ఈ సైనికులకు తాను ఎవరో తెలిసినచో బహుశా కఠినముగా వ్యవహరించవచ్చును లేదా హత్య కూడ చేయవచ్చును. కాని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పట్ల మృదుస్వభావంతో వ్యవహరించుననే నమ్మకాన్ని మనస్సులో ఏర్పర్చుకున్నాడు. అలా ఆ బృందం మదీనాకు చేరుకునే వరకు ముహమ్మద్ బిన్ ముసల్మాకు సుమామ వ్యక్తిత్వం గూర్చి ఏమి తెలియలేదు.

మదీనాకు చేరుకున్న తరువాత సుమామను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రవేశపెట్టినప్పుడు హుజూర్ (స) అతడిని చూడగానే గుర్తుపట్టినారు. ఆపై ముహమ్మద్ బిన్ ముసల్మా మరియు వారి తోటివారిని ఇతడు ఎవరో మీకు తెలుసునా? అని ప్రశ్నించారు. అందుకు వారు తెలియదని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) అతనిని గూర్చి వివరముగా తెలిపారు. ఆ తరువాత హుజూర్ (స) తమ అలవాటు ప్రకారం ఇతని పట్ల కూడ మంచిగా వ్యవహరించవలెనని ఆదేశించారు. ఆ తరువాత ఇంట్లోకి చేరుకొని ఇంట్లో ఏ వంటకం చేసిన కూడ దానిని సుమామకు కూడ పంపించ గలరని తెలిపారు. ఆ తరువాత హుజూర్ (స) అనుచరులతో సుమామను ఇతరుల ఇళ్ళలో బంధించుటకు బదులుగా మస్జిద్-యే- నబ్వీ ప్రాంగాణంలోని ఏదో ఒక స్థంబానికి కట్టివేయండి అని ఆదేశించారు. తద్వారా సుమామ ముసల్మానులు నమాజ్ చదువే విధానమును మరియు హుజూర్ (స) సమావేశాలను తన కన్నులతో చూడవలెని, ఫలితముగా అతని మనస్సు ఈ ఆధ్యాత్మిక దృశ్యాలను చూసి ప్రభావితమై ఇస్లాం స్వీకరించుటకు కారణమవును అని భావించారు.

ఆ రోజులలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిరోజు ఉదయం వేళ సుమామ వద్దకు వెళ్ళి అతని మంచి చెడులను గూర్చి అడిగి తెలుసుకునేవారు. ఆపై సుమామ నీ ఉద్దేశం ఏమిటి? అని అడిగేవారు. అందుకు సుమామ "ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒకవేళ మీరు నన్ను హత్య చేయదల్చుకున్నచో చేయండి. ఎందుకనగా నాపై హత్యారోపణలు ఉన్నాయి. కాని ఒకవేళ మీరు నాపై దయను చూపుతూ నాకు ఉపకారం చేసినచో మీరు నన్ను కృతజ్ఞుడిగా చూస్తుంటారు. ఒకవేళ మీరు పరిహారం తీసుకోదలచినచో నేను పరిహారంను చెల్లించుటకు కూడ సిద్ధముగా ఉన్నాను " అని సమాధానం ఇచ్చాడు. మూడు రోజుల వరకు ఇదే ప్రశ్న, ఇదే సమాధానాల పరంపర కొనసాగింది. చివరికి మూడవ రోజు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "సుమామను వదిలివేయండి" అని అనుచరులను ఆదేశించారు. అనుచరులు వెంటనే వదిలివేశారు. సుమామ త్వరత్వరగా మస్జిద్ నుండి బయటకు వెళ్ళిపోయాడు. అనుచరులు ఆ దృశ్యాన్ని చూసి బహుశా అతడు తన నగరానికి వెళ్ళిపోతున్నాడని భావించారు. కాని సుమామ మనస్సు పరివర్తనం చెందినదని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలుసుకున్నారు. కావున అతడు సమీపంలో ఉన్న ఒక తోటలోకి వెళ్ళి స్నానం చేసి తిరిగి వచ్చాడు. తిరిగి రావడంతోనే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో బైఅత్ చేసి, ఇస్లాంను స్వీకరించాడు. ఆ తరువాత అతడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు. " ఓ రసూలుల్లాహ్! ఒకానొక సమయంలో నాకు ఈ ప్రపంచంలో మీపై, మీ ధర్మంపై, మీ నగరంపై అన్నిటికన్న చాలా కోపంగా ఉండేది. కాని నేడు మీపై, మీ ధర్మంపై, మీ నగరంపై అన్నిటికన్న చాలా ఎక్కువ ప్రేమాభిమానలు కల్గినాయి".

ఆ రోజు సాయంత్రం ప్రతి రోజు వలే సుమామ కోసం భోజనాన్ని తీసుకొని రాగా, అందులో నుండి కొంత మాత్రమే తిని, మిగిలినది వదిలి వేశారు. ఆ దృశ్యాన్ని చూసి అనుచరులు ఆశ్చర్యపోయారు. ఈ రోజు ఉదయం వరకు కూడ సుమామ చాలా అధికముగా భోజనం చేసేవాడు. చూడడానికి తిండిబోతులా ఉండేవాడు. కాని ఇప్పుడు మాత్రం అతడు చాలా తక్కువగా తిన్నడు ఎందుకు? అని ఆలోచించసాగారు. ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరుకున్నది. అందుకు హుజూర్ (స) ఇలా తెలిపారు. "ఉదయం వరకు సుమామ అవిశ్వాసుల వలే భోజనం చేసేవాడు. కాని సాయంత్రం నుండి అతడు ముసల్మానుడి వలే భోజనం చేశాడు. " ఆపై హుజూర్ (స) ఇలా వివరించారు. " అవిశ్వాసులు 7పెద్ద ప్రేగుల నిండా తింటారు, కాని ముసల్మానులు మాత్రం ఒకే పెద్ద ప్రేగు నిండా తింటారు" అని తెలిపారు. దీని ద్వారా హుజూర్ (స) ఉద్దేశమేమనగా, అవిశ్వాసులు ప్రాపంచిక అభిరుచులకు అలవాటు పడుచూ, ఆ రుచులకోసమే పరితపిస్తూ ఉంటారు. కాని ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు తన శరీర అవసరాల నిమిత్తం మరియు జీవించడానికి కావలసినంత గానే ఆహారం భుజిస్తుంటారు. ఎందుకనగా వారికి నిజమైన అభిరుచి ధార్మికతలో లభిస్తుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా 7 పెద్ద ప్రేగులు అనగా సంఖ్యను లెక్కపెట్టడమని అర్థం కాదు. అరబ్ సాంప్రదాయం ప్రకారం ఏదేని వస్తువు లేదా పదార్థపు పరిపూర్ణతను తెల్పుటకు లేదా అసంఖ్యాకమును తెల్పుటకు 7 అనే సంఖ్యను ఉపయోగిస్తుంటారు. దీని అర్థమేమనగా అవిశ్వాసులు ప్రాపంచిక వ్యామోహంలో మునిగి తెలుతూ ఉంటారు, కావున వారి పరధ్యానం మొత్తం ప్రాపంచికత వైపే ఉంటుంది. కాని ఒక స్వచ్ఛమైన విశ్వాసుడు తనను తాను ప్రాపంచిక వ్యామోహం నుండి కాపాడుకుంటూ కేవలం నిత్యవసరాల వరకే ఇహలోకానికి ఆధాపడి ఉంటాడు. ఎందుకనగా అతని వాస్తవమైన అభిరుచులు వేరుగా ఉంటాయి. ఈ బోధనలు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వాభావికతకు మరియు వారి (స) వ్యక్తి గుణగణాలకు ఒక స్వచ్ఛమైన నిదర్శం.

ఇస్లాంను స్వీకరించిన తరువాత సుమామ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విధముగా విన్నవించుకున్నారు. "ఓ రసూలుల్లాహ్! నేను కానా కాబా ప్రదక్షణలు చేయాలనే ఉద్దేశంతో మక్కాకు వెళ్ళుచుండగా మీ అనుచరులు నన్ను పట్టుకున్నారు. కావున ఇప్పుడు నేను ఏమి చేయాలి?. " ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి అనుమతినిస్తూ, అతని కోసం దుఆ చేశారు. ఆ తరువాత సుమామ మక్కా వైపు బయలుదేరారు. సుమామ మక్కాకు చేరుకొని విశ్వాస ఉత్సాహం వలన ఖురైష్‌లకు బహిరంగముగా ఇస్లాం ప్రచారం చేయడం ప్రారంభించారు. ఆ దృశ్యాన్ని చూడగానే ఖురైష్‌ల కన్నులలో రక్తం తిరిగింది. కావున వారు సుమామను పట్టుకొని హత్యచేయాలని ఉద్రేకాన్ని చూపించారు. కాని వారు యమామకు

చెందిన ఒక గొప్ప నాయకుడని, మక్కా మరియు యమామల మధ్య వ్యాపార రీత్య మంచి మిత్ర సంబంధాలు ఉన్నాయని గుర్తుచేసుకొని తమ ఆలోచనలను మార్చుకున్నారు. సుమామను దూషించి, హెచ్చరించి వదిలి పెట్టారు. కాని సుమామ స్వభావంలో చాలా ఉత్సాహం ఉండెను. ఖురైష్‌లు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) అనుచరులపై చేసిన దౌర్జన్యాలన్నియు సుమామ కన్నుల ముందు కదలాడ సాగాయి. కావున వారు మక్కా నుండి తిరుగు ప్రయాణం చేస్తూ ఖురైష్‌లను ఈ విధముగా హెచ్చరించారు. " దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేకుండా మీకు ఇక నుండి యమామ నుండి ఏ ధాన్యం కూడ రాదు".

తమ స్వదేశానికి చేరుకున్న తరువాత నిజానికి కూడ సుమామ యమామ నుండి మక్కా వైపు వస్తున్న వ్యాపార బృందాలన్నింటి రాకపోకలను అడ్డుకున్నారు. మక్కా వారికి కావలసిన అధిక ధాన్యం యమామ నుండి వస్తుంది, కావున యమామ నుండి వ్యాపార లావాదేవీలు నిలిచిపోయినందున మక్కా వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొన సాగారు. అలా చాలా కాలం గడవక ముందే వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఒక లేఖ వ్రాసారు."మీరు ఎల్లప్పుడు అందరితో కరుణా స్వభావంతో వ్యవహరించాలని ఆదేశిస్తుంటారు. పైగా మేము వరసకు మీ సోదరులము, బంధువులము. మమ్ములను ఈ విపత్కర సమయంలో ఆదుకొనుము." ఆ సమయంలో మక్కాకు చెందిన ఖురైష్‌లు ఎంతగా భయభ్రాంతులకు గురైనారనగా, వారు కేవలం లేఖ వ్రాయడంతోనే చాలించలేదు. తమ నాయకుడైన అబూసుఫ్యాన్ బిన్ హర్బ్‌ను కూడ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాయబారిగా పంపించారు. అతడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని మాటల ద్వారా చాలా అభ్యర్థనలు చేశాడు. తమ కష్టాలను వివరిస్తూ కరుణించమని ప్రాధేయపడ్డాడు. ఫలితముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుమామకు " ఖురైష్‌ల వ్యాపార బృందాలను, ప్రత్యేకించి మక్కావారికి ఆహార సామాగ్రిని అందించునట్టి బృందాలను అడ్డుకోకూడదు" అని ఆదేశించారు. కావున మరల ఆ వ్యాపార వ్యవహారల పరంపర మరల ప్రారంభమైనది. మక్కావారికి ఆయా కష్టాల నుండి విముక్తి లభించినది. ఈ ఘటన ...... ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అసాధారణమైన దయా, కరుణా మరియు క్షమా గుణాలకు స్పష్టమైన నిదర్శనం. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహ్ అన్‌హు పుట 662).

మరొక సందర్భములో అబూ సుఫ్యాన్ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలనే పథకాన్ని రచించాడు. ఒక ఆదివాసి వ్యక్తిని హుజూర్ (స)ను హత్య చేయుటకు పంపించాడు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుకుంటానని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు. అలాంటప్పుడు ఏ హంతకుడైన ఎలా హుజూర్ (స) వద్దకు చేరుకోగలడు. ఇలాంటి కుట్రలు వెలాదిగా చేసిన కూడ అల్లాహ్ తాలా ఎవరిని కూడ హుజూర్ (స) సమీపంనకు చేరనియ్యడు. మొత్తానికి ఆ హంతకుడు పట్టుబడ్డాడు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని కూడ క్షమించివేశారు. ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహ్ అన్‌హు ఈ విధముగా లిఖించారు.

అహ్‌జాబ్ యుద్ధంలో ఖురైష్‌లకు లభించిన అవమానం, అపజయం వలన మక్కాకు చెందిన ఖురైష్‌ల శరీరం మొత్తం లోలోపల మండసాగింది. ప్రత్యేకించి ఈ మనస్సును దహించు నట్టి మంట ఎక్కువగా అబూసుఫ్యాన్ భాగానికి వచ్చింది. ఎందుకనగా అతడే మక్కాకు నాయకుడిగా వ్యవహరిస్తున్నాడు. అహ్‌జాబ్ యుద్ధంలో చాలా అవమానంను ఎదుర్కొవలసి వచ్చింది. చాలా కాలం వరకు అబూసుఫ్యాన్ ఈ కోపంతోనే రగిలిపోసాగాడు. కాని చివరికి ఈ కోపంను అతడు భరించలేక పోయాడు. అతనిలో దాగి ఉన్న ఈ కోపం నెమ్మది నెమ్మదిగా బయటికి నిప్పులు చిమ్మసాగింది. వాస్తవానికి చూసుకున్నచో ఖురైష్‌లకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతోనే శత్రుత్వం ఉన్నది. అందుకే అబూసుఫ్యాన్ బాహ్యముగా ఎన్ని ప్రణాళికలు, వ్యూహాలు, ఎత్తుగడలు రచించిన కూడ ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చడం లేదు, కావున రహస్యమైన ఎత్తుగడలు వేసి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను ఎందుకు హతమార్చకూడదని బాగా ఆలోచించుకున్నాడు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ప్రక్కల ప్రత్యేకమైన కాపాలదారులు ఎవరు ఉండరని, కొన్ని కొన్ని సందార్భలలో ఎలాంటి కాపాల లేకుండానే అటు ఇటు వెళ్ళి వస్తుంటారని, నగరపు వీధులలో పర్యటిస్తారని, మస్జిద్‌కే ప్రతిరోజు 5 పర్యాయములు నమాజ్ కోసం వస్తూపోతూ ఉంటారని, ఈ సమయంలో వారు (స) నిరార్భాటంగా, ఒంటరిగా ఉంటారనే విషయం కూడ అతనికి తెలుసు. కావున ఇంతకు మించిన మరొక అవకాశం లభించదని, ఇందుకోసం ఒక కిరాయి హంతకుడిని ఏర్పాటు చేసినచో అతనికి ఇంకా ఏమికావాలి? అని ఆలోచించాడు. ఈ ఆలోచన రావడంతోనే అబూసుఫ్యాన్ లోలోపల ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చే సంకల్పాన్ని పటిష్టం చేసుకున్నాడు.

ఎప్పుడైతే అతడు పూర్తిగా సంకల్పించుకున్నాడో, తన పన్నాగాన్ని అమలు పరుచడం ప్రారంభించాడు. ఈ క్రమంలోనే అతడు ఒక రోజు సమయం చూచుకొని తమకు సహకరించునట్టి ఖురైష్‌లకుచెందిన కొంత మంది నవయువకులతో ఇలా అన్నాడు. "మీలో ఎవరు కూడ రహస్యముగా మదీనాకు చేరుకొని గోప్యముగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చునట్టి వీరుడు లేడా?. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మదీనా వీధులలో ఒంటరిగానే పర్యటిస్తుంటారనే విషయం మీలో ఎవరికైనా తెలుసా?". ఆ నవయువకులు అతడి ఆలోచనలు విని ఎవరి ఇంటికి వారే వెళ్ళిపోయారు. ఆ తరువాత చాలా రోజులు గాకముందే ఒక అనాగరిక నవయువకుడు అబూసుఫ్యాన్ వద్దకు చేరుకొని ఇలా అన్నాడు: నేను మీ అభిప్రాయాన్ని అర్థంచేసుకున్నాను. కావున ఆ పనికోసం నేను సిద్ధముగా ఉన్నాను. నేను గుండే నిబ్బరం గలవాడిని, పట్టుదల గలవాడిని. నా పట్టు బలముగా, దాఢి శరవేగంగా ఉంటుంది. ఒకవేళ మీరు ఈ పనికోసం నన్ను ఎంచుకొని, నాకు సహకరించినచో నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చుటకు వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నాను. నా వద్ద ఒక చురకత్తి ఉన్నది. అది వేటాడే డేగ దొంగ రెక్కల వలే దాగి ఉంటుంది. (అనగా దానిని ఎవరు త్వరగా గుర్తుపట్టలేరు.) ఆ విధముగా నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)పై దాఢి చేస్తాను. ఆ తరువాతత పరుగెత్తుకుంటూ ఏదో ఒక బాటసారుల బృందంలో కలిసిపోతాను. ముసల్మానులు నన్ను పట్టుకోలేరు. పైగా నాకు మదీనాకు చెందిన దారులన్ని తెలుసును" అని విన్నవించుకున్నాడు. అందుకు అబూసుఫ్యాన్ ఇలా అన్నాడు. " చాలు చాలు నీవు మా ఆకాంక్షను నెరవేర్చు వ్యక్తివని తెలిసిపోయింది." ఆ తరువాత అతనికి అబూసుఫ్యాన్ వేగంగా పరుగెత్తునట్టి ఒక ఒంటెను మరియు కొంత తినుబంధారాలను ఇచ్చాడు. ఆపై ఈ రహస్యమును ఎవరికి తెలియనీయకుము అని నచ్చజెప్పాడు.

మక్కా నుండి బయలుదేరిన ఈ వ్యక్తి పగటి వేళలో దాచుకుంటూ, రాత్రివేళలో ప్రయాణం చేసుకుంటూ మదీనాకు బయలుదేరినాడు. మొత్తానికి 6వ రోజున మదీనా చేరుకున్నాడు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచూకిని తెలుసుకుంటూ నేరుగా బనీ అబ్దుల్ అష్‌హల్ తెగవారికి చెందిన మస్జిద్‌కు చేరుకున్నాడు. ఆ సమయంలో హుజూర్ (స) ఆ మస్జిద్‌లనే కూర్చొని ఉన్నారు. ఆ రోజులలో నూతన వ్యక్తులు మదీనాకు వస్తూ పోతూ ఉండేవారు కావున ఏ ముసల్మానుడు కూడ ఇతనిని అనుమానంగా చూడలేదు. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతడు తనవైపు రావడాన్ని గమనించి, అతడు ఏదో చెడు ఉద్దేశముతో వస్తున్నాడు అని తెలిపారు. అతడు ఈ పదాలు వినడంతోనే ఇంకా వేగంగా హుజూర్ (స) వైపు రావడం మొదలు పెట్టాడు. కాని అంతలోనే అన్సార్‌ల నాయకుడు ఉసయ్యద్ బిన్ హుజైర్ వెంటనే ఒక్కదూకుడు దూకి అతడిని గట్టిగా పట్టుకున్నాడు. ఆ సమయంలో వారి ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో అతడు దాచిపెట్టుకున్న చురకత్తికి ఉసయ్యద్ చేయి తగిలింది. వెంటనే అతడు భయపడి నన్ను చంపుతున్నాడు, నన్ను చంపుతున్నాడు అని అరిచాడు. ఆ తరువాత అతనిని అదుపులోకి తీసుకున్న తరువాత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని " నీవు ఎవరివి?, ఏ ఉద్దేశంతో వచ్చావు? నిజం చెప్పుము అని అడిగారు. అందుకు అతడు నన్ను క్షమించివేసినచో నేను చెబుతాను అని అన్నాడు. అందుకు హుజూర్ (స) హాc ఒకవేళ నీవు మొత్తం విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పినచో మేము నిన్ను విడిచి పెడుతాము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అతడు మొత్తం విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా తెలిపాడు. అంతేగాకా ఈ పని కోసం అబూసుఫ్యాన్ ఇంత పెద్ద మొత్తంలో బహుమతిని

కేటాయించాడు అని కూడ చెప్పినాడు. ఆ తరువాత కొన్ని రోజుల వరకు కూడ ఈ వ్యక్తి మదీనాలోనే ఉన్నాడు. ఆ తరువాత తన ఇష్టాను సారమే ఇస్లాంను స్వీకరించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో చేరినాడు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహ్ అన్హు పుట 741)


ఖైబర్ యుద్ధం సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల తీవ్ర ద్వేషము, ఈర్ష్య కల్గియున్నటి వంటి ఒక యూద మహిళ హుజూర్ (స)కు విషం ఇచ్చి హత్యచేయాలని ప్రయత్నించింది. ఆ మహిళ ప్రయత్నం వలన హుజూర్ (స) ఒక అనుచరుడు కూడ మృతి చెందారు. అయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళతో ప్రతికారం తీర్చుకోకుండా ఆమేను క్షమించి వదిలి వేశారు. ఈ విషయాన్ని తెల్పుచూ సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు:

సంభవించిన మూడవ ఘటన ఏమిటనగా, ఒక యూద మహిళ " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మేక యొక్క ఏ భాగ మాంసం చాలా ఇష్టం? అని ఒక అనుచరుడిని అడిగి తెలుసుకుంది. అందుకు ఆ అనుచరుడు మేక ముందు కాలి భాగపు మాంసం అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ మహిళ ఒక మేకను కోయించి, దాని మాంసాన్ని బాగా నిప్పులపై కాల్చి, ఆ మాంసంలో ప్రత్యేకించి దాని ముందు కాలి భాగంలో విషాన్ని కల్పింది. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ భాగపు మాంసం చాలా ఇష్టమని తెలుపడం జరిగింది.

సూర్యాస్తమయం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మఘ్రిబ్ నమాజ్ చదువుకొని తమ గుడారం వైపు తిరిగి వస్తూ, తమ గుడారం వద్ద ఒక మహిళ కూర్చొని ఉండడాన్ని గమనించారు. హుజూర్ (స) ఆ మహిళతో బీ బీ ఇక్కడ నీకు ఏం ఉన్నది? అని అడిగారు. అందుకు ఆ మహిళ ఓ అబుల్ ఖాసీం! నీకోసం నేను ఒక బహుమతిని తీసుకవచ్చాను అని సమాధానం ఇచ్చింది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తోటి అనుచరుడితో ఈ మహిళ ఇచ్చునట్టి బహుమానంను తీసుకొని రండి అని చెప్పారు. ఆ తరువాత హుజూర్ (స) భోజనానికి కూర్చోగా, వారి (స) ముందు కల్చిన మాంసంను కూడ పెట్టడం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందులో నుండి ఒక ముక్కను తీసుకొని తిన్నారు. ఆ తరువాత హుజూర్ (స) అనుచరుడైన హజ్రత్ బషీర్ బిన్ అల్‌బరా బిన్ అల్ మాఅరూర్ రజి కూడ కొంత మాంసాన్ని తిన్నారు. ఆ తరువాత మిగిలిన అనుచరులు కూడ మాంసం ముక్కను తీసుకోవడానికి చేతులు ముందుకు వేయగా, హుజూర్ (స) ఆ మాంసాన్ని తినకండి, అందులో విషం కలిపారని .......... వారిని తినకుండా అడ్డుకున్నారు.......... అందుకు బషీర్ రజి కూడ ఇలా అన్నారు. మీకు గౌరవాన్ని ప్రసాదించిన దేవుని ప్రమాణం! నేను తిన్న ఆ మాంసం ముక్కలో కూడ విషం ఉన్నట్లుగా తెలుస్తుంది, ఆ మాంసాన్ని పారవేయ్యాలని అనుకున్నాను. కాని మీరు ఎక్కడ తప్పుపడుతారో, మీరు భోజనం చేయడాన్ని ఎక్కడ మానివేస్తారని అని భయపడ్డాను, అందుకే మీరు ఆ ముద్దను మ్రింగిన వెంటనే నేను కూడ మిమ్ములను అనుసరిస్తూ నా ముద్దను మ్రింగాను అని అన్నారు. కాని నా మనస్సులో మాత్రం ఆ మాంసంలో విషం ఉన్నది కావున హుజూర్ (స) ఆ మాంసం ముద్దను తినకుండ ఉంటే బాగుండును అని అనిపించింది. ఆ తరువాత కొంత సమయంలోనే బషీర్ రజి ఆరోగ్యం విషమించినది. మరి కొన్ని కథనాల మేరకు వారు రజి ఖైబర్ ప్రాంతంలోనే మృతి చెందినట్లు గలదు. మరి కొన్ని కథనాలలో మాత్రం పరిస్థితి విషమించిన తరువాత చాలా కాలం వరకు వారు అనారోగ్యముతోనే బాధ పడ్డారు. ఆ తరువాత మృతి చెందినట్లు గలదు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో మాంసంలోని కొంత బాగాన్ని ఒక కుక్క ముందు వేయగా, ఆ కుక్క ఆ మాంసం తిని చచ్చిపోయింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను పిలిపించి నీవు ఆ మేక మాంసంలో విషాన్ని కల్పినావా? అని అడిగారు. అందుకు ఆ మహిళ ఈ విషయాన్ని నీకు ఎవరు తెలిపారు? అని అడిగింది. ఆ సమయంలో హుజూర్ (స) చేతిలో మాంసం ముక్క ఉన్నది. కావున హుజూర్ (స) నాకు ఈ మాంసం ముక్కయే చెప్పింది అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ మహిళ ఇక హుజూర్ (స)కు అసలు రహస్యం తెలిసిపోయిందని అర్థం చేసుకొని తానే ఆ మాంసంలో విషం కల్పినట్లు ఒప్పుకున్నది. అందుకు హుజూర్ (స) ఇలాంటి తప్పుడు పని చేయాలని నీకు ఎందుకు అనిపించినది? అని ఆ మహిళను అడిగారు. అప్పుడు ఆ మహిళ ఈ విధముగా సమాధానం ఇచ్చినది. మా జాతి ప్రజలతో మీరు యుద్ధం చేశారు. నా బంధువులందరు ఆ యుద్ధంలో మృతి చెందారు. అందుకే మీకు విషం ఇవ్వాలని నా మనస్సులో కోరిక కల్గింది. అంతేగాకా ఒకవేళ ఇది మానవ కల్పితం వలన ఈ పరంపర కొనసాగుచున్నదో ఈ ప్రయత్నం ద్వారా మాకు మోక్షం లభిస్తుంది. ఒకవేళ వారు నిజముగా దైవ ప్రవక్తయే అయినచో సకల లోకాల సంరక్షుడే వారిని కాపాడుతారు అని భావించాను అని సమాధానం ఇచ్చింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళ సమాధానం విన్న తరువాత ఆమేను కూడ క్షమించారు. ఈ నేరానికి మరణమే శిక్ష అయినప్పటికి ఆ మహిళకు ఎలాంటి శిక్షను విధించలేదు. ఈ ఘటన ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమను హతమార్చాలనుకున్న వారిని, తమ మిత్రులను హతమార్చాలనుకున్న వారిని ఎలా క్షమించారో అర్థమవుతుంది. కేవలం ఒక దుష్టుడి వలన తరువాత కాలంలో కూడ భయంకరమైన విపత్తులు ఎదురవబోతున్నాయనే విషయం తెలిసినప్పుడే హుజూర్ (స) వారిని శిక్షించేవారు. (నబియోంకి సర్దార్, పుట 193, ప్రచురణ ఖాదియాన్ 2013).

మక్కా విజయము సందర్భమున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా తమ మరియు తమ అనుచరులు, అనుచరురాళ్ళల బంధువు మిత్రువులను, తమ బంధువు మిత్రులను క్షమించారో ఆ విషయం దాచిన దాగేది కాదు. ఈ విషయంలో రెండు ఘటనలను తెల్పుచున్నాను. సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు:


రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొందరు దుష్టులను వారి హద్దులు మీరిన దుష్టత్వములు, దౌర్జన్యముల వలన వారిని హతమార్చలని ఆదేశాలు జారిచేసిన తరువాత కూడ అనేక మంది ముసల్మానుల అభ్యర్థన మేరకు వారిని వదిలివేశారు. వారిలోనే ఒకరు అబూ జహల్ కుమారుడైన అక్రమా. అక్రమా భార్య మనస్ఫూర్తిగా ఇస్లాంను స్వీకరించినది. ఆమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విధముగా విన్నవించుకున్నది. ఓ రసూలుల్లాహ్! మీరు అక్రమాను క్షమించండి. అందుకు హుజూర్ (స) హాం క్షమించివేశాను అని సమాధానం ఇచ్చారు. అక్రమా యమన్ దేశానికి పారిపోవుచున్నాడు. అతని భార్య అతనిపై ఉన్న ప్రేమ వలన అతనిని ఆపడం కోసం అతని అన్వేషణలో బయలు దేరింది. అప్పటికే అక్రమా సముద్రపు ఓడరేవులో ఒక పడవపై ఇక శాశ్వతముగా అరబ్‌ను వీడివెళ్ళుటకు సిద్ధముగా కూర్చొని ఉన్నాడు. ఆ సమయంలో అతని భార్య చెరిగిన జుట్టుతో, అయోమయ స్థితిలో, భయంతో అతని వద్దకు చేరుకొని ఓ నా పిన్నాన్న కుమారుడా! (అరబ్ మహిళలు తమ భర్తలను పిన్నాన్న కుమారుడా! అని సంబోధించేవారు) ఎంతో మంచి వ్యక్తిత్వం గలవారిని, ఎంతో ఎక్కువగా కరుణించేవారిని వీడిని నీవు ఎక్కడికి వెళ్ళుచున్నావు? అని అడిగింది. అందుకు అక్రమా ఆశ్చర్యంతో తన భార్యతో నేను ఇన్ని తప్పులు చేసిన కూడ వారు నన్ను క్షమించగలరా? అని అడిగాడు. అందుకు అక్రమా భార్య అవును క్షమించగలరు, పైగా నేను వారు నాకు మాట ఇచ్చారు. వారు తప్పకుండా నిన్ను క్షమిస్తారు అని సమాధానం ఇచ్చింది. అలా వారు ఇరువురు కలిసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! మీరు నా లాంటి దుష్టుడిని కూడ క్షమించారని నా భార్య నాతో చెప్పింది. ఇది నిజమేనా? అని అడుగగా, అందుకు హుజూర్ (స) నీ భార్య సత్యమే పలుకుతుంది. నేను నిన్ను క్షమించాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అక్రమా ఎవరైతే ఇంత తీవ్ర శత్రువున్ని కూడ క్షమిస్తారో వారు ఎన్నడు అసత్యులు కారు అని పలుకుచూ ఆపై అల్లాహ్ ఒక్కడే, అతనికి సాటి మరెవ్వరు లేరు అని సాక్ష్యమిస్తున్నాను అదే విధముగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరుఖచ్చితముగా అల్లాహ్ దాసులు మరియు అతని సందేశహరులు అని సాక్ష్యమిస్తున్నాను అని పలికారు. ఆపై సిగ్గుతో తల దించుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని సిగ్గును చూసి అతనికి మనశ్శాంతి చేకూర్చుడం కోసం ఇలా అన్నారు. అక్రమా! నేను నిన్ను కేవలం క్షమించడమే కాదు. ఒకవేళ నీవు ఈ రోజు నేను అనుగ్రహించునట్టి ఏదేనినైన యాచించినచో దానిని కూడ నీకు అనుగ్రహించుటకు సిద్ధముగా ఉన్నాను అని తెలిపారు. (10వ పేజిలోని 2వ కాలంలో చదవగలరు)



**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:**

"మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మా మార్గదర్శకులు, సన్మార్గులుగా స్వీకరించాము. అదే విధముగా మా దయామయుడైన అల్లాహ్ ఆదేశానుసారము మరియు అతని ప్రీతి పాత్రులను పొందుటకు మేము మా ప్రియతమ నాయకులు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మా శాశ్వత ఆదర్శమూర్తిగా స్వీకరిస్తున్నామని, అదే విధముగా అల్లాహ్ తాలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన స్వభావంలో ఏ సుగుణాలను పొందుపర్చినారో ఆ సుగుణాలనే మా వ్యక్తిత్వంలో, మా జీవితంలో అలవర్చుకొనుటకు ఎల్లవేళల ప్రయత్నిస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఇవి దైవ సుగుణాల తేజస్సుతో కూడిన అందమైన రూపాలంకరణ. "

(ఖుత్బాతే నాసిర్, సంపుటి 1, పుట 588, జుమా ప్రసంగం 24 ఫిబ్రవరి 1967)



**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెల్పినారు:**

" ప్రాపంచిక నిర్వాహణలో సూర్యుడు ఎలా ఆదర్శవంతుడో అదే విధముగా ఆధ్యాత్మిక వ్యవస్థలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆదర్శవంతుడు. వారు దైవ తేజస్సుకు పరదా వంటి వారు. వారి కంటే ఎక్కువ తేజస్సు గల పరదా మన ప్రపంచ మానవులకు మరెక్కడ కనిపించలేదు. కనిపించదు కూడ. వారి తేజోవంతమైన పరదా ఎంత గొప్పగా కాంతిని వెదజల్లుననగా ఆ కాంతి వెదజల్లడం ప్రారంభమవగానే ఇతర అన్ని కాంతులన్ని కనుమరుగైపోతాయి. చంద్రుని తేజస్సు కనిపించదు, నక్షత్రాల వెలుగు కనిపించదు. ప్రపంచపు మరే కాంతి కూడ ఆ కాంతి ముందు ప్రకాశించుటకు సాహసించదు. ..... ఈ కాంతి వైపే మనం ప్రపంచీకులందరిని ఆహ్వానించాలి. ఈ కార్యదీక్షతకే మనకు అనుమతినివ్వడం జరిగింది." (ఖుత్బాతే తాహిర్, సంపుటి 15, పుట 160, జుమా ప్రసంగం 1 మార్చి 1996)



**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెల్పుచున్నారు:**

" మన పని కూడ...... మీ దుఆలను దరూద్‌లతో నింపండి. స్వచ్ఛమైన మనస్సుతో దరూద్‌ను ఎంత ఎక్కువగా ఆకాశంలో వ్యాపింపజేయాలనగా, ఆకాశ అణువణువు దరూద్ సువాసనతో నిండిపోవాలి. మన దుఆలన్నియు ఈ దరూద్‌ను మాధ్యం చేసుకొనియే దైవ ఆస్థానంలోకి చేరుకొని స్వీకరించడబడు స్థాయికి చేరుకోవాలి. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఉనికి మరియు వారి (స) వారసుల పట్ల మనం ఇలాంటి ప్రేమాభిమనాలనే వ్యక్త పరుస్తూ ఉండాలి."

(జుమా ప్రసంగం 24 ఫిబ్రవరి 2006, ఆధారం బదర్ 13 ఏప్రిల్ 2006)

**EDITOR**
**EDITOR**: SYED RASOOL NIYAZ
**SUB-EDITOR**: MUHAMMAD AKBAR
Mobile: +9199486 92101
Website : akhbarbadrqadian.in
: www.alislam.org/badr
E-mail :
badrqadian@rediffmail.com

Registered with registrar of the newspapers for India at No. PUNTEL/2016/68817

వార పత్రిక
బదర్
ఖాదియాన్

*Weekly* **BADAR** *Qadian*

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

**Vol.6 Thursday 30-September - 7-October - 2021 Issue. 39-40**

**MANAGER**
**SHAIKH MUJAHID AHMAD**
Mobile : +91 99153 79255
e -mail:managerbadrqnd@gmail.com
**SUBSCRIPTION**
**ANNUAL**: Rs.575/-

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు:

వాస్తవమేమనగా ఈ ప్రపంచానికి అత్యుత్తమ శిక్షణనిచ్చు ప్రవక్తయే ప్రవక్తలందరిలో అత్యున్నత ప్రవక్తగా కీర్తించబడును. అనగా ఎవరి ద్వారానైతే ప్రపంచ కలహాలన్నియు దూరమై, కనుమరుగైన మరియు ఆనవాళ్ళు లేకుండా పోయిన ఏకేశ్వర ఆరాధన తిరిగి మరల భూమండలంపై సుస్థిరపడుతుందో, ఎవరి ద్వారా అసత్య మతాలన్ని ఆధారాలు, నిదర్శనాలతో ఓడించబడి, అన్ని రకాల మార్గభ్రష్టత్వపు సంకోచాలు రూపుమాపబడి, ప్రతి ఒక్క దైవదాసుడి అపోలన్ని తొలిగించబడి నిజమైన మోక్ష మార్గపు..........సత్య ఆకాంక్ష బోధనలు మరల నూతనత్వముతో పునరుద్దరింపజేయబడుతాయో వారే (అత్యున్నత ప్రవక్త).

(బరాహీనే అహ్మదియ్య, భాగం 2, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 97, అనుబంధం 6).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నత స్థాయికి చెందిన ఏకీకృత, స్వచ్ఛ స్వభావం, దేవుని కోరకు ప్రాణాలను అర్పించు మరియు ప్రాణకోటి నుండి ఎలాంటి ఆశాజనకం లేని, కేవలం దేవునిపైనే గట్టి నమ్మకాన్ని కల్గియున్న మహోన్నతుడు. వారు దేవుని ఆకాంక్ష మరియు ప్రీతికి లోబడి తమను తాము అర్పించుకుంటూ ఏకశ్వరవాదమును ప్రచారం చేసినచో తమపై ఎలాంటి కష్టాలు వచ్చిపడుతాయో, అన్యారాధుల నుండి ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదురవుతాయో అని ఏ మాత్రం ఆందోళన చెందలేదు.

(బరాహీనే అహ్మదియ్య భాగం 2, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 111).

నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బి ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్ధ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయారు. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవున్ని అనంతస్థాయి వరకు ప్రార్ధించారు. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేశారు. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను.

(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 118).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Hafiz Syed Rasool Niyaz

**జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్**